నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
బుధవారం 14, జనవరి 2026 16 పేజీలు



చలిని తట్టుకునేందుకే భోగి మంటలు

యోగంతోనే భోగం లభ్యం

రంగనాథుని అనుగ్రహము పొందిన గోదాదేవి

నేడు గోదాదేవి కళ్యాణం

సంక్రాంతి రోజు మకర రాశిలోకి ప్రవేశించనున్న సూర్యుడు

ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభం

పశువుల పండుగ కనుమ

గ్రామాల్లో కాటమరాజు పున ప్రతిష్ట

# పల్లెల్లో.. పండుగ శోభ



రంగురంగుల ముగ్గులతో నిండిన వీధులు

భోగములు అనుభవించే రోజే భోగి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

2 లో..



2 లో..

# రాజాపేటలో భూభారతి కుంభకోణంలో 12 మంది డాక్యుమెంట్ రైటర్లు

ప్రభుత్వ సొమ్ము 68, 11, 727 లక్షలు స్వాహా

రైతులకు నోటీసులు అందించే యువచనలో అధికారులు.... ఏడుగురిపై కేసు నమోదు....

జిల్లాలో మెజారిటీగా ఫ్రాడ్ చేసిన జెల్ల పాండు పావని దంపతులు...

రాజాపేట, ప్రభాతవార్త

ప్రభుత్వానికి దక్కాల్సిన స్టాంప్ డ్యూటీ డబ్బులు భూభారతి స్కాం లో రాజాపేట మండలంలో 12 మంది డాక్యుమెంట్ రైటర్ హస్తం ఉన్నట్టు మంగళవారం రెవెన్యూ అధికారుల విచారణలో తేలింది. ఫిబ్రవరి 2021 నుండి 2026 జనవరి 5వ తేదీ వరకు అధికారుల లెక్క ప్రకారం రాజాపేట 12 మంది డాక్యుమెంట్ రైటర్ల నుంచి 344 రైతులు రిజిస్ట్రేషన్లు చేసినట్లు గుర్తించారు. ఇందులో ప్రభుత్వానికి చాలాను రూపంగా రూ.72,31,827 లక్షలకు గాను రూ.4,31,098 లక్షలు చెల్లించి, మిగతా రూ. 68, 11,729 లక్షలు కాజేసినట్లు తేలింది. వీరిలో బొందుగుల చెందిన గోపగాని శ్రీనాథ్ 15 డాక్యుమెంట్లకు గాను రిజిస్ట్రేషన్ చాలను రూ. 4,98 లక్షలకు రూ. 25, 256 చెల్లించాడు. బేగంపేట చెందిన జల్లా పాండు 179 డాక్యుమెంట్లకు గాను రూ. 32, 69, 668 లక్షల చాలానుకు గాను రూ. 1, 46 లక్షలు, అదే గ్రామానికి చెందిన జెల్ల పావని 99 రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లకు గాను రూ. 33, 69,668 లక్షలకు రూ. 84,899 వేలు చెల్లించినట్లు నిర్ధారించారు. బి అశోక్ 1 డాక్యుమెంట్ గాను రూ. 4, 64 లక్షలకు



# యాదాద్రి జిల్లాలో సంచలనం

అడ్డంగా దొరికిపోయిన అక్రమార్కులు

నకిలీ డాక్యుమెంట్లను సృష్టించిన వ్యక్తులపై జిల్లా వ్యాప్తంగా కేసులు నమోదు

1017 డాక్యుమెంట్లల్లో అక్రమాలు

ప్రాథమికంగా అధికారుల నిర్ధారణ

క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశం

నేరుగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు చేసిన తహశీల్దార్ లు

సిసిఎస్ పోలీసుల అదుపులో నిందితులు

నకిలీ డాక్యుమెంట్ల దందాతో రూ.3.72 కోట్ల ప్రభుత్వ ఆదాయానికి గండి

చౌటుప్పల్ ,రాజాపేట, యాదగిరిగుట్ట మండల కేంద్రాల నుంచే అక్రమ దందాలు

2 లో..

## పండుగ శోభ

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ఆంధ్రులు సంక్రాంతి పర్వదినాన్ని అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. మూడు రోజులపాటు నిర్వహించే సంక్రాంతి పండుగ నేడు భోగి పండుగతో ప్రారంభం అవుతుంది. రెండవ రోజు సంక్రాంతి పండుగ మూడో రోజు కనుమ పండుగ జరుపుకుంటారు. ఇప్పటికే కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల నడుమ ఆనందోత్సాహాలతో సంక్రాంతి పర్వదిన వేడుకలను జరుపుకునేందుకు సుదూర ప్రాంతాల్లో ఉంటున్న వారంతా తమ తమ స్వగ్రామాలకు చేరుకున్నారు. గ్రామాలన్నీ పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. గ్రామ వీధులన్నీ రంగురంగుల ముగ్గులతో దర్శనమిస్తున్నాయి. గృహాల ముందు, గడపలకు ఇరువైపులా గొబ్బెమ్మలను పెడతారు. దక్షణాయనంలో సూర్యుడు రోజు రోజుకి భూమికి దక్షి ణం వైపుగా కొద్దికొద్దిగా దూరమవుతూ దక్షణార్ధగోళంలో భూమికి దూరం కావడంతో భూమిపై చలి పెరుగుతుంది. తీవ్రమైన చలిని తట్టుకునేందుకు ప్రజలు భగభగ మండే చలిమంటలు వేసుకుంటారు. ఉత్తరాయణం ముందు రోజుకు చలి విపరీతంగా పెరగడంతో తట్టుకునేందుకు మంటలు వేసుకోవడంతో భోగి అనే పేరు వచ్చింది. భోగము అనే మాటకు అర్థం అనుభవం. ఆనందంగా దేనిని అనుభవిస్తామో, ఆనందం పొందుతామో దానిని భోగము అంటాము. ఏది పరిపూర్ణమైన ఆనందమో అదే నిజమైన భోగం. యోగం వల్లనే భోగం లభ్యమవుతుంది. అందుకే యోగులే భోగులు కాగలరు. భోగి రోజున గోదాదేవి అమ్మవారు రంగనాథుని అనుగ్రహాన్ని పొందింది. రంగనాథుని సాంగత్యం అనబడేటటువంటి ఆ కైవల్యానందం అనే భోగాన్ని అమ్మ పొందింది. దీంతో నేడు భోగి అనే పేరు భక్తి సాంప్రదాయం పరంగా నిర్వహించేవారని చెప్తుంటారు. నేడు ధనుర్మాసం పూర్తవుతుంది. నెల రోజులపాటు గోదాదేవిని రోజుకో పాశారం తో ఆలయాల్లో పూజిస్తారు. ధనుర్మాస వ్రతమంతా పూర్తయిన ఫలితంగా అమ్మవారు స్వామి అనుగ్రహాన్ని పొందింది. గోదాదేవి శ్రీ విష్ణు చిత్తులకు పూల తోటలో లభించిన కుమార్తె. విష్ణు చిత్తుల దంపతులు ఆమెను అల్లారుముద్దుగా పెంచుకున్నారు. గోదాదేవి రంగనాథుడిని తనపతిగా పొందాలని తలచింది. విష్ణు చిత్తుల వారు ప్రతి రోజు స్వామివారికి పూలమాలలు అలంకరణగా తీసుకొని వెళ్లేవారు. అయితే గోదాదేవి ముందే ధరించి తర్వాత స్వామివారికి పంపేది. ఒకరోజు ఈ రహస్యం తండ్రి అయిన విష్ణు చిత్తుల వారికి తెలిసి ఎంతో దుఃఖించి స్వామివారికి మాలాధారణ కావించరు. దీంతో స్వామివారి మొహం చిన్నబోతుంది. దీనికి తన కుమార్తె తప్పిదమే కారణమని బాధపడుతుంటే స్వామి వారు విష్ణుచిత్తులతో అదేమీ లేదని ప్రతిరోజు తనకు గోదాదేవి ధరించిన మాల ధారణ కావాలని ఆదేశిస్తారు. దీంతో విష్ణు చిత్తుల వారు అదేవిధంగా చేస్తారు. ఆ తర్వాత గోదా అమ్మవారు తన తోటి బాలికలతో కలిసి తిరుప్పావు వ్రతం చేస్తారు. ఆ తర్వాత స్వామివారి ఆదేశానుసారము గోదాదేవికి రంగనాథ స్వామికి వివాహం జరుగుతుంది. గోదాదేవి వ్రత ఆచరణలో రచించిన తిరుప్పావై చాలా ప్రసిద్ధి చెందింది. దీనిని ధనుర్మాసంలో ప్రతిరోజు విష్ణు ఆలయాల్లో రోజుకు ఒక పాశురము పఠిస్తారు. నేడు భోగి మంటలు వేసుకుంటారు. ఈ మంటలకు తాటి ఆకులను ఉపయోగిస్తారు. భోగి మంటలు తర్వాత తలంటి స్నానాలను ఆచరించి కొత్త బట్టలను వేసుకుంటారు. మహిళలు భోగి రోజు రంగురంగుల ముగ్గులను వేయడంతోపాటు గొబ్బెమ్మలను పెడతారు. ముగ్గుకు ప్రత్యేకత ఉంది. రోజు వేసే ముగ్గుల కంటే భోగి రోజు పెద్ద ముగ్గులను రంగురంగులతో వేస్తారు. రైతులు తమ సాగు భూమికి ఆనవాయితీగా కొంతమేర సాగునీరుపారించి తడి చేస్తారు. ఒక పంట పూర్తయిన తర్వాత రెండో పంట నిమిత్తం సాగు భూమిలో నీరు పారించడాన్ని పులకేయడం అంటారు. భోగి రోజున పులకెయ్యడాన్ని భోగి పులక అంటారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కోడిపందాలు ఆడడం ఆనవాయితీగా వస్తుంది. ఈ పోటీలను ప్రజలు ఆసక్తిగా చూస్తారు. పిల్లలు ఆనందంగా గాలిపటాలు ఎగరవేస్తారు. వివిధ రకాల గాలిపటాలు తయారు చేసి ఎగరవేయడంలో పోటీలు పడతారు. భోగి పండుగ రోజు పిల్లలపై భోగి పండ్లు పోసి ఆశీర్వదిస్తారు. ఈ పళ్ళను భోగి పండ్లు అంటారు. భోగిపండ్ల ఆశీర్వాదాన్ని శ్రీమన్నారాయణుడు ఆశీస్సులుగా భావిస్తారు. రెండవ రోజు సంక్రాంతి పండుగను జరుపుకుంటారు. సూర్యుడు మకర రాశిలో ప్రవేశించడానికి మకర సంక్రమణము అంటారు. ఈ సంక్రమణాన్ని సంక్రాంతి అని పిలుస్తారు. 12 రాశులు ఉంటాయి. సూర్యుడు ఏ రాశిలో ఉంటే ఆ సంక్రాంతి అంటారు. ప్రతినెల ఒక సంక్రాంతితో ఉంటుంది. మకర సంక్రమణము నుండి ఉత్తరాయన పుణ్యకాలం ప్రారంభమవుతుంది. మానసికమైన అర్చనకు ,ధ్యానానికి, యోగానికి, దీక్షలకు ,బ్రహ్మచర్యానికి, నియమనిష్టలకు అనువైన ఆవశ్యకత ఉన్న కాలము దక్షి ణాయనము. సంవత్సర కాలంలో ఆరు నెలలు దక్షి ణాయనము దేవతలకు ఒక రాత్రి. మిగిలిన ఆరు నెలలు ఉత్తరాయనము దేవతలకు ఒక పగలు. దేవతలు మేలుకునే కాలము ఉత్తరాయన పుణ్యకాలం. ఉత్తరాయణం వరకు ఎదురు చూసి ఉత్తరాయణం ప్రవేశించిన తర్వాత తనువును చాలించాడు భీష్ముడు. సూర్యుడు చుట్టూ భూమి పరిభ్రమించే మార్పు క్రమంలో తన చుట్టూ తాను తిరుగుతుంది. అందువల్ల సూర్యుడు ఆరు నెలలు ఉత్తరం వైపు 6 నెలలు దక్షి ణం వైపు కనిపిస్తాడు.

ముఖ్యమైన సంక్రాంతులు మకర సంక్రాంతి, మహా వైగవ సంక్రాంతి, విష్ణు పది సంక్రాంతి, ధను సంక్రాంతి, కర్కాటక సంక్రాంతి ప్రధానంగా చెప్పవచ్చు. ఇకపోతే కనుమను పశువుల పండుగగా చెప్తారు. పంటలు చేతికి అందడంతో తమకు సహాయపడిన పశుపక్షాదులను పూజిస్తారు. తమతో కష్టపడి పనిచేసిన ఆవులను, ఎద్దులను, బర్రెలను పూజించి ప్రేమగా చూసుకునే రోజు కనుమ. పశుపక్షాదులు రైతన్న నేస్తాలే. ఇంటి గుమ్మానికి ధాన్యపు కంకులు వేలాడదీస్తారు.

కనుమ రోజున అడవిలోకి వెళ్లి రకరకాల వనమూలికలు, ఔషధ మొక్కలు సేకరిస్తారు. అంతేకాకుండా ఆకులు చెట్ల బెరడులు చెట్ల పూలు వేర్లు కాండాలు సేకరిస్తారు. వాటిని ముక్కలు ముక్కలు చేసి దంచుతారు. మెత్తటి పొడి లాగా తయారుచేసి పశువులకు తినిపిస్తారు. ఆ తర్వాత పశువులను బావుల వద్ద చెరువుల వద్ద స్నానం చేయించి కొమ్ములకు రంగులు వేస్తారు. కొత్త పగ్గాలు వేస్తారు. కనుమ రోజున గ్రామం ముందున్న కాటమరాజును పున ప్రతిష్టించి ప్రతి ఇంటి నుండి ఆడవారు కాటమరాజ ముందు పొంగిలి పెడతారు. పొంగిలి అంటే కొత్త కుండలో కొత్త బియ్యం బెల్లం వేసి అన్నం వండుతారు. పూజలు చేస్తారు. పశు సంతతి అభివృద్ధి చెందుతే వచ్చే పండుగకి పొట్టేలును కోడిని ఇస్తామని కాటమరాజుకు మొక్కుకుంటారు. ఈ విధంగా పశువుల పండుగ కనుమ పూర్తి అవుతుంది. గ్రామాల్లో సంక్రాంతి శోభ సంతరించుకుంది. మూడు రోజులు పండుగను అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో ఆనందోత్సాహాలతో జరుపుకొనున్నారు.

## రాజాపేటలో భూభారతి కుంభకోణంలో 12 మంది డాక్యుమెంట్ రైటర్లు

(మొదటి పేజీ తరువాయి..)

రూ. 83 వేలు, దాసరి శ్రీకాంత్ 3 డాక్యుమెంట్లకు రూ. 1, 25 లక్షలకు రూ. 1833, హరికృష్ణ 4 డాక్యుమెంట్ గాను రూ. 39 వేలకు రూ.14,348 వందలు, నారా భాను 21 డాక్యుమెంట్ల కు 1, 45 లక్షలకు రూ. 16, 655, పసునూరి బస్వరాజ్ 20 డాక్యుమెంట్లకు రూ. 2, 65 లక్షలకు రూ. 14,558 వేలు, సుంచు పవన్ కుమార్ 1 డాక్యుమెంట్ గాను రూ. 34, 201 లక్షల గాను రూ. 12, 173 వేలు, రేవాన్స్ 2 రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లకు రూ. 73, 312 వేల చాలాను చెల్లించాల్సి ఉండగా రూ. 732 చెల్లించారు.

ఈ 12 మంది కలిసి మొత్తం రూ. 68,11, 727 లక్షలు స్వాహా చేసినట్లు రెవెన్యూ అధికారులు గుర్తించారు. భూభారతి లో అవినీతికి పాల్పడ్డ ఏడుగురి పై రాజాపేట ఇంచార్జ్ తాసిల్దార్ ప్రదీప్ స్థానిక పోలీస్ స్టేషన్ లో మంగళవారం ఫిర్యాదు చేశారు. ఏడుగురిపై కేసు నమోదు కాగా మిగిలిన ఐదుగురి పై విచారణ జరుగుతుంది . సంబంధిత రైతులకు కూడా నోటీసులు ఇచ్చే యోచనలో రెవెన్యూ అధికారులు సిద్ధమవుతున్నారు.

**ఏడుగురిపై కేసు నమోదు అయిదుగురి పై విచారణ.:**

ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టిన ఏడుగురు డాక్యుమెంట్ రైటర్ ల పై కేసులు నమోదు చేయగా ఐదుగురిపై విచారణ కొనసాగుతున్నట్లు తెలిపారు.

తహసిల్దార్ ప్రదీప్ ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ మైసయ్య జెల్ల పాండు, పావని, పసునూరి బసవరాజ్, నారా భాను, దాసరి శ్రీకాంత్, రియాన్స్, శ్రీనాథ్ లపై కేసు నమోదు అయినట్లు తెలిపారు.

# యాదాద్రి జిల్లాలో సంచలనం

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:

యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా నకిలీ డాక్యుమెంట్లను సృష్టిస్తూ అక్రమ లావాదేవీలు జరిపిన వ్యక్తులు అధికారుల తనిఖీల్లో అడ్డంగా దొరికిపోయారు. భూసంబంధిత కీలక ప్రభుత్వ పత్రాలను నకిలీగా తయారు చేసి లేదా అసలు రికార్డుల్లో మార్పులు చేసి ప్రభుత్వానికి భారీగా ఆదాయ నష్టం కలిగించినట్లు రెవెన్యూ అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. జిల్లాలో నిర్వహించిన విచారణలో 1017 డాక్యుమెంట్లలో తీవ్రమైన అక్రమాలు జరిగినట్లు తేలింది. ఈ అక్రమాల వల్ల ప్రభుత్వానికి రూ.3.72 కోట్ల మేర స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజుల రూపంలో ఆదాయ నష్టం వాటిల్లినట్లు అధికారులు అంచనా వేశారు. ఈ వ్యవహారంపై వచ్చిన ఫిర్యాదులు, అనుమానాల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం లోతైన పరిశీలన చేపట్టింది. రికార్డ్ ఆఫ్ రైట్స్, రిజిస్ట్రేషన్ శాఖ డేటా, రెవెన్యూ రికార్డులను సరిపోల్చగా నకిలీ సంతకాలు, తారుమారు చేసిన ఎంట్రీలు, అసలైన యజమానుల వివరాల తొలగింపు వంటి అక్రమాలు



వెలుగులోకి వచ్చాయి. అక్రమాల తీవ్రతను గమనించిన జిల్లా కలెక్టర్, ఎలాంటి ఆలస్యం లేకుండా బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాల మేరకు జిల్లాలోని సంబంధిత మండలాల తాసిల్దార్లు నేరుగా పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు చేశారు. పోలీసులు నమోదు చేసిన కేసులను సాంకేతికంగా, సమగ్రంగా దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉండటంతో వాటిని సీసీఎస్ పోలీసులకు అప్పగించారు. సీసీఎస్ పోలీసులు ఇప్పటికే నిందితులను అదుపులోకి తీసుకుని విచారణ ప్రారంభించారు. నకిలీ డాక్యుమెంట్ల తయారీ వెనుక ఉన్న నెట్‌వర్క్, మధ్యవర్తులు, లబ్ధిదారుల వివరాలపై దృష్టి సారించారు. ఈ ఘటన యాదాద్రి జిల్లాలో తీవ్ర సంచలనంగా మారింది. భూక్రయ, విక్రయాలు చేసిన ప్రజల్లో ఆందోళన నెలకొనగా, మరిన్ని అక్రమాలు బయటపడే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. పూర్తి స్థాయి దర్యాప్తు అనంతరం మరిన్ని కేసులు నమోదు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకునే అవకాశముందని అధికార వర్గాలు వెల్లడించాయి. చౌటుప్పల్‌లోనే భారీ నష్టం… ఈ నకిలీ డాక్యుమెంట్ల దందాలో చౌటుప్పల్ మండలంలోనే అత్యధికంగా రూ.1 కోటి 17 లక్షల మేర ప్రభుత్వ ఆదాయం దారి మళ్లినట్లు అధికారులు గుర్తించారు. ఈ మండలంలో భూముల విలువ ఎక్కువగా ఉండటంతో, నకిలీ పత్రాల ద్వారా భారీ లావాదేవీలు జరిగినట్లు తెలుస్తోంది. చౌటుప్పల్‌తో పాటు భువనగిరి, ఆలేరు, రామన్నపేట, రాజాపేట ఆలేరు, తుర్కపల్లి, బీబీనగర్, గుండాల ,ఆత్మకూరు ,వలిగొండ ,పోచంపల్లి ,సంస్థన్ నారాయణపురం, బొమ్మలరామారం, యాదగిరిగుట్ట మండలాల పరిధుల్లోనూ ఇలాంటి అక్రమాల ఆనవాళ్లు బయటపడ్డాయి. చౌటుప్పల్ మండలంలో 237 డాక్యుమెంట్లు నకిలీ డాక్యుమెంట్లు సృష్టించారని అధికారుల విచారణలో ప్రాథమికంగా నిర్ధారణ అయింది అలాగే రాజపేట మండలంలో 344 డాక్యుమెంట్లు నకిలీ డాక్యుమెంట్లుగా సృష్టించి ప్రభుత్వానికి 68 లక్షల పదకొండు వేల 729 రూపాయల నిధులను గండి కొట్టించినట్లు అధికారుల విచారణలో వెల్లడి అయింది. ప్రధానంగా ఈ యాదగిరిగుట్ట మండల కేంద్రం చెందిన బస్వరాజు, రాజాపేట మండల కేంద్రానికి చెందిన పాండు, చౌటుప్పల్ మండల కేంద్రానికి చెందిన తరుణ్ అనే వ్యక్తులు ఈ అక్రమ దందాకు కీలక పాత్ర పోషించినట్లు బలమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. 80 మందికి పైగా నిందితులు…ప్రాథమిక దర్యాప్తులోనే సుమారు 80 మంది నిందితులపై కేసులు నమోదు చేసినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఇందులోనకిలీ డాక్యుమెంట్లు రూపొందించిన వ్యక్తులు, ప్రైవేట్ డాక్యుమెంట్ రైటర్లు, భూ దళారులు, మధ్యవర్తులు, అక్రమ లావాదేవీల ద్వారా లబ్ధి పొందిన వ్యక్తులున్నట్లు సమాచారం. భూసంబంధిత కొన్ని రిజిస్ట్రేషన్లపై అనుమానాలు రావడంతో రెవెన్యూ శాఖ అంతర్గతంగా విచారణ చేపట్టింది. రికార్డ్ ఆఫ్ రైట్స్ , ధరణి, భూభారతి డేటా, రిజిస్ట్రేషన్ శాఖ రికార్డులను సరిపోల్చగా అసలు బండారం వెలుగులోకి వచ్చింది. కలెక్టర్ ఆదేశాలతో కేసులు..విషయం తీవ్రతను గమనించిన జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు స్థానిక సంస్థల, రెవిన్యూ అదనపు కలెక్టర్ ఏ. భాస్కరావులు ఎలాంటి ఆలస్యం లేకుండా బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని సంబంధిత మండలాల తాసిల్దార్లు నేరుగా పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు చేశారు. కేసుల్ని లోతుగా, సాంకేతికంగా విచారించాల్సిన అవసరం ఉండటంతో, వాటిని సీసీఎస్ పోలీసులకు అప్పగించారు. సీసీఎస్ పోలీసులు ఇప్పటికే పలువురు నిందితులను అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు. నకిలీ డాక్యుమెంట్ల తయారీ విధానం…డిజిటల్ ఎంట్రీల మార్పులు, బ్యాంకు లావాదేవీల ట్రైల్‌మధ్యవర్తుల నెట్‌వర్క్‌పై దృష్టి సారించి విచారణ కొనసాగుతోంది. ఈ స్థాయిలో అక్రమాలు జరగడానికి రెవెన్యూ శాఖలోని కొందరు లోయర్ లెవల్ సిబ్బంది నిర్లక్ష్యం లేదా కుమ్మక్కు ఉందా? అన్న కోణంలోనూ విచారణ జరుగుతోంది. ఆధారాలు లభిస్తే సంబంధిత అధికారులపై శాఖాపరమైన చర్యలు, సస్పెన్షన్లు తప్పవని సమాచారం. ప్రజల్లో ఆందోళన…నకిలీ డాక్యుమెంట్ల వ్యవహారం వెలుగులోకి రావడంతో జిల్లాలో భూములు కొనుగోలు చేసిన వారు ఆందోళన చెందుతున్నారు. తమ వద్ద ఉన్న పత్రాలు చెల్లుబాటవుతాయా? అనే సందేహంతో రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. భవిష్యత్తులో భూ లావాదేవీలపై ప్రభావం చూపే అవకాశముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. యాదాద్రి జిల్లాలో వెలుగుచూసిన ఈ నకిలీ డాక్యుమెంట్ల దందా, భూ లావాదేవీల్లో ఉన్న లోపాలను బయటపెట్టడమే కాకుండా, భూ మాఫియాపై ప్రభుత్వ కఠిన వైఖరికి సంకేతంగా మారింది.

# ఇద్దరు దొంగలు అరెస్టు

రెండు బైకులు, సెల్ ఫోన్.

రెండు తులాల బంగారు చైన్ స్వాదీనం

**నల్లగొండ .ప్రభాతవార్త. ప్రతినిధి , జనవరి 13 ,** ఉమ్మడి నల్లగొండ తో పాటు హైదరబాద్ లో పలు నేరాలకు పాల్పడిన ఇద్దరు దొంగలను ననల్లగొండ జిల్లా పోలీసులు కొర్లపాడు టోల్ ప్లాజా వద్ద అదుపులోకి తీసుకున్నారు. ఎస్పీ కార్యా లయంలో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశములో అదనపు ఎస్పీ జి.రమేష్ కేసు వివరాలు వెల్లడించారు . గతేడాది నవంబర్ 28 న కేతేపల్లి మండలం ఇనుపాముల గ్రామం లో ఉప్పుల వెంకట రమణ తన ఇంటి వసారా లో ఉన్న పశువులకు మేత వేస్తుండగా గుర్తు తెలియని వ్యక్తి వచ్చి ఆమెను పదునైన కత్తి తో గాయపరిచి బెదిరించి బంగారు పుస్తెల తాడు, చెవి దిద్దులు లాకెళ్ళాడు . ఈ ఘటనపై బాదితు రాలు కేతేపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు మొదలు పెట్టారు. మహిళ పై దాడి ఘటనను సీరియస్ గా తీసుకున్న ఎస్పీ శరత్ చంద్ర పవర్ అన్నీ నిఘా వర్గాలను అలెర్ట్ చేసి నిందితుణ్ణి త్వరగా పట్టుకోవాలని ఆదేశించారు . ఆయన ఆదేశాలతో




నల్లగొండ డియస్పి శివరాంరెడ్డి ఆద్వర్యంలో సాంకేతికంగా ఆదారాలు సేకరించి సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలం గోరెంట్ల గ్రామా నికి చెందిన పాత నేరస్థుడైన గునిగంటి మహేష్ అలియాస్ నాగరాజు అలియాస్ నాగ అలియాస్ బొటి నేరం చేసినట్లు నిర్ధారించారు. మహేష్ గతంలో రెండు జిల్లా లతోపాటు హైదరాబాదు సిటీ లో సెల్ ఫోన్, వాహనాలు, పలు ఇండ్లలో నేరాలకు పాల్పడి పిడి యాక్ట్ కేసు లో జైలు జీవితం గడిపాడు. జైలు నుంచి తిరిగివచ్చిన తరువాత తీరు మార్చుకోకుండా తన జల్సాల కోసం డబ్బు అవసరం కావడంతో దొంగ తనాలకు గ్రామీణ ప్రాంతాల ఎంచు కున్నాడు. ఈక్రమంలో గతేడాది నవంబరు 28న మహిళను కత్తితో గాయపరిచి చంపుతానని బెదిరించి బంగారు వస్తువులు లాక్కొని పారిపోయాడు. అక్కడినుంచి పారిపోతు నార్కెట్ పల్లి పరిధిలో ఒక మోటార్ సైకిల్ దొంగతనం చేసి హైదరాబాదు వెళ్ళి తన మిత్రుడైన మరో దొంగ పాట్లవత్ వినయ్ కి కొంత బంగారం బైక్ ఇచ్చి కొన్ని డబ్బులు తీసుకున్నాడు . తిరిగి వినయ్ తో కలిసి హైదరాబాద్ నుండి నార్కెట్ పల్లి కి వచ్చి అక్కడ ఓ ఇంటి ముందు పార్క్ చేసిన ఫ్యాషన్ ప్లస్ మోటార్ సైకిల్ ను దొంగతనం చేసి వెలుతుండగా మంగళవారం కొర్లపహాడ్ టోల్ ప్లాజా వద్ద వారిని అదుపులోకి తీసుకున్నట్లు గా అదనపు ఎస్పీ తెలిపారు. వీరి వద్ద నుంచి 2 మోటార్ సైకిళ్ళు , పూస్తేల తాడు, సెల్ ఫోన్ స్వాదీనం చేసుకున్నట్లు ఆయన వెల్ల డించారు . దొంగతనం చేసి కొన్నాళ్లుగా పోలీసు లకు దొరక్కుండా తిరుగుతున్న నేరస్తులను పట్టుకున్న నల్లగొండ డియస్పి శివరాం రెడ్డి , శాలిగౌరారం సిఐ కొండల్ రెడ్డి,సిసిఎస్ , సి ఐ చంద్ర శేఖ ర్ రెడ్డి, జితేందర్ రెడ్డి , కేతేపల్లి యస్ఐ సతీష్ , సిబ్బందిని సీసీఎస్ ఎస్.ఐ విజయ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ విష్ణు వర్ధన్ గిరి, వహీద్ పాషా, శ్రీనివాస్ రెడ్డి, ఫయాజ్, కానిస్టేబుల్ విజయ్ కుమార్ లను అడిషనల్ యస్.పి రమేష్ అభినందించారు .

# ఓటర్ హక్కను, కాలరాస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు

మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ జక్కుల నాగేశ్వరరావు

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 13, ప్రభాత వార్త:** హుజూర్ నగర్ మున్సిపాలిటీలో ఓటర్ జాబితా వ్యవహారం తీవ్ర గందరగోళానికి దారి తీసిందని, ఓటర్ హక్కులను కాలరాస్తు ప్రజాస్వామ్యాన్ని అప హస్య పాలు చేస్తున్నారని పాలు చేస్తున్నారని మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ జక్కుల నాగేశ్వర రావు ఆరోపించారు. మంగళ వారం హుజూర్ నగర్ లో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ మున్సి పాలిటీ ముసాయిదా ఓటర్ జాబితా తుది ఓటర్ జాబితాల మధ్య భారీ తేడాలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఎలాంటి దరఖాస్తులు అభ్యంతరాలు లేకుండానే ఓటర్ల పేర్లను ఒక వార్డు నుంచి మరో వార్డుకు మార్చడం పూర్తిగా అన్యాయ మని అన్నారు. గత 30, 40 సంవత్సరాలుగా ఒక వార్డ్ ప్రాంతంలో నివసిస్తున్న ఓటర్లను వేరే వార్డులకు తరలించడం వెనుక రాజకీయ ఉద్దేశాలు ఏమైనా ఉన్నాయా అని ప్రశ్నించారు. ఈ మార్పులు ప్రజల ఓటు హక్కుతో పాటు ప్రజాస్వా మ్య వ్యవస్థపై నమ్మ కాన్ని దెబ్బతీస్తున్నాయని జక్కు ల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ప్రజలతో సంబంధం లేకుండా అధికారులు ఏకపక్షంగా నిర్ణ యాలు తీసుకోవడం ప్రజాస్వా మ్యానికి ప్రమాదకరమని అన్నారు. ఓటర్ జాబితాల్లో జరిగిన అక్రమ మార్పులను తక్షణమే సవరించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుం డా, మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయనున్న అభ్యర్థుల వార్డు ల ను మార్చడం ఏ నిబంధనల ప్రకారం జరిగిందని



ఆయన ప్రశ్నించారు. ఇది ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసే తీవ్రమైన అంశమని వ్యా ఖ్యానించారు. వెంటనే సవ రించకపోతే ట్రిబ్యునల్ ను ఆశ్రయించడంతో పాటు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం సమర్పించి, ఓటర్ జాబి తాల్లో ఉన్న తప్పులను వెంటనే సరిది ద్దాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి బెల్లంకొండ అమర్ గౌడ్, చంద్రమోళి నాయ కులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జాన్ పహాడ్ దర్గా ఉర్సు ఉత్సవాల సందర్భంగా అధికారులకు కలెక్టర్ సూచనలు

పాలకవీడు జనవరి 13, ప్రభాతవార్త

పాలకవీడు మండలంలోని జాన్ పహాడ్ దర్గా ఉర్సు ఉత్సవాలు ఈనెల 22,23,24 న నిర్వహించే హజ్రత్ జాన్ పాక్ షహీద్ దర్గా ఉర్సు కు సంబంధించి భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. పాలక వీడు మండలంలో జాన్ పహాడ్ లో జరిగే ఉర్సు ఉత్సవాలకు ముందస్తు ఏర్పాట్లపై అన్ని శాఖల అధికారులతో మంగళవారం జాన్ పహాడ్ దర్గా లోని జే పి ఎస్ పంక్షన్ హాల్ లో కలెక్టర్ సమీక్షించారు. ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ శూన్యపహాడ్ నుండి జాన్ పహాడ్ దర్గా వరకు రోడ్డు గుంతలతో ఉందని ఉత్సవాల్లోపు మరమ్మత్తులు చేపట్టాలని,గొల్లభామ గుట్ట వద్ద లైటింగ్ అలాగే దర్గా పరిసర ప్రాంతాలలో హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా సంబంధిత అధికారులను కలెక్టర్ వెంటనే పనులు చేపట్టాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మూడు రోజులు పాటు జరిగే ఉర్సు కు లక్షలలో భక్తులు వస్తారు కాబట్టి తగ్గిన ఏర్పాట్లు చేయాలని, భక్తులకు కనబడే విధంగా ధరల పట్టికను అన్నిచోట్ల ప్రదర్శించాలని వక్ఫ్ బోర్డ్ అధికారులను ఆదేశించారు. జానపాడు దర్గా పరిసర ప్రాంతాలలో రోడ్లు, కాలువలు పరిశుభ్రంగా ఉంచాలని ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలు తొలగించాలని, రోడ్లు ఎక్కడైనా గుంటలు ఏర్పడితే వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని, అవసరం ఉన్న చోట అప్రోచ్ రోడ్లు నిర్మించాలని, తాగునీరు వసతి ఏర్పాటు చేయాలని,అగ్నిమాపక అగ్నిమాపక సిబ్బంది అందుబాటులో ఉండాలని విద్యుత్తులో అంతరాయం లేకుండా సరఫరా చేయాలని, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, ముఖ్యమైన ప్రాంతాల నుండి ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.పోలీస్ శాఖ భక్తులకి ఎలాంటి ఇబ్బంది కల్గకుండా వాహనాలను పార్కింగ్ చేపించాలని,ట్రాఫిక్ ను, భక్తులను నియంత్రించేందుకు బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసులు, డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి,ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్లు అనూష,రవితేజ,జిల్లా అధికారులు, సిబ్బంది,తదితరులు హాజరైనారు.



## నేరాలు-దారుణాలు

# నేరేడుచర్లలో రెండు వైన్ షాపుల్లో చోరీ

75 వేల నగదు, 3 మద్యం బాటిల్ల అపహరణ



**నేరేడుచర్ల జనవరి 13 ప్రభాతవార్త** నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని జాన్ పహాడ్ రోడ్డులో రెండు వైన్స్ షాపుల్లో గుర్తుతెలియని దొంగ షట్టర్లు లేపి లోనికి జొరబడి సుమారు రూ 75 వేల నగదు 3 మద్యం బాటిళ్లను అపహరించుకొని పోయినట్లుఎస్ ఐ రవీందర్ మంగళవారం తెలిపారు. సోమవారం రాత్రి వైన్స్ సిబ్బంది యధావిధిగా వైన్స్ లను మూసివేసి షట్టర్లకు తాళాలు వేసి వెళ్లిపోయినట్లు తెలిపారు. మంగళవారం ఉదయం షాపు తెరిచేందుకు సిబ్బంది రాగా షట్టర్లు లేపి ఉన్నట్లు గమనించి వైన్స్ యజమాని వేణుకు తెలపడంతో వేణు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. విజయదుర్గ వైన్స్ లోని క్యాష్ కౌంటర్ లో ఉన్న సుమారు 60 వేల నగదు, 4 వేల విలువైన 3 మద్యం బాటిళ్లు, శివాంజనేయ వైన్ షాపులో 15వేల నగదు తో పాటు 2 వేల విలువైన ఒక మద్యం బాటిల్ ఎత్తుకెళ్లినట్లు వివరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు నిమిత్తం క్లూస్ టీమ్ ను రప్పించి వేలిముద్రలను సేకరించినట్లు తెలిపారు.వైన్స్ దుకాణాలలో ఉన్న సిసి కెమెరా ఫుటేజ్ లను సైతం పరిశీలిస్తున్నామన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలి

హుజూర్ నగర్ క్రైమ్ , జనవరి 13 , ప్రభాతవార్త :



రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ తప్పనిసరిగా పాటించాలని హుజూర్ నగర్ ఎస్ ఐ బండి మోహన్ బాబు సూచించారు.జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా మంగళవారం పట్టణంలోని ఆటో డ్రైవర్లు ద్విచక్ర వాహన దారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ట్రాఫిక్ నిబంధనలు పాటించి తమ ప్రాణ భద్రతతో పాటు ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని వాహనాల ను రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా జాగ్రత్తగా నడపాలని సూచించారు. ముందస్తు జాగ్రత్తలతోనే ప్రమాదాలు నివారించవచ్చని తెలిపారు. ఎక్కడపడితే అక్కడ సడన్ బ్రేక్స్ వేయడం వాహనాలు రాంగ్ పార్కింగ్ చేయడం వల్ల వాహనాలు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని ఆలా చేస్తే వల్ల ప్రాణ నష్టం సంభవిస్తుందని తెలిపారు. ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ ధరించాలని సెల్ఫోన్ డ్రైవింగ్, మద్యం సేవించి చేయరాదని సూచించారు. ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, ఓవర్ స్పీడ్‌తో వెళ్లరాదన్నారు. కార్యక్రమంలో సిబ్బంది ,ఆటో డ్రైవర్ లు , ద్విచక్ర వాహనదారులు పాల్గొన్నారు .

# సరైయిన పత్రాలు లేని వాహనాలు సీజ్

హుజూర్ నగర్ క్రైమ్ , జనవరి 13 , ప్రభాతవార్త :



సరైన పత్రాలు , లైసెన్సులు లేకుండా నడిపే వాహనాలను గుర్తించి పోలీసు స్టేషన్ కు తరలించినట్లు ఎస్ ఐ బండి మోహన్ బాబు తెలిపారు. మంగళవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ట్రిపుల్ రైండింగ్, మైనర్ నడుపుతున్న వాహనాలు, నెంబర్ ప్లేట్లు లేని వాహనాలు, సరైన వాహనాల పత్రాలు లేని, లైసెన్సులు లేకుండా నడిపే వాహనాలను గుర్తించి 20 ద్వి చక్ర వాహనాలను సీజ్ చేసినట్లు ఆయన వివరించారు . వాహనదారులు తప్పనిసరిగా అవసరమైన పత్రాలను ఉంచుకోవాలని సూచించారు .ఈ తనిఖీల లో సిబ్బంది పాల్గొన్నారు .

## చెక్కుల పంపిణీ

**నడిగూడెం, జనవరి 13, ప్రభాతవార్త**



:మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన గుండోజు అన్నపూర్ణ, మాతంగి రమాదేవి , ఆత్కూరి కళ్యాణి లకు కళ్యాణ లక్ష్మి చెక్కులను గ్రామ సర్పంచ్ వెంపటి రామారావు, తాసిల్దార్ రామకృష్ణారెడ్డి పంపిణీ చేశారు. ప్రభుత్వము మహిళల సంక్షేమానికి ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్సూర్ నాయక్, ఎస్సై అజయ్ కుమార్, ఉప సర్పంచ్ కొత్తపల్లి రమేష్, మాజీ ఎంపీపీ కాసాని విమల కుమారి వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు చింతలపాటి వీరమని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించేందుకే సీఎం కప్



**అనంతగిరి జనవరి 13 ప్రభాత వార్త:**

గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడలు నిర్వహిస్తుందని ఈ పోటీలను యువత సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో హరిసింగ్,ఎస్సై నవీన్ కుమార్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన సీఎం కప్ రెండవ ఎడిషన్ టార్చ్ ర్యాలీని వారు జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో,ఎస్సై మాట్లాడుతూ గ్రామీణ స్థాయి క్రీడాకారులలో ఉన్న ప్రతిభను వెలికి తీయడం కోసం సీఎం కప్ వేదిక అని,ఈ అవకాశాన్ని గ్రామీణ స్థాయి యువత విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.శాట్స్ ఆధ్వర్యంలో గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు వివిధ స్థాయిల్లో మొత్తం 44 రకాల క్రీడల్లో పోటీలను నిర్వహించనున్నారు. ఈ నెల 17 వ తేదీ నుంచి 22 వరకు గ్రామ స్థాయిలో, 28 నుంచి 31 వ తేదీ వరకు వరకు మండల స్థాయి, ఫిబ్రవరి 3 నుంచి 7 తేదీ వరకు నియోజకవర్గ స్థాయిలో, ఫిబ్రవరి 10 నుంచి 14 వరకు జిల్లా స్థాయిలో,ఫిబ్రవరి 19 నుంచి 26 వ తేదీ వరకు రాష్ట్ర స్థాయిలో పోటీలు జరగనున్నాయని తెలిపారు.కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శ్రీధర్,ఎంపీవో షేక్ సుష్మా,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముసుకు శ్రీనివాసరెడ్డి,బుర్ర పుల్లారెడ్డి,వివిధ గ్రామాల సర్పంచులు,కార్యదర్శులు,ఉపాధిహామీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అనంతగిరి పోలీసుల అవగాహన కార్యక్రమం

**అనంతగిరి జనవరి 13 ప్రభాత వార్త :**



రోడ్ భద్రత వారోత్సవాల సందర్భంగా ఎస్సై నవీన్ కుమార్ ఆద్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.మంగళవారం మండల కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద జరిగిన ఈ కార్యక్రమానికి ఎస్సై నవీన్ కుమార్ ప్రజలకు రోడ్డు భద్రతా నియమాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ వినియోగించాలని సూచించారు.మద్యం సేవించి వాహనం నడపడం,మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం వల్ల జరిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు.రోడ్డు ప్రమాదాలను నివారించడంలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమని,ప్రజలంతా బాధ్యతాయుతంగా ప్రవర్తించి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హరిసింగ్, ఎంపివో సుష్మా,డిప్యూటీ తహశీల్దార్ శ్రీధర్,వివిధ గ్రామాల సర్పంచ్లు,కార్యదర్శులు,నాయకులు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాసరెడ్డి,బుర్ర పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన



**నడిగూడెం, జనవరి 13, ప్రభాత వార్త:**

మండలం లోనిరామాపురం గ్రామంలో నెట్ సెర్ఫ్ ఆధ్వర్యంలో రైతు ఏనుగుల వీరాంజనేయులు వ్యవసాయ క్షేత్రంలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులు నెట్ సర్ఫ్ ప్రోడక్ట్ సెట్టు , రేపాపు, స్టీమ్ రిచ్ ప్రాజెక్ట్స్ పై అవగాహన కల్పించి, ఫీల్డ్ డెమో నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయం ప్రాధాన్యతను తెలియజేశారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో. కంపెనీ ప్రతినిధులు. నార్ల వేమనారెడ్డి ,కంబాల సైదులు ,శైలజ , భూక్య మోతిరాం, ,ఏనుగుల ఏలేశ్వరావు ,వీరాంజనేయులు యాతాకుల గోపి తదితరులు,, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన



**నడిగూడెం, జనవరి 13, ప్రభాతవార్త :**

నడిగూడెం మండలం వల్లాపురం గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం నడిగూడెం ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్స్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలని, ప్రతిఒక్కరు తప్పనిసరిగా రీ కేవైసీ చేయించుకోవాలని,సామాజిక భద్రతా పథకాలైన ప్రధానమంత్రిసురక్ష భీమాయోజన,జీవనజ్యోతిభీమాయోజన,అటల్ పెన్షన్ యోజన తదితర పథకాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ సరిత లక్ష్మణ్,ఉపసర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి,జీపి సెక్రటరీ మల్లారెడ్డి, సి ఎఫ్ ఎల్ నడిగూడెం కౌన్సిలర్స్ లక్ష్మీనారాయణ,ఉదయ్,కోటేశ్వరరావు,ఆశావర్కర్లు, వి బి కే లు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## సంతాపం తెలిపిన మాజీ ఎమ్మెల్యే



**నడిగూడెం, జనవరి 13, ప్రభాతవార్త :**

మండలంలోని బృందావన పురం గ్రామానికి చెందిన అనంతుల అనంత రాములు మంగళవారం మృతి చెందారు. మృతుని పార్థివ దేహం పై కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, మండల భారత రాష్ట్ర సమితి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. సంతాపం ప్రకటించారు. ఆయన మృతి తీరని లోటు అన్నారు. నాయకులు కాసాని ఉపేందర్, పుట్ట సీతయ్య ,కొవ్వూరి నర్సిరెడ్డి, సొంటి అంజయ్య, కంభంపాటి నాగేశ్వరరావు, నాగరాజు, వీరబాబు ,మండల పార్టీ అధ్యక్షులు పల్లా నర్సిరెడ్డి ,సురేష్ , మారుతి ఉపేందర్, జలీల్, దాసరి శీను, నరసింహారావు ,పోలంపల్లి వెంకటేశ్వర్లు, నూక పొంగు ఈదయ్య తదితరులు సంతాపం తెలిపారు.




## కొనసాగుతున్న శానిటేషన్ స్పెషల్ డ్రైవ్



**నడిగూడెం, జనవరి 13, ప్రభాతవార్త:**

ఈ నెల 12 నుండి 17వ తేదీ వరకు గ్రామాల్లో చేపడుతున్న శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాంలో భాగంగా మంగళవారం నడిగూడెం గ్రామంలో చెత్త కుప్పలు ఎత్తి, వీధులను శుభ్రపరిచి, వీధుల వెంట పెరిగిన కంప చెట్లను తొలగించినట్లు నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్న శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి,ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజ్, వార్డు సభ్యులు దున్నా శ్రీకాంత్, దున్నా లింగయ్య, పోలేబోయిన విజయ నాగరాజ్,నాగవరపు సరస్వతి రాము,గుండు మహీందర్ ప్రసాద్,కాసాని మాదవి గోపినాథ్, షేక్ నాజియా రియాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేపూరి సుధీర్,పల్లపు శ్రీనివాస్,కత్తి విజయ్,ఎలుగూరి సతీష్, సాజిద్ జానీ, పల్లపు గోపాల్, గ్రామస్తులు తంగెళ్ల లింగయ్య రామారావు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా శ్రీరంగాపురం గ్రామంలో పారిశుద్ధ్య వారోత్సవాలను నిర్వహించి రహదారులకు ఇరువైపులా కంప చెట్లను, పిచ్చి మొక్కలను తొలగించారు. ఏ క్లాస్ ఖాన్ పేట తండా లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాలకవర్గ సభ్యులు వీధులను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ధారావత్ వరలక్ష్మి వెంకటరమణ, పాటిబండ్ల రుక్మిణి, ఉప సర్పంచులు రెడ్డిపల్లి శ్రీనివాస్, బానోత్ ప్రమీల, పంచాయతీ కార్యదర్శు లు ప్రత్యూష, శోభన్ బాబు, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

## నడిగూడెంలో టార్చ్ ర్యాలీ



**నడిగూడెం, జనవరి 13, ప్రభాతవార్త :**

గ్రామీణ ప్రాంతంలో ఉన్న క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించేందుకు సీఎం కప్ క్రీడలు ఉపయోగపడతాయని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్న శ్రీనివాస్ తెలిపారు.మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలో ఎంపీడీవో మల్సూర్ నాయక్ అధ్యక్షతన సీఎం కప్ 2025 రెండో ఎడిషన్ లో భాగంగా క్రీడలను విజయవంతం చేయాలని నిర్వహించిన టార్చ్ ర్యాలీలో పాల్గొని మాట్లాడుతూ అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం క్రీడా రంగాలకు అధిక నిధులు కేటాయిస్తూ మండల,డివిజన్,జిల్లా, రాష్ట్రస్థాయిలలో క్రీడాకారుల నైపుణ్యాన్ని గుర్తించేందుకు సీఎం కప్ క్రీడలు ఉపయోగపడతాయని తెలిపారు. క్రీడల్లో పాల్గొని క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించాలన్నారు. జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఎదిగేలా క్రీడాకారులు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో యస్ఐ జి అజయ్ కుమార్, ఎంపీఓ విజయ్ కుమారి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ గోపాలరావు, నడిగూడెం పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి,ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, వార్డు సభ్యులు దున్నా శ్రీకాంత్, దున్నా లింగయ్య, పోలేబోయిన విజయ నాగరాజు, నాగవరపు సరస్వతి రాము, గుండు మహేందర్ ప్రసాద్, కాసాని మాధవి గోపీనాథ్, షేక్ నాజియా రియాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్,వేపూరి సుదీర్, పల్లపు శ్రీనివాస్ పాతకోట్ల రాము, షేక్ మోలాన, శ్రీరాముల శ్రీను, కత్తి విజయ్,ఎలుగూరి సతీష్, వివిధ గ్రామాల జిపిఓలు, పంచాయతీ కార్యదర్శులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**త్రిపురారం, జనవరి 13. ప్రభాతవార్త:.**

సీజనల్ వ్యాధుల నియంత్రణ కొరకు నిర్వహించే ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ మాలోతు సంజయ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలుగుతండ గ్రామానికి చెందిన పాతులోతు లాల్ సింగ్ సోమవారం జిల్లా కలెక్టర్ కు చేసిన విన్నపం మేరకు స్పందించిన స్థానిక వైద్యారోగ్య కేంద్రం సిబ్బంది మంగళవారం మండలంలోని పలుగు తండా లచ్య తండా గ్రామాలలో త్రిపురారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాల్లో భాగంగా 106 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మధుమేహం, రక్త పోటుకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. వైద్య పరీక్షల్లో ఎవరు జ్వర పీడితులు లేరన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ మాతంగి



వెంకయ్య, స్థానిక సర్పంచులు పాలుగోతులక్ష్మి ్మ నాగు, సునీత రమేష్, వైద్య ఆరోగ్య సిబ్బంది పుట్టా గోపాల్ రెడ్డి, శాంతి, బాబు, శ్రవణ్ కుమార్, వీణ, పంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆమలూరు గ్రామంలో సొంత ఖర్చులతో కంపచెట్లను తొలగించిన సర్పంచ్

**గుర్రంపోడు, జనవరి 13 ప్రభాతవార్త**



: గుర్రంపోడు మండలంలోని ఆమలూరు గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ మేకల రమణ సత్యనారాయణ యాదవ్ మంగళవారం గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా దట్టంగా పెరిగి వాహనదారులకు,బాటసారులకు ఇబ్బంది కలిగిస్తున్న కంపచెట్లను తన సొంత ఖర్చులతో జేసీబీతో తొలగించారు.గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న నూతన సర్పంచ్ మేకల రమణ సత్యనారాయణ యాదవ్ ను ఆమలూరు గ్రామపంచాయతీ ప్రజలు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొమ్ము బాలకృష్ణ యాదవ్,వార్డు మెంబర్లు కట్ట యాదమ్మ,రాస మల్ల శంకర్,వేముల అంజమ్మ, గుండెబోయిన రాములు,బొమ్ము మల్లేశం,గనిపెల్లి జయమ్మ, అనువుల నాగమణి,ఆమలూరు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి మానవత్వం చాటుకున్న కుందూరు జైవీర్ రెడ్డి



**హాలియా, ప్రభాతవార్త, జనవరి 13:**

హాలియా మున్సిపాలిటీ రెండో వార్డుకు చెందిన కాంగ్రెస్ కార్యకర్త కానమోని గౌతమ్ కు పెరలాసిస్ తో బాధ పడుతుండగా ఇట్టి విషయం స్థానిక నాయకులు ఎమ్మెల్యే జై వీర్ రెడ్డికి తెలియజేయడంతో మంగళవారం ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి గౌతమ్ ఇంటికి వెళ్లి 20000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా గౌతమ్ తో ఆరోగ్య విషయాలను తెలుసుకొని కుటుంబానికి అండగా వుంటా అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యకుడు కుందూరు వెంకట్ రెడ్డి, నల్గొండ జిల్లా మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజా రమేష్ యాదవ్, రిటైర్డ్ హెడమాస్టర్ చందు నాయక్, కానమోని రాజు, తోడేందల రాజా శేఖర్ యాదవ్, సైదా, దండ రాంరెడ్డి, లింగాల మహేష్, సాయి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గెలుపు ఓటమిలను సమానంగా స్వీకరించాలి



**త్రిపురారం,జనవరి 13. ప్రభాతవార్త:.**

స్నేహ సంబంధాలతో పాటు శారీరకదారుడ్యం కొరకు నిర్వహించే క్రీడల్లో క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి ఓటమి గెలుపుకు నాందిగా భావించి గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని పలువురు వక్తలు అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, సీనియర్ పాత్రికేయులు, అధ్యాపకులు చల్లా బట్ల వెంకటరామిరెడ్డి జ్ఞాపకార్థం ఈనెల 9 నుండి 12 వరకు నిర్వహించిన జిల్లా స్థాయి గ్రామీణ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు సందర్భంగా మంగళవారం క్రీడల్లో గెలుపొందిన ముకుందాపురం కు ప్రథమ, త్రిపురారం యూత్ అసోసియేషన్ కు ద్వితీయ, స్థానిక అంబేద్కర్ యూత్, శాంతినగర్ జట్లకు తృతీయ, చతుర్థ బహుమతులు అందజేసినట్లు అనుముల నర్సిరెడ్డి, కసిరెడ్డి నరేష్ లు తెలిపారు. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బారాస మండల మాజీ అధ్యక్షులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పా ర్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మర్ల చంద్రారెడ్డిలు మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారుల్లో దాగి ఉన్న నైపుణ్యాలని వెలికి తీసేందుకు ఇలాంటి టోర్నమెంట్లు ఎంతో దోహదపడతాయన్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అనుముల వెంకట్ రెడ్డి, బైరం కృష్ణ, కామర్ల జానయ్య, మజ్జిగపు వెంకట్ రెడ్డి, రామచంద్రయ్య, అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గెలుపు ఓటమిలను సమానంగా స్వీకరించాలి

**త్రిపురారం,జనవరి 13. ప్రభాతవార్త:.**

స్నేహ సంబంధాలతో పాటు శారీరకదారుడ్యం కొరకు నిర్వహించే క్రీడల్లో క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి ఓటమి గెలుపుకు నాందిగా భావించి గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని పలువురు వక్తలు అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, సీనియర్ పాత్రికేయులు, అధ్యాపకులు చల్లా బట్ల వెంకటరామిరెడ్డి జ్ఞాపకార్థం ఈనెల 9 నుండి 12 వరకు నిర్వహించిన జిల్లా స్థాయి గ్రామీణ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు సందర్భంగా మంగళవారం క్రీడల్లో గెలుపొందిన ముకుందాపురం కు ప్రథమ, త్రిపురారం యూత్ అసోసియేషన్ కు ద్వితీయ, స్థానిక అంబేద్కర్ యూత్, శాంతినగర్ జట్లకు తృతీయ, చతుర్థ బహుమతులు అందజేసినట్లు అనుముల నర్సిరెడ్డి, కసిరెడ్డి నరేష్ లు తెలిపారు. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బారాస మండల మాజీ అధ్యక్షులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పా ర్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మర్ల చంద్రారెడ్డిలు మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారుల్లో దాగి ఉన్న నైపుణ్యాలని వెలికి తీసేందుకు ఇలాంటి టోర్నమెంట్లు ఎంతో దోహదపడతాయన్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విజేతలు అనుముల ప్రభావతి మాధవి, మజ్జిగ పుఉ మాలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అనుముల వెంకట్ రెడ్డి, బైరం కృష్ణ, కామర్ల జానయ్య, మజ్జిగపు వెంకట్ రెడ్డి, రామచంద్రయ్య, అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జున సాగర్ వార్త

## గ్రామాభివృద్ధికి అందరూ సహకరించండి



**త్రిపురారం, జనవరి 13. ప్రభాతవార్త:.**

గ్రామాల సత్వర సమగ్ర అభివృద్ధి తో పాటు మోలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకోవడంతో పాటు గ్రామాభివృద్ధికి అందరూ సహకరించాలని రాగడప సర్పంచ్ షేక్ సఫియా బేగం అన్నారు. ఉపాధి హామీ పథకం కింద మంజూరైన ఎనిమిది లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు ప్రమాదం మంగళవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామస్తుల సహకారంతో రాజకీయాలకతీతంగా ప్రత్యేక ప్రణాళికతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కలకొండ వెంకటేశ్వర్లు మాజీ సర్పంచ్ రేవూరి కోటయ్య, మాజీ ఎంపీటీసీ పోషబోయిన సైదయ్య, నాయకులు పులి శ్రీనివాస్, రాము, మహేష్, హుస్సేన్, బిక్షం, చిన్న సైదయ్య తదితరులున్నారు.

## ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి

**గుర్రంపోడు, జనవరి 13, ప్రభాతవార్త**



: నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి ఆకాంక్షి ంచారు. నియోజకవర్గ ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. పాడి పంటలతో పల్లెలు పచ్చగా ఉండాలని ఆకాంక్షి ంచారు. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశం, ఉత్తరాయణం ప్రారంభమవుతుందని అన్నారు. తెలుగు లోగిల్లు సంక్రాంతి ముగ్గులతో కళకళలాడుతాయన్నారు. తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ అని అన్నారు. ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షి ంచారు.

## ఎన్నికల హామీని అమలుపరచిన తేనెపల్లి తండా సర్పంచ్



**గుర్రంపోడు,జనవరి 13, ప్రభాతవార్త:**

గుర్రంపోడు మండలంలోని తేనెపల్లి తండా సర్పంచ్ రజిత జవహర్ లాల్ నాయక్ తన సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు.గ్రామంలో ఎవరైనా మరణిస్తే వారి అంత్యక్రియల ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందజేస్తానని ఆమె హామీ ఇచ్చారు.ఈ హామీలో భాగంగా మంగళవారం తేనెపల్లి తండాలో అనారోగ్యంతో మృతి చెందిన ఆంగోతు సక్రి కుటుంబానికి 5,000 రూపాయలు తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం స్వయంగా సర్పంచ్ మాట నిలబెట్టుకోవడంపై తండావాసులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తేనేపల్లి తండా మాజీ సర్పంచులు, ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి క్రీడోత్సవాలతో యువతలో ఐక్యత

**మర్రిగూడెం జనవరి 13 ప్రభాతవా**

మర్రిగూడెం మండలం మేటి చందాపురం-ఇందుర్తి గ్రామంలో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో యువతి-యువకుల ఐక్యతను పెంపొందించేందుకు సంక్రాంతి క్రీడోత్సవాలను ఘనంగా నిర్వహించారు. యువత కలిసిమెలిసి ఉండేందుకు, వారి సృజనాత్మకతను వెలికితీయడానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ క్రీడోత్సవాల్లో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎర్పుల యాదయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా యువత పెడదారిన పడకుండా మత్తు



పానీయాలు, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. భావి భారత పౌరులుగా ఎదిగి, జన్మనిచ్చిన తల్లిదండ్రులు, బంధుమిత్రులు, స్నేహితులను గౌరవిస్తూ అందరితో స్నేహపూర్వకంగా మెలగాలని సూచించారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని, యువత సోదర భావంతో ఐక్యంగా ఉండాలని కోరారు. యువతకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో గ్రామానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎండి యాసిన్, పగిళ్ల రామచంద్రం, లప్పంగి బిక్షం, 1వ వార్డు మెంబర్ లప్పంగి సాయి, లప్పంగి లక్కీ, విక్కీ తదితరులు పాల్గొన్నారు. అలాగే గిరి, బంటి, అయితగోని చింటూ, ఎండి మోషన్, మందడి వంశీ రెడ్డి, శ్రీరామదాసు, సాయి, శివన్న గూడెం, నామాపురం ప్రాంతాలకు చెందిన క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని క్రీడోత్సవాలను విజయవంతం చేశారు.

# తాళం వేసిన ఇంట్లో చోరీ



**కొండమల్లేపల్లి, జనవరి13, ప్రభాతవార్త:**

కొండమల్లేపల్లిలో తాళం వేసిన ఇంటిలో గుర్తు తెలియని వ్యక్తులు చోరికి పాల్పడ్డారు. ఈ సంఘటనపై ఎస్ఐ అజ్మీర రమేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొండమల్లేపల్లి గ్రామానికి చెందిన కానమోని నాగరాజు అనే వ్యక్తి ఈ నెల 12వ తేదీ సోమవారం రోజున సాయంత్రం 6 గంటల సమయంలో ఇంటికి తాళం వేసి వాళ్ళ అమ్మమ్మ ఊరైన పెండ్లిపాకలకు వెళ్లారు. తిరిగి మంగళవారం ఉదయం 7 గంటలకు వచ్చి చూడగా గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి వెనక భాగంలోని తలుపు పగలగొట్టి ఇంట్లోకి వచ్చి బీరువాలో ఉన్న 67 వేల నగదును దొంగలించుకుని పోయారు. ఎస్ఐ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఇట్టి దొంగతనంపై నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.




## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**చండూరు, జనవరి13, ప్రభాతవార్త:**

కళ్యాణ లక్ష్మి ్మ చెక్కులను మంగళవారం తహసిల్దార్ రమాకాంత్ లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోరిమి ఓంకారం, ఉడుతల పల్లి సర్పంచ్ కావలి శివాని సురేష్, ధోని పాముల సర్పంచ్ దాసరి అలివేలు స్వామి, కస్తాల సర్పంచ్ లేదన్న సత్యనారాయణ, బోడంగిపర్తి గ్రామ సర్పంచ్ బొమ్మ సుగుణమ్మ శంకరయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూతరాజు ఆంజనేయులు, సజావుద్దీన్, అబ్బనబోయిన లింగయ్య, బురకల ఎలక్షన్, మండల యువత అధ్యక్షులు సోము లింగస్వామి, పడ సనబోయిన యాదయ్య, బుషిపాక శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## బైకు అదుపుతప్పి కిందపడి ఇద్దరికి తీవ్ర గాయాలు

**మర్రిగూడ జనవరి 13ప్రభాతవా**



మర్రిగూడ మండలం చండూరు ప్రధాన రహదారిపై సరంపేట గ్రామ శివారులోని మలుపు వద్ద శనివారం రాత్రి రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు అతివేగంగా ద్విచక్ర వాహనం నడుపుతూ మలుపు వద్ద అదుపుతప్పి కిందపడటంతో తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనను గమనించిన అటుగా వెళ్తున్న గ్రామస్థులు వెంటనే స్పందించి స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. అనంతరం గాయపడిన వారిని చికిత్స నిమిత్తం మర్రిగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు పరిస్థితి విషమించడంతో హుటాహుటిన నల్లగొండ గొల్ల కూడా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని ఎస్ఐ కృష్ణారెడ్డి తెలిపారు ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## మట్టి గుంతలో మునిగి 10 ఏళ్ల బాలుడు మృతి..

**మర్రిగూడ జనవరి 13 ప్రభాత వా**

నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం చర్లగూడెం ప్రాజెక్టు ముంపు గ్రామమైన వెంకేపల్లిలో వ ు ం గ ళ వా ర ం హృదయవిదారక ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గోగుల అంజయ్య-శారద దంపతుల ఏకైక కుమారుడు అక్షయ్ కుమార్ (10) ప్రమాదవశాత్తు మృతిచెందాడు. స్థానిక ఎస్ఐ కృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, ప్రాజెక్టు పనుల కోసం మట్టి తవ్విన గుంతలో అక్షయ్ ఈతకు వెళ్లాడు. ఈ క్రమంలో లోతు ఎక్కువగా ఉండటంతో నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని బాలుడి మృతదేహాన్ని బయటకు తీశారు. ఎస్సై తెలిపారు. అంజయ్య-శారద దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉండగా, ఒక్కగానొక్క కుమారుడు మృతిచెందడంతో కుటుంబం శోకసముద్రంలో మునిగిపోయింది. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## సబ్బండ వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

### .. మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



**చండూరు, జనవరి13, ప్రభాతవార్త:**

మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌పార్టీ ఏ ఒక్క హామీ నెరవేర్చకుండా సబ్బండ వర్గాల ప్రజలను మోసం చేస్తూ పబ్బం గడుపుకుంటుందని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం చండూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ఇద్దరు మంత్రులుఉన్నా అభివృద్ధి మాత్రం కనిపించడం లేదన్నారు. తెలంగాణ ఇంజనీర్లు తయారు చేసిన డీపీఆర్ ఆమోదిస్తే తెలంగాణలోని మునుగోడు ప్రాంతంలోని శివన్నగూడెం, కిష్టరాంపల్లి ప్రాజెక్టు, నక్కలగండి కి నీళ్లు రావడంతో నల్లగొండ జిల్లా సస్యశ్యామలం అయ్యేదన్నారు. కృష్ణా జలాల విషయంలో అవగాహన లోపంతో ప్రభుత్వం తప్పుడు సమాచారం ఇస్తే సుప్రీంకోర్టు తిరస్కరించిందన్నారు. తెలంగాణలో నీటి సమస్య తీరాలంటే రాష్ట్రంలో మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి రావాల్సిన అవశ్యకత ఉందని, అది కెసిఆర్ తోనే సాధ్యమవుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు పునరాలోచిస్తున్నారని అందుకే మొన్నటి సర్పంచ్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకి పట్టం కటారన్నారు. నేడు ప్రభుత్వ సలహాదారులుగా చంద్రబాబు మనుషులు ఉన్నారని దీంతో రాష్ట్రంలో నేడు జలదోపిడి జరుగుతుందన్నారు. ఇక మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి సాగునీటిపై, రోడ్లపై ఎలాంటి అవగాహన లేదన్నారు. ఆయనకు మంత్రి పదవీపై ఉన్న ధ్యాస అభివృద్ధిపై లేదన్నారు. నిత్యం మంత్రి పదవి స్మరణతో నియోజకవర్గం ప్రజలను మోసం చేస్తూ వస్తున్నారన్నారు. ఈ ప్రాంతంలో జరిగిన అభివృద్ధివనులను ప్రజలకు వివరిస్తూ రానున్న మున్సిపల్ ఎన్నికలకు కార్యకర్తలు సమయత్తం కావాలని సూచించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్‌పార్టీ పట్టణ అధ్యక్షులు కొత్తపాటి సతీష్, మున్సిపల్ మాజీ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న, మండల పార్టీ అధ్యక్షుడు వెంకన్న, టిఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర నాయకులు మునగాల నారాయణరావు, ఎత్తపు మధుసూదన్ రావు, అధికార ప్రతినిధి బొడ్డు సతీష్‌గౌడ్, చండూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్‌గుర్రం మాధవి వెంకటరెడ్డి, యువజన అధ్యక్షులుఉజ్జిని అనిల్ రావు, టిఆర్ఎస్ మండల నాయకులు రావిరాల నగేష్, ఈరిగి రామన్న, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి



**చింతపల్లి, జనవరి13, ప్రభాతవార్త:**

వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించి సురక్షి తంగా గమ్యానికి చేరాలని నాంపల్లి సిఐ రాజు, చింతపల్లి ఎస్సై రామ్మూర్తి సూచించారు. మంగళవారం మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వర నగర్‌లో రోడ్డు భద్రతపై ప్రజలకు, వాహనదారులకు అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, సురక్షి త ప్రయాణానికి రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని వారు సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని అన్నారు. తమపై ఆధారపడ్డ కుటుంబ సభ్యులను గుర్తు చేసుకుంటూ ప్రయాణం చేయాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా వ్యవహరించాలని, అతివేగం, అజాగ్రత్త వల్ల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని సురక్షి తమైన ప్రయాణమే మంచిదని, యువకులు ఇట్టివిషయంలో భాగస్వాములవుతూ ప్రతి ఒక్కరిని అప్రమత్తం చేయాలని, భావి భారత పౌరులుగా ప్రజలను చైతన్యపరిచి ప్రతి ఒక్కరు విధిగా తమ ప్రయాణంలో హెల్మెట్ ధరించేలా చేయాలన్నారు. ది ఒక్క రోజు కార్యక్రమం కాదని నిరంతర సామాజిక ఉద్యమం అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని, మీ భద్రతే కుటుంబానికి భరోసా అని అన్నారు. అనంతరం ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**మర్రిగూడ జనవరి 13 ప్రభాతవా**

మర్రిగూడ మండలం వట్టిపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన ఎడ్ల సురేశ్ (30) తీవ్ర అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. మృతుడి పరిస్థితిని తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన కొడాల అల్వాల్ రెడ్డి అంత్యక్రియల నిమిత్తం రూ.10,000 ఆర్థిక సాయం అందించారు. ఎడ్ల సురేశ్‌కు ఆరు సంవత్సరాల బాలుడు ఉండగా, వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులు ఆధారంగా ఉన్నారు. కుటుంబానికి ఏకైక ఆదాయ వనరు కోల్పోవడంతో వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారు. నిరుపేద కుటుంబ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని దాతలు, ప్రజాప్రతినిధులు ముందుకొచ్చి మృతుడి కుటుంబానికి సహాయం చేయాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక

**కట్టంగూర్, జనవరి 13, ప్రభాతవార్త,**

భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు సంక్రాంతి పండుగ ప్రతీక అని కట్టంగూర్ సర్పంచి ముక్కాముల శ్యామల శేఖర్ అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో మంగళవారం కట్టంగూర్ లో నిర్వహించిన ముగ్గుల పోటీల కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మన సంస్కృతిని ప్రేమిస్తూ ముందు తరాలకు అందించడం మనందరి బాధ్యత అన్నారు. సంక్రాంతి పండుగను మరింత అందంగా మలిచేది ముగ్గులే అన్నారు. మణికంఠ ఎంపోరియం ప్రొప్రైటర్ బొడ్డుపల్లి రమేష్ రజిత సహకారంతో ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులను సర్పంచ్ ముక్కాముల శ్యామల శేఖర్, ఎస్.ఐ. మునుగోటి రవీందర్, లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ బుడిగె శ్రీనివాసులు బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి పొడిచేటి మంజుల, ద్వితీయ బహుమతి కొప్పు చంద్రకళ, తృతీయ బహుమతి గంజి నిర్మల, కన్సోలేషన్ బహుమతి పొడిచేటి రాజేశ్వరితో పాటు ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు బహుమతులను అందజేశారు. అదేవిధంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు



ప్రమాదాల నివారణ పై హెల్మెట్ తప్పక ధరించాలని ఎస్సై రవీందర్ ఎస్సై రవీందర్ అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఎగ్జిక్యూటివ్ కోఆర్డినేటర్ ఎర్ర శంబు లింగారెడ్డి, డీసీ డెంకల సత్య నారాయణ, తన్నీరు ప్రమీల, అధ్యక్షులు చిక్కు శేఖర్, కార్యదర్శి గుడిపాటి శివ ప్రసాద్, కోశాధికారి పోగుల రాములు, ఉపాధ్యక్షులు రెడ్డిపల్లి సాగర్ కల్లూరి వెంకటేశ్వర్లు, సభ్యులు కడారి మల్లికార్జున్, రాపోలు వెంకటేశ్వర్లు, గోషిక ఉమాపతి, బొడ్డుపల్లి వెంకన్న, ఆకవరం బ్రహ్మాచారి తదితరులున్నారు.

# ఎమ్మెల్యే వీరేశం సహకారంతో పందెనపల్లిని అభివృద్ధి చేస్తా

### సర్పంచి కుంభం అనిల్ రెడ్డి



**కట్టంగూర్, జనవరి 13 ప్రభాతవార్త,** నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సహకారంతో మండలంలోని పందెనపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఆ గ్రామ నూతన సర్పంచ్ కుంభం అనిల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. పందెనపల్లి గ్రామంలో ప్రజలకు ఇచ్చిన హామీ సర్పంచ్ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గ్రామానికి చెందిన యాదవ సోదరులకు స్థానిక మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో బోర్ వేయించారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకుని బోరు వేయించడం పట్ల ప్రజలు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే వీరేశం సహకారంతో పందెనపల్లి గ్రామాన్ని మండలంలోనే ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయ స్వామి గుడి చైర్మెన్ కుంభం విజయ్ కుమార్ రెడ్డి, యాదవ పెద్ద గొల్ల ముప్పిడి మహేష్, రైతు కూలీ సంఘం అధ్యక్షులు గజ్జి రవి, కొండి యాదగిరి రెడ్డి, మాజీ సర్పంచ్ గద్దపాటి దానయ్య, గద్దపాటి సీతమ్మ రాములు , ఉప సర్పంచ్ గద్దపాటి వీరేందర్, వార్డు సభ్యులు కావటి శైలజ నిమ్మనగోటి పాపమ్మ, గద్దపాటి గీత, గద్దపాటి పూలమ్మ, యాదవ కుల పెద్ద ఆవుల నర్సింహా యాదవ్, పలువురు గ్రామస్తులు, యాదవ కులస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

### కట్టంగూర్ యస్.ఐ. మునుగోటి రవీందర్

**కట్టంగూర్ జనవరి 13, ప్రభాతవార్త,** వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కట్టంగూర్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ మునుగోటి రవీందర్ సూచించారు. ఈ మేరకు మండల కేంద్రమైన కట్టంగూర్ లో జిల్లా పోలీస్ అధికారుల ఆదేశాల మేరకు, అరైవ్అలైవ్ క్యాంపెయిన్ 2026 రహదారి భద్రతా కార్యక్రమంలో భాగంగా ఆయన స్థానిక ప్రజాప్రతినిధులతో కలిపి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం యొక్క ప్రాముఖ్యత, కారు నడిపేటప్పుడు సీట్బెల్ట్ ధరించడం, మద్యం సేవించి వాహనం నడపడం, ట్రాఫిక్ నియమ నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ సర్పంచి ముక్కాముల శ్యామల శేఖర్, లయన్స్ క్లబ్ ఎగ్జిక్యూటివ్ కోఆర్డినేటర్ ఎర్ర శంబు



లింగారెడ్డి, డీసీ డెంకల సత్యనారాయణ, తన్నీరు ప్రమీల, అధ్యక్షులు చిక్కు శేఖర్, కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్, కోశాధికారి పోగుల రాములు, ఉపాధ్యక్షులు రెడ్డిపల్లి సాగర్ కల్లూరి వెంకటేశ్వర్లు, సభ్యులు కడారి మల్లికార్జున్, రాపోలు వెంకటేశ్వర్లు, గోషిక ఉమాపతి, బొడ్డుపల్లి వెంకన్న, ఆకవరం బ్రహ్మాచారి, వార్డు సభ్యులు ఐతగోని సైదమ్మ, శ్రీరామ సంధ్య తదితరులున్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన అవశ్యం

### డిండి యస్.ఐ. సి.హెచ్.బాలకృష్ణ



**డిండి, జనవరి 13, ప్రభాతవార్త,** వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని డిండి పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ సి.హెచ్. బాలకృష్ణ సూచించారు. ఈ మేరకు మండల కేంద్రమైన డిండి పట్టణంలో జిల్లా పోలీస్ అధికారుల ఆదేశాల మేరకు, అరైవ్అలైవ్ క్యాంపెయిన్2026 రహదారి భద్రతా కార్యక్రమంలో భాగంగా ఆయన ప్రజలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం యొక్క ప్రాముఖ్యత, కారు నడిపేటప్పుడు సీట్బెల్ట్ ధరించడం, మద్యం సేవించి వాహనం నడపడం మరియు ట్రాఫిక్ నియమ నిబంధనల గురించి అవగాహన కల్పించారు.

# పాఠశాల ఆవరణను శుభ్రం చేయించిన నాయకులు

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 13**



ఎల్లారెడ్డి గూడెం గ్రామ హై స్కూల్ వద్ద గల రోడ్ పై పేరుకుపోయి ఉన్న చెత్త చెదారమును జేసీబీ సహాయంతో, పారిశుధ్య సిబ్బందితో శుభ్రం చేయించారు జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్డే భూపాల్ రెడ్డి,ఎల్లారెడ్డి గూడెం గ్రామ సర్పంచ్ ఎల్లెందుల లింగస్వామి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని ఎక్కడైనా ఇటువంటి సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు.కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు రెగట్టే సతీష్, 11వ వార్డ్ సభ్యులు మేడి నవీన్, మధు రెడ్డి, శివ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




# నల్గొండ జిల్లా ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షునిగా వీరమల్ల వెంకటేశం

**కేతేపల్లి .ప్రభాతవార్త .జనవరి 13**



నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం కేతపల్లి మండలం కాసన గోడు గ్రామానికి చెందిన వీరమల్ల వెంకటేశం ని నల్లగొండ ఉప సర్పంచ్ ల ఫోరం జిల్లా అధ్యక్షులుగా నియమించడం జరిగింది. ఉప సర్పంచ్ల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు శ్రీరాములు నాయక్ ఈ నియామక పత్రాన్ని అందజేశారు. గ్రామ స్థాయి సమస్యలను జిల్లా స్థాయిలో బలంగా వినిపిస్తూ, ఉప సర్పంచ్ల హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తూ, ఫోరం అభివృద్ధికి వీరమల్ల వెంకటేశం కీలక పాత్ర పోషిస్తారని ఈ సందర్భంగా నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నియామకానికి సహకరించిన రాష్ట్ర మరియు జిల్లా నాయకులకు మాజీ జిల్లా అధ్యక్షులు చెరుకు నరసింహా మరియు కాసనగోడు గ్రామ సర్పంచ్ కందుల మోహన్ కుమార్ మణి వార్డు నెంబర కాజా అమీర ఉపేందర నాగరాజ భాష తదితరులు కృతజ్ఞతలు తెలిపారు

# బండమీదిగూడెంలో ఇంద్ర శక్తి చీరల పంపిణీ

### సర్పంచ్ అన్నె బోయిన పుష్ప సుధాకర్



**శాలిగౌరారం. ప్రభాతవార్త. జనవరి 13** శాలిగౌరారం మండలం బండమీదిగూడెం గ్రామపంచాయతీ లో సర్పంచ్ అన్నే బోయిన పుష్ప సుధాకర్ ఆధ్వర్యంలో ఇంద్ర శక్తి చీరలు పంపిణీ మంగళవారం రోజు నిర్వహించారు డిసిసి ఉపాధ్యక్షుడు సుధాకర్ మాట్లాడుతూ చీరలు మహిళా ఆత్మగౌరవానికి ప్రతీక మహిళల గౌరవాన్ని పెంచేందుకే ప్రభుత్వం చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టిందన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పవిత్ర .వార్డు సభ్యులు. కృష్ణవేణి కిరణ్ .యాదయ్య. సైదులు .రాములు. మహిళలు కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,,

# జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చిరుమర్తి

**నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 13**

నార్కెట్పల్లి మండలం మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి వాజిద్ అలీ జన్మదిన సందర్భంగా నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య మంగళవారం తన క్యాంప్ కార్యాలయంలో ఆయనను శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి, పసునూరి శ్రీనివాస్, అమరవాది రాములు, దుబ్బాక శ్రీధర్,పుల్లెంల మహేష్, నడింపల్లి నరేష్,పుల్లెంల వెంకట్, ఎస్కే జానీ, బోయపల్లి శీను, నడింపల్లి మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# డిండి ఎత్తిపోతల పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్





**డిండి, జనవరి 13, ప్రభాతవార్త,** డిండి ఎత్తిపోతుల పథకం కింద భూసేకరణ, పునరావాస సమస్యలను అధిగమించి పనులు త్వరితగతిన పూర్తి చేసేలా ఇంజనీరింగ్ అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా, గుండ్లపల్లి (డిండి) మండలం డిండి సమీపంలోని మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టు డిండి రిజర్వాయర్ ను సందర్శించారు. అనంతరం డిండిలోని ఇరిగేషన్ శాఖ అతిథి గృహంలో ఇంజనీరింగ్ అధికారులతో నిర్మాణంలో ఉన్న డిండి ఎత్తిపోతల పథకం పై సమీక్ష నిర్వహించారు. ఇంజనీరింగ్ అధికారుల ద్వారా డిండి లిఫ్ట్ ఇరిగేషన్ వివరాలను అడగ్గా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాములు, ఎలమందయ్య, యాదన్ కుమార్ లు డిండి లిఫ్ట్ ఇరిగేషన్ వివరాలను జిల్లా కలెక్టర్ కు తెలియజేస్తూ మూడు లక్షల 41 వేల ఎకరాలకు సాగునీరు అందించే డిండి ఎత్తిపోతల పథకం పనులను 6190 కోట్ల రూపాయలతో చేపట్టడం జరిగిందని, భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ తదితర పనులకు ఇప్పటివరకు 4450 కోట్ల రూపాయల చెల్లింపులు సైతం పూర్తయినట్లు తెలిపారు. హెడ్ వర్క్ కు సంబంధించి ప్రభుత్వం ఇటీవలే నిర్ణయం తీసుకున్నందున పనులు ఊపందుకున్నాయని, 7 ప్యాకేజీలలో ఈ ప్రాజెక్టు పనులు జరుగుతున్నట్లు తెలిపారు. ప్రాజక్ట్ పనులలో భాగంగా అక్కడక్కడ భూ సేకరణ సమస్యలు, ఆర్ అండ్ ఆర్ సమస్యలు ఉన్నట్లు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు జిల్లా కలెక్టర్ స్పందిస్తూ భూసేకరణ చెల్లింపులు, పెండింగ్ ఆర్ అండ్ ఆర్ సమస్యలన్నింటిని తనకు సమర్పించాలని ఆదేశించారు. అవార్డు జారీ చేసినప్పటికీ ఇంకా ఎక్కడైనా చెల్లింపులు జరగని చోట త్వరగా పూర్తిచేయాలన్నారు. అలాగే భవిష్యత్తు భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ చెల్లింపులపై కూడా పూర్తి వివరాలు సమర్పించాల్సిందిగా ఆయన ఆదేశించారు. దేవరకొండ ఆర్ డివో రమణారెడ్డి , ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు హాజరయ్యారు.

# శ్రీ ప్రసాద్ ఉడిపి హోటల్‌పై చర్యలకు ఆదేశాలు

జారీ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జ్యోతిర్మయి





**నల్గొండ టౌన్ జనవరి 13, ప్రభాత వార్త:** నల్గొండ పట్టణం హైదరాబాద్ రోడ్డులోని శ్రీ ప్రసాద్ ఉడిపి హోటల్లో సాంబార్‌లో (జెర్రీ) ఉన్నట్లు వచ్చిన ఫిర్యాదు ఆధారంగా, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ శ్రీమతి వి. జ్యోతిర్మయి ఆదేశాల ప్రకారం మంగళవారం నల్గొండ జిల్లాలో సదరు ఫిర్యాదుపై తక్షణ తనిఖీ మరియు చర్యల నిమిత్తం ఫుడ్ సేఫ్టీ అధికారులను ఆదేశించడం జరిగింది.వారి ఆదేశాల మేరకు, నల్గొండ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ (నీలీవీ) హోటల్‌ను తనిఖీ చేశారు.ఫుడ్ లైసెన్స్ ప్రదర్శించకపోవడం, ఆహారం నిర్వహించే సిబ్బంది ప్రాథమిక పరిశుభ్రత నిబంధనలు పాటించకపోవడం, ఆహార పదార్థాలను నేలపై నేరుగా నిల్వ చేయడం, రవ్వ మరియు పిండి వంటి ఆహార పదార్థాలలో అనవసర పదార్థాలు ఉండటం మరియు పురుగులు పట్టి ఉండటం, స్టోర్ రూమ్ బయటకు నేరుగా తెరిచి ఉండటం, రక్షణ జాలం లేకపోవడం వల్ల ఎలుకలు, పురుగులు, దుమ్ము మరియు తేమ లోనికి ప్రవేశించే అవకాశం ఉండటం, కూరగాయలను పరిశుభ్రత లేని పరిస్థితుల్లో బయట నిల్వ చేయడం వల్ల ఈగలు, పురుగులు మరియు దుమ్ముకు గురికావడం, వంటగది మరియు స్టోర్ రూమ్‌లలో పొగ మచ్చలు, దుమ్ము మరియు నూనె మరకలు ఉండటం, అనుమతించిన పరిమితులను మించి వంట నూనెను పునర్వినియోగం చేయడం మరియు రుకో మార్గదర్శకాలకు అనుగుణంగా ఎలాంటి రికార్డులు నిర్వహించకపోవడం, కీటక నియంత్రణ, ఫుడ్ హ్యాండ్లర్స్ శిక్షణ, డీప్ క్లీనింగ్ మరియు స్టోర్ రిజిస్టర్లకు సంబంధించిన రికార్డులు లేకపోవడంతో నోటీసు ( [illegible]) జారీ చేయడం జరిగింది.పురుగులు పట్టిన 6 కిలోల ఉక్మా రవ్వ మరియు 3 లీటర్ల వాడిన వంట నూనెను ధ్వంసం చేయడం జరిగింది.ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్ ప్రకారం రెండు నమూనాలు పరీక్షల కోసం సేకరించబడినవి.సురక్షిత ఆహార నిర్వహణ మరియు నిల్వ విధానాలపై సిబ్బందికి అవగాహన కల్పించడం జరిగింది.హోటల్ సిబ్బందికి ఆహార పదార్థాల సరైన నిల్వ విధానాలు, పరిశుభ్రత పాటించాల్సిన నిబంధనలు మరియు ఆహార కలుషితాన్ని నివారించే చర్యలపై అవగాహన కల్పించడం జరిగింది. నాణ్యత లోపాలు ఉన్న, వినియోగానికి అనర్హమైన ఆహార పదార్థాలను అక్కడికక్కడే గుర్తించి నిబంధనల ప్రకారం ధ్వంసం చేయడం జరిగింది. సేకరించిన ఆహార నమూనాల ప్రయోగశాల నివేదికలు ఆధారంగా ఆహార భద్రత మరియు ప్రమాణాల చట్టం ప్రకారం తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టబడతాయని శ్రీమతి వి. జ్యోతిర్మయి అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ ఉమ్మడి నల్గొండ జిల్లా తెలిపారు.ఈ రకమైన ఉల్లంఘనలకు పాల్పడి నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ సదరు వ్యాపారులను హెచ్చరించారు.




# గ్రామ ప్రజలకు సురక్షితమైన మంచినీటిని అందించడమే నాలక్ష్యం

పిఏపల్లి సర్పంచ్ వంగాల శ్రీనివాస్ రెడ్డి



**పెద్ద అడిశర్లపల్లి,13 జనవరి ప్రభాతవార్త:** పిఏపల్లి మండల కేంద్రంలోని ఉన్నటువంటి మంచినీటి ట్యాంకులను స్థానిక సర్పంచ్ వంగాల శ్రీనివాస్ రెడ్డి, సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నాడు స్వయంగా దగ్గరుండి మంచినీటి ట్యాంకులో పేరుకు పోయిన పూడికను తీయించి, బ్లీచింగ్ పౌడర్ తో శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు రక్షిత మంచినీటిని సరఫరా చేయడమే తమ లక్ష్యమని తెలిపారు.గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకోరావాలని కోరారు. మన ఊరు మన బాధ్యత అనే నినాదంతో గ్రామప్రజలు, యువకులు ముందుకు రావాలని వారు కోరారు, అనంతరం గ్రామంలోని పారిశుధ్య పనులను పరిశీలించడం జరిగినది, ఈ కార్యక్రమంలో వార్డు నెంబర్లు గంజి సైదులు, గున్నెబోయిన శ్రీలతనాగేష్, సిబ్బంది శివ పాల్గొన్నారు.

# గృహ జ్యోతి పథకం పేదలకు వరం

**డిండి, జనవరి 13 ప్రభాతవార్త,** గృహ జ్యోతి పథకం నిరుపేద, మధ్య తరగతి కుటుంబాల పాలిటి వరమని పందెనపల్లి సర్పంచ్ కుంభం అనిల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పందెనపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ లలో భాగం గా గృహజ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల జీరో విద్యుత్ బిల్ లబ్ది పొందుతున్న కుటుంబ సభ్యులకు తెలంగాణ రాష్ట్ర సర్కార్ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంల తరపునుంచి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ జీరో విద్యుత్ వలన లబ్ది పొందుతున్న కుటుంబాలు మీరు చెల్లించే బిల్లుల డబ్బును మీ పిల్లల చదువునకు, ఆరోగ్యం కుటుంబ అవసరాలకు ఉపయోగించు కోవచ్చు తెలిపారు. ఈ పథకం ప్రజల పై భారం తగ్గించడమే కాకుండ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పాలనకు నిదర్శనమన్నారు. మాజీ సర్పంచ్ గద్దపాటి దానయ్య, గద్దపాటి సీతమ్మ రాములు , రైతు కూలీ సంఘం అధ్యక్షులు గజ్జి రవి, కొండి యాదగిరి రెడ్డి, మాజీ సర్పంచ్ , ఉప సర్పంచ్ గద్దపాటి వీరేందర్, వార్డు సభ్యులు కావటి శైలజ, నిమ్మనగోటి పాపమ్మ, గద్దపాటి గీత, గద్దపాటి పూలమ్మ, గ్రామస్తులు, పాల్గొన్నారు.



# భూనిర్వాసితుల చెల్లింపుల వివరాలు సమర్పించండి

జిల్లా కలెక్టర్

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 13** బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు కింద ఇప్పటి వరకు సేకరించిన భూమి, చెల్లింపులు, పెండింగ్ భూసేకరణ, తదితర వివరాలన్నింటిని వెంటనే సమర్పించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం ఆయన నల్గొండ జిల్లా, నార్కెట్ పల్లి మండలం, బ్రాహ్మణ వెల్లేముల రిజర్వాయర్ ,పంపు హౌస్ లను పరిశీలించారు. ముందుగా బ్రాహ్మణ వెల్లేముల రిజర్వాయర్ చేరుకున్న జిల్లా కలెక్టర్ ప్రాజెక్టు ద్వారా అందిస్తున్న సాగునీరు, ఇప్పటివరకు అయిన పనులు, పెండింగ్ భూ సేకరణ, ఇప్పటి వరకు భూసేకరణకు చేసిన చెల్లింపులు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ప్రాజక్ట్ పర్యవేక్షక ఇంజనీర్ బద్రు ప్రాజెక్టు వివరాలను జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ చేసిన భూసేకరణ పనులు, వాటికి చేసిన చెల్లింపులు, ప్రాధాన్యత క్రమంలో చెల్లించాల్సిన చెల్లింపులు,నిధులు, పెండింగ్ వివరాలన్నింటిని వెంటనే తనకు సమర్పించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పంపు హౌస్ ను పరిశీలించి వివరాలను కనుక్కున్నారు. ఆయన వెంట రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ,ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి ,బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సతీష్ చంద్ర, నార్కెట్పల్లి మండల తహసిల్దార్ వెంకటేశ్వర రావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ తరుణ్,డిఇ లు పిచ్చయ్య, మారం శ్రీనివాస్, సంబంధిత సిబ్బంది, తదితరులు ఉన్నారు.





## వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వ కట్టుబడి ఉందిఅనితా రామచంద్రన్



బీబీనగర్, జనవరి 13 ప్రభాతవార్త

:వృద్ధుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చిందని, వారి అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ప్రణామ్ వృద్ధుల డే కేర్ సెంటర్ ను మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. సెంటర్ లో ఏర్పాటుచేసిన వసతులను, సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె వృద్ధులతో మాట్లాడుతూ మీకేమైనా అవసరాలు ఉంటే తెలుపాలని సూచించారు. సెంటర్ లో మధ్యాహ్న భోజనం ఏర్పాటు సదుపాయాన్ని కల్పించాలని కోరారు. అంతకుముందు మండల కేంద్రంలోని ఎయిమ్స్ ఆసుపత్రిని సందర్శించారు. అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి నరసింహారావు, వయోవృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కాసుల సత్యనారాయణ గౌడ్, సంఘం సభ్యులు బండారు ఆగమయ్య గౌడ్, బొర్ర లింగారెడ్డి, సోం నర్సింహ్మా, యాస నరసింహారెడ్డి, ధర్మయ్య, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి వార్త




## యువత క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలి



బీబీనగర్, జనవరి 13 ప్రభాతవార్త

:యువత క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలని మండల మాజీ రైతుబంధు సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి, ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్ లు పేర్కొన్నారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా మండలంలోని నీల తండా క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దేహదారుధ్యానికి దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మంచాల రవికుమార్, పిట్టల అశోక్, టంటం భార్గవ్,నీలతండా సర్పంచ్ బానోత్ శాంతి పాండు నాయక్, ఉప సర్పంచ్ మహేందర్ నాయక్, మాజీ సర్పంచ్ బర్మావత్ బుచ్చల నాయక్,బీఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కినగేష్, వార్డు సభ్యులు లింగ నాయక్, భాస్కర్ నాయక్, రమేష్ నాయక్, ధరావత్ రమేష్ నాయక్, శంకర్ నాయక్, లింగం, ధరావత్ బిక్కు, సుమన్, ధరావత్ గణేష్ శీను, శివ, శ్రీనివాస్, సతీష్, గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి



బీబీనగర్, జనవరి 13 ప్రభాతవార్త

:పదవ తరగతి పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు అన్నారు. మండలంలోని కొండమడుగు గ్రామంలో మంగళవారం పదవ తరగతి విద్యార్థుల దత్తత కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి గ్రామంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులను అదే గ్రామంలో ఉన్న యువత విద్యావంతులు స్వచ్ఛందంగా దత్తత చేసుకొని, వారి వార్షిక పరీక్షలు వచ్చేవరకు చదువులో ఎలాంటి సందేహాలు ఉన్న నివృత్తి చేస్తూ పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేలా బాధ్యతలు తీసుకోవడం మంచి పరిణామం అన్నారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థి తల్లిదండ్రులు వారి పిల్లలకు చదువుకోవడానికి మంచి వాతావరణ పరిస్థితులు కల్పించాలని టీవీలు బంద్ చేయాలని అన్నారు. ఆటపాటలు పక్కనపెట్టి రోజు ఉదయం 4 గంటలకు లేచి శ్రద్ధగా చదవడం అలవాటు చేసుకోవాలని అన్నారు. పదవ తరగతి విద్యార్థి జీవితంలో చాలా ముఖ్యమైన భాగమని, ఇక్కడ పాస్ అయితేనే పై చదువులకు వెళతారని అన్నారు. జీవితంలో గొప్పగా స్థిరపడాలంటే 10 వ తరగతి పాస్ అవ్వాలని విద్యార్థులకు తెలిపారు. సందర్భంగా విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సత్యనారాయణ, డిపిఓ విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీడీవో వై. శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ అరిగే శ్రీధర్ ముదిరాజ్, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, వార్డు సభ్యులు అధికారులు, అంగన్వాడి టీచర్ లు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలి

### స్థానిక సీఐ వెంకటేశ్వర్లు



రామన్నపేట, జనవరి 13 ప్రభాతవార్త

ద్విచక్ర వాహన దారులు రోడ్డుపై ప్రయాణం చేసేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ను ధరించి ఉండాలని రామన్నపేట సీ.ఐ వెంకటేశ్వర్లు సూచించారు. మండల కేంద్రంలో గొప్ప ఆసుపత్రికి ఆవులలో ఏర్పాటు చేసిన రోడ్డు సేఫ్టీ అవగాహన కార్యక్రమం లో వారు మాట్లాడుతూ మనం చేసే వారి వద్ద డ్రైవింగ్ లైసెన్స్, సి ఇన్సూరెన్స్ తప్పకుండా ఉండాలన్నారు. పద్యం సేవించి వాహనాలను నడపరాదని దీనివలన రోడ్డు ప్రమాదాలకు గురై ఎంతోమంది వికలాంగులు అవ్వడమే కాకుండా ప్రాణాలను కోల్పోయిన సంఘటనలు అనేకం జరిగాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బందితో పాటు పలువురు వార్డు సభ్యులు పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ ఎం సురేందర్, సిబ్బంది కమలాకర్ మల్లికార్జున్, సత్యనారాయణ, స్వామి, నరసింహ ,ప్రవీణ్ ,కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే కుటుంబం అభివృద్ధి చెందుతుంది



బీబీనగర్, జనవరి 13 ప్రభాతవార్త:

మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే ఆ కుటుంబం గ్రామం సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని మహిళ సమైక్య భవనం ను సందర్శించారు. ఈ సందర్భంగా సంఘ భవనంలో సదుపాయాలను సంఘం నిర్వహిస్తున్న కార్యకలాపాలను వారు పరిశీలించారు. ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఆకుల రాజ్యలక్ష్మి రవీందర్, కాసుల వరలక్ష్మి మహేష్ గౌడ్, పంజాల ప్రవీణ్ గౌడ్, పాశం కవిత మైపాల్, మంగ అశోక్, కట్ట వినోద్, సోమ శివ, నెల్లుట్ల శ్రీశైలం, పిట్టల శ్యామల శ్రీనివాస్, బుర్రి సుదర్శన్, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు

## విజేతలకు బహుమతులు అందించిన సర్పంచి సాయి కుమార్ గౌడ్



రామన్నపేట, జనవరి 13 ప్రభాతవార్త

మండలంలోని బోగారం గ్రామంలో సంక్రాంతి సంబరాలు భాగంగా నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీలలో విజయం సాధించిన మహిళలకు మంగళవారం గ్రామ సర్పంచ్ కూనూరు సాయికుమార్ గౌడ్, మాధవి దంపతులు బహుమతులు అందించారు. మొదటి బహుమతిగా ఎ. దేవి కి 5116 రూపాయలు అందించారు. గోవు అండాలుకు ద్వితీయ బహుమతిగా 2116 రూపాయలను, తృతీయ బహుమతిగా బద్దుల మోనిక రాపోలు భాగ్యలకు 1016 రూపాయల చొప్పున అందించారు. అలాగే ఈ ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలందరికీ కన్సోలేషన్ బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంతటి పద్మ రమేష్ గౌడ్, ఉపసర్పంచి బైకాని ఉమామహేష్ యాదవ్, వార్డు సభ్యులు గోగు ప్రమీల రమేష్, బై కానీ ఉమా, మేడి ఆంజనేయులు, కడారి పావని పాపయ్య, నేలటి సురేష్ మానస ,గోగు సురేష్ యాదవ్ , వనం అండాలు ,యాదగిరి ,భోగ సహదేవ్, కార్యదర్శి అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళిపై పూర్తి అవగాహన ఉండాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ. భాస్కరరావు

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:

మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణలో ప్రతి ఒక్క అధికారుడి పాత్ర కీలకమైనదని, ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు.మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు ఎన్నికల విధులు, బాధ్యతలు, నియమ నిబంధనలపై శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల సంఘం జారీ చేసిన నియమ నిబంధనలపై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఎన్నికల విధులను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహిస్తూ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలన్నారు.అధికారులకు అందజేసిన హ్యాండ్‌బుక్‌ను క్షుణ్ణంగా అధ్యయనం చేసి ప్రతి అంశంపై అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. మాస్టర్ ట్రైనర్లు అందించే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, ఎన్నికల నిర్వహణలో తలెత్తే సందేహాలు, అపోహాలను ముందుగానే నివృత్తి చేసుకోవాలని సూచించారు.నామినేషన్ల స్వీకరణ నుంచి ఫలితాల ప్రకటన వరకు చేపట్టాల్సిన చర్యలు, నిర్వర్తించాల్సిన బాధ్యతలపై చెక్‌లిస్ట్‌ను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. నామినేషన్ స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ, పోలింగ్, కౌంటింగ్ తదితర అన్ని ప్రక్రియలు ఎన్నికల సంఘం నియమ నిబంధనలకు అనుగుణంగానే జరగాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, మాస్టర్ ట్రైనర్లు నర్సిరెడ్డి, హరినాథ్ రెడ్డి పాల్గొన్నారు.



## స్థానిక సర్పంచ్ పుట్టల సందీప్ నాయకులతో కలిసి ముగ్గుల పోటీలను ప్రారంభించిన ఎస్సై డి. వెంకటేశ్వర్లు

**వేములపల్లి, జనవరి 13ప్రభాత వా**

దళిత జర్నలిస్టుల పోరం జిల్లా అధ్యక్షుడు పుట్టల జానయ్య ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా మంగళవారం వేములపల్లి మండల కేంద్రంలోని నాంచారమ్మ గుడి ఆవరణలో స్థానిక మహిళలకు నిర్వహించిన ముగ్గుల పోటీలను ఎస్సై డి.వెంకటేశ్వర్లు స్థానిక నాయకులతో కలిసి రిబ్బన్ కట్ చేసి పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ పుట్టల సందీప్ కుమార్, టిడిపి రాష్ట్ర నాయకులు జడ రాములు యాదవ్, బీఆర్ఎస్ మండల నాయకులు చిర్ర మల్లయ్య యాదవ్, సిపిఐ మండల కార్యదర్శి జిల్లా యాదగిరి స్థానిక వార్డ్ మెంబర్లు నాయకులు పాల్గొని ముగ్గుల పోటీలో గెలుపొందిన మహిళలకు చీరలను అందించారు.



ప్రజలు అప్రమత్తతో ఉ. ఈ కార్యక్రమంలో పుట్టల సందీప్ పుట్టల సైదులు, ఏబీఆర్ మాజీ అధ్యక్షులు పుట్టల అనిల్, పెదమామ వినోద్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు బొంగర్ల వినోద్, వలపట్ల రమేష్, దైద శ్రీకాంత్, కిరణ్, దైద పిచ్చయ్య మరియు ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలు మరియు స్థానికులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

**మాడుగులపల్లి, జనవరి 13ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని, ఆపద సమయంలో, ఎన్నో పేద కుటుంబాలకు, ఆర్థిక సాయం ఉపయోగ పడుతుందని, మంగళ వారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారం తో, తిప్పర్తి మాజీ జెడ్పిటీసీ పాశం రామ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటీసీ పుల్లెం ల సైదులు ల ఆధ్వర్యంలో, ఇందుగుల గ్రామానికి చెందిన, ఇందుగుల గ్రామానికి చెందిన ఆవుల త్రివేణి, మల్లెల సోమలింగమ్మ, లకు ఇందుగుల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కళ్ళు శ్రీనివాస్ రెడ్డి ల చేతుల మీదుగా ముఖ్యమంత్రి



సహాయ నిధి చెక్కులను అందచేశారు. కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మునుగోటి యాదయ్య, కళ్ళు జగన్ రెడ్డి, గుడిపాటి శ్రీనివాస్, పందిరి కొండల్, పృథ్వి, సైదులు తదితరులున్నారు.

## జీరో బిల్లు పత్రాల పంపిణి

విద్యుత్ లబ్ధిదారులకు సంక్రాంతి కానుక.. సర్పంచి రమణమ్మ ఎల్లయ్య యాదవ్

**మిర్యాలగూడ, జనవరి 13 ప్రభాతవార్త**

గృహజ్యోతి పథకం కింద రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్ పొందుతున్న వినియోగదారులకు మంగళవారం మిర్యాలగూడ మండలం కాల్వపల్లి గ్రామంలో జీరో బిల్లు పత్రాలను పంపిణి చెశారు. డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి భట్టీ విక్రమార్క సంక్రాంతి కానుకగా విడుదల చేసిన జీరో బిల్లుల పత్రాలను గ్రామ సర్పంచ్ జక్కల రమణమ్మ యల్లయ్య యాదవ్, ఉపసర్పంచ్ గోవిందుచిట్టెమ్మ లు లబ్ధిదారులకు అందజేశారు. తెలంగాణ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అందిస్తున్న ప్రోత్సాహకాలను



అర్హులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ జానీ, చింతకాయల సైదులు, మేకల రాజు, చెన్నబోయిన వీరయ్య, గుండబోయిన కిరణ్, జానీ, లైన్ మెన్ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## వాహనదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

**భువనగిరి రూరల్ జనవరి 13 ప్రభాతవార్త:**

వాహనదారులు ప్రమాదాల నివారణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్ అన్నారు. మంగళవారం రోడ్డు భద్రతా ప్రమాణాలపై అవగాహన కల్పించేందుకు పట్టణ పోలీసులు, రవాణా శాఖ సిబ్బంది సంయుక్తంగా నిర్వహించిన అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా పట్టణ కేంద్రంలోని సాయిబాబా గుడి నుండి బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్, అడిషనల్ ఎస్పీ రాహుల్ రెడ్డి లు కార్యక్రమాన్ని ప్రారంభించి బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం బస్టాండ్లో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణించే ప్రతి ఒక్కరు భద్రతా ప్రమాణాలు పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు. నిబంధనలు పాటించకుండా



వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని గతంలో ప్రమాదాలకు కి గురైన కుటుంబ సభ్యులతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్, పట్టణ, రూరల్ సబ్ ఇన్స్పెక్టర్లు, తుర్కపల్లి, యాదగిరిగుట్ట పోలీస్ సిబ్బంది, రవాణాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## పల్లెల్లో సంక్రాంతి ముగ్గుల పోటీల సందడి

**బీబీనగర్, జనవరి 13 ప్రభాతవార్త**

:గ్రామ గ్రామాన సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ముందస్తుగా సంక్రాంతి సందడి కనిపించింది. అందమైన రంగవల్లులు, అలంకరణతో లోగిల్లు కనిపించాయి. మండల కేంద్రంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ మాజీ జెడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు, సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి, కాసుల ఆంజనేయులు, వార్డు సభ్యులు నాయకులు పాల్గొన్నారు. మండలంలోని గ్రామంలో ఎర్రోళ్ల ఉపేందర్ ఆధ్వర్యంలో జరిగిన ముగ్గుల పోటీల్లో ఎస్ ఎల్ఎన్ పిడిఎస్ ప్రాపర్టీ డెవలపర్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమదాసు బాలకృష్ణ ముఖ్యఅతిథిగా



పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చింతల నాగలక్ష్మి శ్రీ లక్ష్మీ శ్రీనారాయణ, ఉప సర్పంచ్ జిలకపల్లి లక్ష్మీ శ్రీనారాయణ తదితరులు పాల్గొన్నారు. మగ్దుం పల్లి గ్రామంలో జరిగిన ముగ్గుల పోటీల్లో సర్పంచ్ నరేష్ గౌడ్ పాల్గొన్నారు. మాదారంలో జరిగిన ముగ్గుల పోటీల్లో సర్పంచ్ మందడి వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్ పంజాల శ్రీరాములు గౌడ్, బానోత్ మధు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గృహ జ్యోతి బిల్లుల ధ్రువీకరణ పత్రాల పంపిణీ

**ఆత్మకూరు ( ఎం), జనవరి 13 ప్రభాతవార్త :**

ఆత్మకూర్ గ్రామంలో గృహ జ్యోతి పథకం కింద ఉచిత కరెంట్ బిల్లులు వచ్చిన లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ గ్రామ సర్పంచ్ బిసు ధనలక్ష్మి శ్రీ చందర్ గౌడ్, లైన్‌మెన్ లోడి మధు, ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్, అసిస్టెంట్ లైన్‌మెన్ జన్నెకోడ్ మురళి, మత్స్యగిరి, మహేష్, శాంతి , లబ్ధిదారులు గట్టు రాజు, రచమళ్ళ కృష్ణ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజలు గృహ జ్యోతి పథకం ద్వారా లభిస్తున్న ఉచిత విద్యుత్ సదుపాయం పేద కుటుంబాలకు ఎంతో ఉపయుక్తంగా ఉందని తెలిపారు.



# మిర్యాలగూడ వార్త



## బహుమతులను ప్రదానం చేసిన ఎంపిడి



**మాడుగులపల్లి, జనవరి 13ప్రభాతవార్త**

సంక్రాతి పర్వదినం సందర్భంగా, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించగా, గెలుపొందిన మహిళలు ప్రనీషా, మమత, సౌజన్య, వసంత, కావేరి లకు, బహుమతులనుప్రదానం చేసిన ఎంపిడిఓ వంశీదర్. వారి వెంట డివై ఎఫ్ఐ జిల్లా నాయకులు పుల్లెం ల శ్రీకర్, రైతు సంఘం మండల కార్యదర్శి దేవి రెడ్డి మల్లా రెడ్డి, చింత కుంట్ల సైదిరెడ్డి, రవి, మధు, మహిళలు తదితరులున్నారు.

## యువత క్రీడలలో రానించాలి

**.మాడుగులపల్లి, జనవరి 13ప్రభాతవార్త**



యువత క్రీడలలో రానించాలని, క్రీడలు శారీరక దారుడ్యానికి, మానసిక ఉల్లాసానికి, దోహద పడుతాయాని సంక్రాతి సందర్భంగా మండలంలోని ఆగమోత్కూర్ గ్రామంలో క్రికెట్ పోటీలను ప్రారంభించిన అనంతరం ఎస్ ఐ క్రిష్ణయ్య మాట్లాడారు. ఈ సందర్భంగా క్రీడా పోటీల నిర్వాహకులు పతాని శ్రీను మాట్లాడుతూ, గ్రామీణ యువత చెడు మార్గం లో వెళ్లకుండా, ఆహ్లాదకర వాతావరణం లో, స్నేహ పూర్వక వాతవారణానికి క్రీడలు దోహదం చేస్తాయని అన్నారు.

## యువత క్రీడా స్ఫూర్తితో ఆటలాడి గెలవాలి

**బీబీనగర్, జనవరి 13 ప్రభాతవార్త:**



యువత క్రీడా స్ఫూర్తితో ఆటలాడి గెలవాలని సర్పంచ్ భానోత్ గోపి నాయక్ అన్నారు. సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని మండలంలోని రాముని గున్న తండా ప్రీమియర్ లీగ్ 1 క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల వల్ల స్నేహ సంబంధాలు పెరుగుతాయని, ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని ఓడిపోయిన వారు మళ్లీ గెలిచేందుకు కృషి చేయాలన్నారు. క్రమశిక్షణతో పాటు జట్టు భావన పెంపొందించాలని ఉద్దేశంతో ఈ క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ క్రీడల్లో నాలుగు గ్రామాల జట్లు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉమ్లా నాయక్, ఉపసర్పంచ్ శ్రావణి శ్రీనివాస్ నాయక్, బాలు నాయక్, మాజీ ఉపసర్పంచ్ బానోత్ బిక్షపతి, నాయక్ వార్డు సభ్యులు రవి నాయక్, పాచ్య నాయక్, జగు నాయక్, సుధాకర్ నాయక్, తుల్చ్యా నాయక్ గ్రామపంచాయతీ కార్యదర్శి విద్యా, లైన్మెన్ భుక్య నరేందర్ నాయక్ యువత తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కళాశాల ఏర్పాటు వల్ల రైతులకు మేలు

### జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 13, ప్రభాత వార్త:** హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రం సమీ పం లో నిర్మిస్తున్న వ్యవసాయ కళాశాల వల్ల రైతు లకు ఎంతో మేలు జరుగుతుంద ని సూర్యా పేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నా రు. మంగళవారం పట్టణ పరిధి లోని మగ్దూం నగర్ లో వ్యవసా య కళాశాల నిర్మించటానికి భూములిచ్చిన రైతు లందరితో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడి ధన్యవాదము లు తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ అగ్రికల్చర్ కళాశాలలో అర్హతలు మేరకు భూములు కోల్పోయిన కుటుంబ సభ్యులకి ఉద్యోగ అవకాశాలు, ఇందిరమ్మ ఇండ్లు గ్రామానికి స్మశాన వాటిక స్థలం మంజూరు చేయాలని కోరారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అగ్రికల్చర్ కళాశాల నిర్మించడం ద్వారా రైతులకు తక్కువ భూమి లో ఎక్కువ ఆదాయం వచ్చేలా ఆధునాతన వ్యవసాయం చేసేం దుకు అగ్రికల్చర్ కాలేజ్ శాస్త్ర వేత్తలు, అధికారుల ద్వారా అవ గాహన కల్పించవచ్చని తెలిపా రు. అలాగే ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని భూ ములు కోల్పోయిన వారందరికీ ప్రభుత్వం తరఫున న్యాయమైన నష్టపరిహారం చెల్లిస్తున్నామని తెలిపారు. రైతులు కోరిన ఉద్యో గ అవకాశాలు కళాశాల



అధికా రులతో మాట్లాడుతానని అలాగే ఇందిరమ్మ ఇండ్లు, స్మశాన వాటిక కు మంజూరు కోసం తప్పకుండా కృషి చేస్తానని తెలిపారు. అలాగే ఉన్న విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, కంపాక్స్ బాక్స్ లు ఇచ్చి బాగా చదువుకొ ని ఉన్నత స్థానాలకు చేరుకోవా లని ఆకాంక్షించారు. ఈ సమా వేశంలో ఆర్డీవో వి. శ్రీనివాసులు లు, డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, ప్రొబె షనరీ డిప్యూటీ కలెక్టర్లు అనూష, రవితేజ, డి టి నాగేందర్, రైతులు, పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆల్పాహారం పంపిణీ

**నేరేడుచర్ల జనవరి 13 ప్రభాతవార్త**



లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు మెలివిన్ జోన్స్ 147 జయంతి సందర్భంగా నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం సుమారు 150 మందికి ఆల్పాహారాన్ని పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ లు చల్లా ప్రభాకర్ రెడ్డి, బట్టు మధు, యడవల్లి సత్యనారాయణ రెడ్డి, అధ్యక్షులు కిత కనకయ్య మాజీ అధ్యక్షుడు జిలకర రామస్వామి ఉపాధ్యక్షులు గుండా సత్యనారాయణ క్లబ్ కోశాధికారి సరికొప్పుల నాగేశ్వరరావు క్లబ్ సభ్యులు మూలగుండ్ల వెంకటరెడ్డి బసవ కోటేశ్వరరావు ఉప్పాల లక్ష్మారెడ్డి యారవ శ్ శ్రీను పాల్గొన్నారు

## పోలింగ్ స్టేషన్‌ల జాబితా విడుదల

**నేరేడుచర్లలో 30 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు**



**నేరేడుచర్ల జనవరి 13 ప్రభాతవార్త** నేరేడుచర్ల మున్సిపాలిటీ కార్యాలయంలో మంగళవారం 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా 15 వార్డులకు సంబందించి వార్డు లవారీగా పోలింగ్ స్టేషన్ ల జాబితాను మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డివిడుదల చేశారు. ఈ జాబితాను మున్సిపల్ కార్యాలయంలో అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేసినట్లు కమిషనర్ పేర్కొన్నారు, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 4 పోలింగ్ కేంద్రాలు, విద్యానగర్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో, శ్రీ చైతన్య స్కూల్‌లో, రాజీవ్ నగర్ మండల పరిషత్ పాఠశాలలో, మార్కెట్ కమిటీ ఆవరణలోని రైతు విశ్రాంతి భవనంలో, మండల పరిషత్అభివృద్ధి కార్యాలయంలో, రామాపురం లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో, మరియానంద పాఠశాలలో, మున్సిపల్ కార్యాలయంలో, అభ్యాస పాఠశాలలో, శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం లో, ప్రగతి విద్యాలయంలో, మార్కెట్ కమిటీ కార్యాలయంలో, పినాకిల్ పాఠశాలలో 2 పోలింగ్ కేంద్రాల్లో చొప్పున ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు, ఈకార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## గరిడేపల్లిలో సీఎం కప్ ప్రచార ర్యాలీ



**గరిడేపల్లి, జనవరి 13, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గరిడేపల్లి లో మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కప్ 2026 రెండవ విడత క్రీడా పోటీలకు అధికారుల ఆధ్వర్యంలో ప్రచార ర్యాలీ నిర్వహించారు. జనవరి 17 నుంచి గ్రామపంచాయతీ స్థాయిలో పోటీలు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ పోటీలలో పాల్గొని క్రీడాకారులు ఆన్లైన్లో రిజిస్టర్ చేసుకోవాలని అధికారులు కోరారు. అనంతరం మండల, అసెంబ్లీ నియోజకవర్గ, జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని, చివరగా ఫిబ్రవరి 19 నుంచి 26 వరకు రాష్ట్ర స్థాయిలో పోటీలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. నైపుణ్యం గల క్రీడాకారులు, యువతీ యువకులు దుర్గా పాల్గొనాలని వారు కోరారు. 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల లోపు ఉన్న వారంతా తన ప్రతిభను చాటుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో తహసిల్దార్ స్రవంతి, ఎంపీడీవో సరోజ, ఎస్సై చలి కంటి నరేష్, మండల విద్యాధికారి చత్రు నాయక్, త్రిపురం అంజన్ రెడ్డి, బండా నర్సిరెడ్డి, మేకపోతుల అఖిల్, చిరంజీవి, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వర రావు, ఆర్ ఐ లు ప్రవీణ్, రాంబాబు, రెవెన్యూ కార్యాలయం అధికారులు తబ్రేజ్, జాన్ కాన్, గుండు సైదులు వివిధ శాఖల అధికారులు, ప్రతినిధులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కల్మల చెరువులో ముగ్గుల పోటీలు

**గరిడేపల్లి, జనవరి 13, ప్రభాతవార్త :**

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలంలోని కల్మలచెరువు గ్రామంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. కల్మల చెరువు గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కెనరా బ్యాంక్ కలమలచెరువు బ్రాంచ్ మేనేజర్, తరుణ్ కారు డ్రైవింగ్ స్కూల్ వారి సౌజన్యంతో స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో గ్రామ మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో 40 మంది మహిళలు పాల్గొని వివిధ రకాల రంగవల్లులను వేసి ఆకట్టుకున్నారు. దీంతోపాటు గ్రామంలోని నూతన ఉద్యోగస్తులకు సన్మానం చేసి మెమొంటో బహుకరించారు. ముగ్గుల పోటీలకు జడ్జిలుగా మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణా రెడ్డి వ్యవహరించారు. మొదట జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకుని స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బచ్చలకూరి శ్రీను, గడ్డిపల్లి కె వి కె శాస్త్రవేత్త కే సుగంధి, గ్రామ అభివృద్ధి కమిటీ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






## నేరేడుచర్లలో టార్చ్ ర్యాలీ

**నేరేడుచర్ల జనవరి 13 ప్రభాతవార్త**



సీఎం కప్ 2025 టోర్నమెంట్స్ లో భాగంగా మంగళవారం నేరేడుచర్ల లో టార్చ్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుండి ప్రధాన కూడలి వద్దకు తరచిరాలి నిర్వహించారుఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సోమ సుందర్ రెడ్డి, ఎంపీ ఓ నాగరాజు, మండల విద్యాధికారి పుట్లూరు సత్యనారాయణ రెడ్డి, మండల పరిషత్ కార్యాలయసిబ్బంది, ఉపాధ్యాయులు, యువజన సంఘాలు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమహా విష్ణువుకు వైభవంగా తులసీ అర్చనలు

**మేళ్ళచెరువు జనవరి 12 ప్రభాతవార్త:**



స్థానిక శ్రీగోదాభూనీల సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీనగర్కాలనీలో గల శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణవేంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ధనుర్మాస ఉత్సవ 28వ రోజు కార్యక్రమాలలో భాగంగా తులసీ అర్చనలు, అభిషేకములు, కుంకుమార్చనలు, హారతులు, దైవనామస్మరన భజనలు, గుడిసేవలు, తిరుప్పావై 28వ పాశురగానం, పఠనం కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుధర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమా చార్యులు, నరగిరినాథుని రాఘవాచార్యులు, నరసింహాచార్యులు, రంగభట్టరాచార్యులు, కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, మృత్యుంజయ శాస్త్రి, శివవిష్ణువరనశర్మ, శివధనుం జయశర్మ, యాతవాకిళ్ళ భానుకిరణ్‌శర్మ, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేషు, భారీసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మేళ్ళచెర్వు మండలంకు 6 మహిళా సమాఖ్య భవనాలు

**మేళ్ళచెరువు జనవరి 13 ప్రభాతవార్త:**

స్థానిక మండలస్థాయి సంఘబంధకార్యాలయములో మంగళవారం జరిగిన సమావేశములో ఎ.పి.యం. బొల్లెం పంగు సుధాకర్ మాట్లాడుతూ మండలంలోని (1) మేళ్ళచెరువు (2) రేవూరు (3) పేపలమధారం (4) మంగళికుంటతండ (5) హేమ్లాతండ (6) యర్రగట్టుతండ గ్రామలలో మహిళా సమాఖ్య భవనాలు నిర్మించేందుకు ఉపాధిహామీనిధుల నుంచి ఆరు భవనాలకు 60 లక్షల రూపాయలు మంజూరైనాయని తెలిపారు. త్వరలో నిర్మాణపనులు ప్రారంభిస్తామన్నారు. మిగతా గ్రామాలలో కూడా భవనాలు నిరించేందుకు స్థలాలకోసం ప్రయత్నంచేస్తున్నామని ప్రజా ప్రతినిధులు గ్రామాల ప్రజలు, దాతలు మహిళాసమాఖ్యభవనాలు నిర్మించే స్థలాలకు సహకరించాలని కోరారు. ఈసమావేశంలో మహిళా సమాఖ్య బాధ్యులు, సమభావన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ఎఫ్‌పీఓ సంస్థలో సభ్యత్వ నమోదు సద్వినియోగం చేసుకోవాలి

**ఆలేరు, జనవరి 13, ప్రభాతవార్త :**

రైతు ఉత్పత్తిదారుల సంస్థ (ఎఫ్‌పీఓ)లో రైతులు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంతపురి గ్రామ సర్పంచ్ పసుల సతీష్ రెడ్డి కోరారు. మంగళవారం ఆలేరు మండలం మంతపురి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎఫ్‌పీఓ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ, సభ్యత్వం కోసం రూ.2000 వాటాదనం చెల్లిస్తే, ప్రభుత్వం నుంచి అదనంగా రూ.2000 ఈక్విటీ గ్రాంట్ జమ అవుతుందని తెలిపారు. ఈ విధంగా సభ్యునిగా చేరిన రైతులు వ్యాపారాభివృద్ధితో పాటు ప్రభుత్వపరంగా అనేక ప్రయోజనాలు పొందవచ్చని వివరించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సభ్యత్వం ఉన్న ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈవో వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ దంతురి స్వామి, పెరపు రాములు, పల్లె రాములు, సంతోష్ రెడ్డి, జైపాల్ రెడ్డి, వట్టిపల్లి సిద్ధిరాజు, కుళ్ళ జహంగీర్, పెరపు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా కొనసాగుతున్న ధనుర్మాస ఉత్సవాలు

**రాజాపేట, జనవరి 13 ప్రభాతవార్త :**

రాజపేట మండలం రఘునాథపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మార్గశిర మ్మాస దశమి మంగళవారం పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుప్పావై 29వ పాశురం నీరాటోత్సవం విశిష్టత సందర్భంగా వేద పండితులు ఆలయ అర్చకులు చక్రవర్తుల శ్రీనివాసచార్యులు ఆలయంలో శ్రీ స్వామివారి మూలమూర్తికి పంచామృతాలతో వేదమంత్రోచనాలతో ప్రత్యేక అభిషేకాలు స్నాప్నన తిరుమంజన సేవ ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామివారిని నూతన వస్త్రాలతో పూలమాలలతో దివ్య మనోహరంగా శోభాయమానంగా అలంకరించి తిరుప్పావై అష్టోత్తర శతనామార్చనలు ప్రత్యేక పూజలు



ఘనంగా నిర్వహించారు అనంతరం నైవేద్య నివేదనలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు అనంతరం ఆలయ అర్చకులు శ్రీమాన్ చక్రవర్తిల శ్రీనివాస్ ఆచార్యులు మాట్లాడుతూ ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ గోదా దేవి అమ్మవారికి సారే సమర్పణలో భాగ రేపు ఉదయం 8 గంటలకు గ్రామ శివాలయం శ్రీ సీతా రామచంద్రస్వామి మండపం లో గోదా రంగనాథ స్వామి వారి ఉత్సవమూర్తులను పల్లకిలో వేంచేపు చేసి శ్రీ స్వామివారిని అమ్మవార్ల ను దివ్య మనోహరంగా అలంకరించి ప్రత్యేక పూజలు వేదమంత్రోచనాలతో ఘనంగా నిర్వహించి అనంతరం స్వామివారిని నూతన వస్త్రాలతో పూలమాలతో శోభాయ మానంగా అలంకరించి అష్టోత్తర శతనామా అర్చనలు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించి ఆలయ కమిటీ సభ్యులు భక్తుల ఆధ్వర్యంలో పల్లకిలో శివాలయం నుండి గ్రామ ప్రధాన వీధుల గుండా వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు శ్రీ స్వామివారి అమ్మ వార్ల ను, శోభయాత్ర ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఈ శోభయాత్ర లో మహిళల మంగళ హారతులతో రావాలని కోలాట భజనలలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.

## పారిశుద్ధ్య కార్మికులకు చామల ఫౌండేషన్ కానుక



**మోటకొండూర్, జనవరి 13, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో ఉన్న 15 మంది గ్రామ పంచాయతీ పారి శుద్ధ్యకార్మికులకు సంక్రాంతి పండుగ సందర్భంగా చామల ఫౌండేషన్ ఆధ్వర్యంలో చామల ఫౌండేషన్ వ్యవస్థాపకులు చామల భాను చందర్ రెడ్డి చామల ఉదయ్ చందర్ రెడ్డిలు మంగళవారం నూతన వస్త్రాలను,కానుకలు అందజేశాను .వారి సేవలను గుర్తించి ఘనంగా సన్మానిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పారిశుధ్యం కోసం నిరంతరం కృషిచేస్తున్న 15 మంది కార్మికులకు తమ వంతు సాయంగా నూతన వస్త్రాలు, కానుకలు పంపిణీ చేశామన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్, ఉప సర్పంచ్ వంగాల నికిత మహేందర్ గౌడ్, డైరెక్టర్లు సామ రాజేందర్ రెడ్డి ,చామల సురేష్ రెడ్డి, గ్రామపం చాయతీ సెక్రటరీ సంతోష్, కంప్యూటర్ ఆపరేటర్ గౌతమ్,వార్డు సభ్యులు బుగ్గ సిద్ధులు,యాకుబాబా, జూకంటి మధు, బుగ్గ నాగరాజు, నాయకు లు,మధు, కర్రె ప్రవీణ్ జై, షీలా మహేష్, గ్రామపం చాయతీ పారిశుద్ధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

**రాజాపేట, జనవరి 13, ప్రభాతవా**

మండల కేంద్రంలో ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ మంగళవారం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. జిల్లా అధ్యక్షులు భోగ చంద్రశేఖర్ , జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా హరి రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు యమల అప్పి రెడ్డి , రాజపేట మండల ఫోటోగ్రఫీ అసోసియేషన్ అధ్యక్షులు బీర్రు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి పదిరు పాండు జిల్లా ఉపాధ్యక్షులు చాట్లపల్లి సిద్ధులు జిల్లా సహాయ కార్యదర్శి బీర్రు సురేష్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది.. నూతన సంవత్సర శుభాకాంక్షలు, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ జిల్లా అధ్యక్షులు మండల ఫోటోగ్రాఫర్లు కు తెలియజేస్తూ నూతన సంవత్సరంలో జరగబోయే శుభకార్యలు ప్రోగ్రామ్స్ తీసి అభివృద్ధి చెందాలన్నారు. ఈకార్య క్రమం లో మండల ఫోటోగ్రాఫర్స్ మల్యాల భరత్ పెంట రాజు పాల్గొన్నారు

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు.

**..ఆలేరు, జనవరి 13 ప్రభాతవార్త :**



డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు హైదరాబాదులో చిలుకు స్వామి నిరోష మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోగ్యము ఆయురారోగ్యాలు ప్రజాసేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు

## భూభారతి కుంభకోణంలో ఆరుగురు డాక్యుమెంట్ రైటర్స్

**తుర్కపల్లి ,జనవరి 13 ప్రభాతవార్త**

ప్రభుత్వానికి చెల్లించాల్సిన స్టాంపు డ్యూటీ డబ్బులు భూభారతి స్కాంలో తుర్కపల్లి మండలంలో ఆరుగురు డాక్యుమెంట్ రైటర్ల పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తగ్గియోద్దీన్ తెలిపారు. వివరాల్లోకి వెళితే 52 డాక్యుమెంట్లకు గాను 14 లక్షల 79 వేల రూపాయలను ప్రభుత్వానికి స్టాంపు డ్యూటీ కట్టాల్సిన డబ్బులకు బదులు 7 వేల రూపాయలు కట్టినట్లు తెలిపారు. తహసిల్దార్ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు

## పోలింగ్ స్టేషన్ల జాబితా విడుదల

**ఆలేరు, జనవరి 13,ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నోటిఫికేషన్ మేరకు నిర్వహించనున్న 2వ సాధారణ పురపాలక ఎన్నికలకు సంబంధించి ఆలేరు పురపాలక సంఘం పరిధిలోని 12 వార్డులకు చెందిన 24 పోలింగ్ స్టేషన్ల జాబితాను విడుదల చేసినట్లు కమిషనర్ బి. శ్రీనివాస్ తెలిపారు.ఈ పోలింగ్ స్టేషన్ల జాబితాను ప్రజల అవగాహన కోసం ఆలేరు పురపాలక సంఘ కార్యాలయం, ఆలేరు తహసిల్దార్ కార్యాలయం, ఆలేరు ఎంపీడీఓ కార్యాలయంలలోని నోటీసు బోర్డులపై ప్రదర్శనకు ఉంచినట్లు పేర్కొన్నారు. పట్టణ ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి, తమకు సంబంధించిన పోలింగ్ స్టేషన్ వివరాలను పరిశీలించుకోవాలని వారు సూచించారు.ఈ కార్యక్రమం లో మేనేజర్ జగన్,వీరాస్వామి, స్వామి, యాదగిరి, పరమేష్, రవి తదితరులు పాల్గొన్నారు




## ఆర్థిక సహాయం అందజేత



**ఆలేరు, జనవరి 13, ప్రభాతవార్త:**

ఆలేరు మున్సిపాలిటీ రామ్ శివాజీ నగర్ 12వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త రేగు ఉపేందర్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన విషయం తెలుసుకున్న ఆలేరు మున్సిపల్ 12వ వార్డు కాంటెస్ట్ కౌన్సిలర్, మల్లెల ఫౌండేషన్ చైర్మన్ మల్లెల శ్రీకాంత్ ఆయనను పరామర్శించారు.ఈ సందర్భంగా బాధితుడి కుటుంబానికి రూ.5,000 నగదు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం మల్లెల శ్రీకాంత్ మాట్లాడుతూ, శ్రీ లక్ష్మి స్వామి ఆశీస్సులతో ఉపేందర్ త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## మాజీ డైరెక్టర్ వెంకట్ రామ్ రెడ్డి జన్మదిన వేడుకలు

**రాజాపేట జనవరి 13 ప్రభాతవా**

రాజాపేట మండలం రేణిగుంట గ్రామానికి చెందిన మదర్ డైరీ మాజీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్ రామ్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం



ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రేణిగుంట లోని ఆయన నివాస గృహములో పలువురు ప్రముఖులు కార్యకర్తలు అభిమానులు కలసి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. పూలమాలలు పుష్పగుచ్చము శాలువలతో సత్కరించారు రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం నర్సింలు, జర్నలిస్టులు, ప్రతినిధులు మాజీ ప్రతినిధులు జన్మదిన శుభాకాంక్షలు చెప్పిన వారిలో ఉన్నారు. పలువురు ఫోన్ ద్వారా సోషల్ మీడియా ద్వారా పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పారు.

## ఉన్నత విద్యా మండలి, వైస్ చైర్మన్ ను కలిసిన ఇంజ మహేష్

**రాజాపేట జనవరి 13 ప్రభాతవార్త :**

తెలంగాణ ఉన్నత విద్యా మండలి, వైస్ చైర్మన్, ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం ని మంగళవారం ఎం ఈ ఎఫ్, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఇంజ మహేష్ మాదిగ హైదరాబాదులోని , తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో కలిసి శాలువాతో సత్కరించి, గవర్నర్ విష్ణుదేవ్ తో.. దిగిన ఫోటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో బూడిద గిరి, తదితరులు పాల్గొన్నారు.

## భారీగా అక్రమ ఇసుక తరలింపు....

**. రాజాపేట, జనవరి 13 ప్రభాతవా**

రాజాపేట మండలం రఘునాథపురం వాగు నుండి అక్రమంగా భారీగా ఇసుక తరలిస్తున్న 14 ట్రాక్టర్లను రాజపేట పోలీసులు పట్టుకున్నారు. తహసిల్దార్ ప్రదీప్ ఆదేశాల మేరకు ఆర్ఐ నర్సింలు ట్రాక్టర్లను గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వగా ఎఎస్సై ప్రకాష్ ఆధ్వర్యంలో పోలీసు బృందం 12 ఇసుక లోడు ఉన్న ట్రాక్టర్లు రెండు ఖాళీగా ఉన్న ట్రాక్టర్లను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా యాదగిరిగుట్ట మండలం కు ఇసుక అనుమతి తీసుకొని రాజపేట మండల రెవెన్యూలో ఇసుకను తోడడం, కొందరు డ్రైవర్లకు లైసెన్సులు లేకపోవడం, కొన్ని ట్రాక్టర్లకు కాగితాలు సరిగా లేకపోవడం, ట్రాక్టర్లకు ఇంజన్ లకు నెంబర్లు లేకపోవడం నిబంధనలకు విరుద్ధంగా లక్షల రూపాయల విలువైన ఇసుక అక్రమంగా తరలుతోంది. ట్రాక్టర్ల ను సీజ్ చేసి లక్ష రూపాయల చొప్పున జరిమానా విధించి యజ మానులపై కేసులు నమోదు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# తిరుమలగిరిలో సీఎం కప్ 2026కు భారీ ర్యాలీ

## సూర్యాపేట వార్త



## తిరుమలగిరిలో సీఎం కప్ 2026కు భారీ ర్యాలీ

తిరుమలగిరి జనవరి 13 ప్రభాతవార్త.



తిరుమలగిరి మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో సీఎం కప్ క్రీడల విజయోత్సవరాలిని తిరుమలగిరి ఎక్స్ రోడ్ నుండి పాత గ్రామం వరకు ర్యాలీ నిర్వహించారు క్రీడా సంఘాలు సమన్వయంతోనే సీఎం కప్ విజయం సాధ్యమని తిరుమలగిరి మండల ఎంపీడీవో లాజర్ అన్నారు.గ్రామీణ స్థాయి నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికి తీసేందుకు సీఎం కప్ దోహదపడుతుందని లాజర్ పేర్కొన్నారు. సీఎం కప్2026 ప్రచారంలో



భాగంగా తిరుమలగిరిలో క్రీడాజ్యోతి వెలిగించి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి తాసిల్దార్ హరిప్రసాద్ ఎస్ఐ వెంకటరెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు వై నరేష్ పిఎసిఎస్ మాజీ చైర్మన్ పాలవు చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహ అధ్యక్షులు జుమ్మిలాల్ మండల విద్యాధికారి ఐ శాంతయ్య తొండ సర్పంచ్ భాష మల్ల స్వాతి భాస్కర్ మార్కెట్ డైరెక్టర్ రాపాక సోమేష్ కందుకూరి లక్ష్మయ్య తొండ మాజీ సర్పంచ్ శాతవాహనరావు మాజీ ఎంపిటీసీ రామాంజనేయులు అధికారులు, తిరుమణి యాదగిరి దుప్పెల్లి అబ్బాస్ ప్రజాప్రతినిధులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని మద్దతు తెలిపారు.

## పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించిన సర్పంచ్

నూతనకల్.. జనవరి 13 ప్రభాతవార్త

..మండల పరిధిలోని యడవల్లి గ్రామ సర్పంచ్ జటంగి సరిత కృష్ణ, ఉప సర్పంచ్ భూలక్ష్మి వెంకన్న లు గ్రామంలో ప్రజలకు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించేందుకు స్వయంగా గ్రామ పారిశుద్ధ్య కార్మికులతో పారిశుద్ధ్య కార్యక్రమాలలో పాల్గొని చీపురు పట్టి రోడ్లను శుభ్రం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటిని శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ఇంటి పరిసర ప్రాంతాలలో కూడా శుభ్రంగా ఉండే



విధంగా జాగ్రత్తలు వహించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 'అరైవ్ - అలైవ్ 2026' ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం

జాజిరెడ్డిగూడెం, జనవరి 13 (ప్రభాత వార్త):

అర్వపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా"అరైవ్ - అలైవ్ 2026" కార్యక్రమాన్ని గ్రామ సంబంధ కమిటీ, రోడ్ సేఫ్టీ కమిటీ సభ్యుల భాగస్వామ్యంతో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్వపల్లి గ్రామ సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్, ఎమ్మార్వో శ్రీకాంత్, ఎంపీడీవో ఝాన్సీ, ఎస్ఐ ఈట సైదులు, విద్యాధికారి బాలు నాయక్, మెడికల్ ఆఫీసర్ భూక్యా నాయక్, జాజిరెడ్డిగూడెం సర్పంచ్ బింగి కృష్ణమూర్తి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల రమేష్, జడ్పీహెచ్ఎస్ ప్రిన్సిపాల్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం జనవరి 13 నుంచి జనవరి 24



వరకు పదిరోజుల పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించడం, ప్రమాదాల వల్ల మరణాలు సంభవించకుండా చూడడం, ప్రజల సహకారంతో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలు, మీడియా, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, న్యాయ వ్యవస్థ ప్రతినిధులు భాగస్వాములై రోడ్డు నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని పిలుపునిచ్చారు.

## ఇచ్చిన మాట ప్రకారం గ్రామస్తుల దాహార్తిని తీర్చిన సర్పంచ్



నూతనకల్.. జనవరి 13 ప్రభాతవార్త .

.మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామ సర్పంచ్ గాడుదుల లింగరాజు యాదవ్,గ్రామ పాలకమండలి ఆధ్వర్యంలో నూతనంగా నాలుగు బోర్లను వేయించడంతో పాటు గ్రామంలోని రెండు ఓవర్ హెడ్ ట్యాంకులకు పైపులైన్లను ఏర్పాటు చేసి గ్రామస్తుల దాహార్తిని తీర్చారు. గత కొన్ని నెలల నుండి గల మంచినీటి కష్టాలను తొలగించి సంక్రాంతి పండుగ జరుపుకుంటున్న శుభ తరుణంలో ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంచినీటి సౌకర్యాన్ని అందించిన సర్పంచ్,పాలక మండలి సభ్యులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## గ్రామీణ క్రీడాకారుల ప్రోత్సాహానికే సీఎం కప్



మోతె, జనవరి 14 ప్రభాతవార్త .

స్థాయిలో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో జనవరి 17 నుండి రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడలను నిర్వహిస్తోందని ఎంపీడీఓ అంజనేయులు తెలిపారు. మంగళవారం మోతె మండల కేంద్రంలో సీఎం కప్ క్రీడలపై అవగాహన కల్పించేందుకు టార్చ్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని యువతలో క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు సీఎం కప్ ఎంతో దోహదపడుతుందన్నారు. ప్రతి గ్రామం నుంచి క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు , వ్యాయామ ఉపాధ్యాయులు, మండల స్థాయి అధికారులు, క్రీడాకారులు, యువకులు, పాల్గొన్నారు.

## మార్కెట్కు మూడు రోజులు సెలవు.

తిరుమలగిరి జనవరి 13 ప్రభాతవార్త

సమస్త రైతు సోదరులకు వ్యాపారస్తులకు గుమస్తాలకు దడువాయిలకు మరియు కార్మికులకు తెలియజేయు తేదీ14న బుధవారము భోగి తేదీ15నగురువారం సంక్రాంతి మరియు తేదీ16న శుక్రవారం కనుమ పండుగల సందర్భంగా మూడు రోజులు వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు సెలవులు ప్రకటించామని కార్యదర్శి సురేష్ తెలిపారు. కావున మార్కెట్ యార్డ్ గేటు తీయబడదు. ఈ సెలవుల రోజులలో రైతు సోదరులు మార్కెట్ యార్డుకు ఎలాంటి సరుకులు తీసుకురాకుండా చూసుకునే బాధ్యత ప్రతి యొక్క కమిషన్ దారుని పైన ఉంటుందని ఆయన తెలిపారు ఒకవేళ సరుకులు తెచ్చినచో అ రైతుకు మరియు సరుకులకు ఆ యొక్క కమిషన్ దారుడే బాధ్యత వహించవలసి ఉంటుంది. కావున ఈ విషయాన్ని గమనించాలని ఆయనకు తెలిపారు తిరిగి తేదీ17న శనివారము ఉదయం 5.00 గంటల నుండి 11.00 గంటల వరకు గేట్ తీసి ఉంటుంది కావున రైతు సోదరులు కార్మికులు కమిషన్ ఖరీదారులు గమనించగలరని ఆయన సూచించారు.

## ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు.

మెడలో బంగారం దొంగతనాలు పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలి.

వెంకటేశ్వర్ రెడ్డి ఎస్ఐ

తిరుమలగిరి. తిరుమలగిరి జనవరి 13 ప్రభాతవార్త

సంక్రాంతి పండగ సందర్భంగా పోలీస్ తరపున ఎస్సై వెంకట్ రెడ్డి తిరుమలగిరి మండల ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు, ఉత్సవాలు అందరూ కలిసిమెలిసి నిర్వహించుకోవాలని ఎవరు కూడా గొడవలు పెట్టుకోవద్దని కోరారు. కుటుంబసభ్యులతో కలిసి వైభవంగా మూడు రోజులపాటు బోగి, సంక్రాంతి, కనుమ పండుగను సంప్రదాయ పద్ధతిలో జరుపుకోవాలి అని కోరారు.పందాల నిర్వహణపై పూర్తి నిషేదమని దీనిపై పోలీసు నిఘా



ఉన్నది అన్నారు. కోడి పందాలు జూదం నిర్వహించిన ఆడిన అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సంప్రదాయ పద్ధతిలో క్రీడా పోటీల నిర్వహణ ముగ్గుల పోటీల నిర్వహణ సమయంలో యువత ఆదర్శంగా ఉండాలి ఎవరు గొడవలు పెట్టుకోకూడదు అని అన్నారు. అపరిచితులు ఎవరైనా అడ్రస్ అడుగుతూ మెడలో బంగారు ఆభరణాలు దొంగతనాలు చేసే అవకాశం ఉంది ఇలాంటి వారి పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలి, బయట ముగ్గులు వేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలి సూచించారు.

## గృహజ్యోతి పథక లబ్ధిదారులకు ఇంటింటా గ్రీటింగ్ కార్డుల పంపిణీ

జాజిరెడ్డిగూడెం, జనవరి 13 (ప్రభాత వార్త):



కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న గృహజ్యోతి పథకం ప్రారంభించి రెండేళ్లు పూర్తైన సందర్భంగా, సంక్రాంతి పండుగ సంబురాల్లో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి గృహజ్యోతి గ్రీటింగ్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, అర్హత కలిగి ఉండి ఇప్పటివరకు పథకం అందని వారు మరోసారి దరఖాస్తు చేసుకోవాలని సూచిస్తూ, దరఖాస్తుకు అవసరమైన వివరాలను లబ్ధిదారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జేఏఓ బ్రహ్మాచారి, లైన్‌మన్ వెంకట్ రెడ్డి, బిల్ కలెక్టర్ మల్లికార్జున్ పాల్గొన్నారు

## గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

**సంస్థాన్ నారాయణపురం జనవరి 13 ప్రభాతవా**

సంస్థ నారాయణపురం మండలం జనగాం గ్రామంలో రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఏర్పాటు చేసిన కాళోజి గ్రంథాలయం వారోత్సవాల్లో భాగంగా రెండో రోజు గ్రామ పురవీధుల గుండా పుస్తకాలను, ఊరేగింపు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రవి మాట్లాడుతూ జనగాం గ్రామ రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయులు సహకారంతో ఏర్పాటు చేసిన గ్రంథాలయం యువతీ,యువకులకు, నిరుద్యోగులకు విజ్ఞానాన్ని పెంపొందించేందుకు ఎంతో దోహదపడుతుందన్నారు ప్రతి ఒక్కరు రోజు ఒక గంట లైబ్రరీకి వెళ్లి పుస్తకాన్ని పఠించాలని జీవితంలో పుస్తకం కూడా ఒక స్నేహితునిగా దోహదపడుతుందని అన్నారు.పుస్తకాలలో సాహిత్యము మహానుభావుల జీవిత చరిత్రలు మొదలైన ఎన్నో విషయాలు మన తరానికి



అందుతున్నాయని ఈ లైబ్రరీని ఉపాధ్యాయుడు నాగభూషణం ఏర్పాటు చేయడం ఈ గ్రామ యువతీ యువకులకు చేసుకున్న అదృష్టం అన్నారు ప్రతి ఒక్కరూ గ్రంధాలను వెళ్లిన సమాచారాలను తెలుసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజు, స్వామి,రవితేజ,రజిత, సింధు, నికిత వసంత తదితరులు ఉన్నారు




## చేనేత రుణమాఫీ చేయాలి

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 13 ప్రభాతవార్తచేనేత**

రుణమాఫీ చేయాలని నినదిస్తూ రెండు రోజులుగా పుట్టపాక గ్రామంలో చేనేత కార్మికులు ఆమరణ నిరాహార దీక్షకు దిగారు. చేనేత రుణమాఫీ చేసేంతవరకు దీక్షను విరమించలేదు భీష్మించి కూర్చున్నారు వర్గాల వెంకటేశం గూడలి బాలరాజు ఇద్దరు చేనేత కార్మికులు సోమవారం ఉదయం నుంచి గారు మంగళవారం పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లకార్డు రాజకుమార్ దీక్షలో పాల్గొని మద్దతు తెలిపారు. ప్రభుత్వం చేనేత కార్మికుల రుణమాఫీ చేయాలని ప్రధాన డిమాండ్ నేతనకు నేరుగా చేనేత భరోసాని కల్పిస్తూ చేనేతల ఖాతాలో నిధులను జమ చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్మికులందరికీ జియో కేర్ నెంబర్ ఇచ్చి ఇచ్చి కార్మిక సహకార



సంఘాలకు క్యాష్ క్రెడిట్ మాఫీ చేయాలి అన్నారు. గతంలో చేనేత జోలి శాఖ సెక్రెటరీ శైలజ రామయ్య ఇచ్చిన హామీ ఇచ్చిన హామీ చేనేత జోలి శాఖ ఏడి శ్రీనివాస్ దీక్ష శిబిరానికి హాజరై రుణమాఫీ అంశంపై ప్రక్రియ మొదలైందని దీక్ష ఎరమించాలని ఆయన కోరారు.

## గృహజ్యోతిని సద్వినియోగం చేసుకోవాలి

**తిరుమలగిరి జనవరి 13 ప్రభాతవార్త.**



తిరుమలగిరి మండలంలోని ప్రజలు అందరూ గృహజ్యోతిని సద్వినియోగం చేసుకోవాలని తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్ అన్నారు మంగళవారం నాడు తిరుమలగిరి మండల కేంద్రంలోని గృహజ్యోతికి సంబంధించిన పేపర్లను ప్రతి వినియోగదారునికి అందే విధంగా ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ వారు చేస్తున్న కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రతి ఒక్కటి అమలు చేసిందన్నారు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు మహిళలకు ఉచిత బస్ సౌకర్యం పేదవాడికి సన్న బియ్యం అర్హులైన వారికి రేషన్ కార్డు ఇల్లు లేని అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు రేషన్ కార్డు కలిగి ఉండి అర్హులైన వారు గృహజ్యోతి 200 యూనిట్ల ఉచిత కరెంటుకు మరల అప్లై చేసుకోవచ్చునని ఆయన అన్నారు ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిసిటీ ఏడి శ్రీనివాస్ ఏ ఈ గిరిబాబు మార్కెట్ డైరెక్టర్ సోమేశ్ తొండ మాజీ సర్పంచ్ శాతవాహనరావు మాజీ ఎంపీటీసీ రామాంజనేయులు కందుకూరి లక్ష్మయ్య దుప్పెల్లి అబ్బాస్ లైన్ ఇన్స్పెక్టర్. ఇస్తారి కాంట్రాక్టర్ రమేష్ లైన్మెన్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిషేధించిన లిస్టు నుండి తొలగించండి



**మోత్కూర్ జనవరి 13 ప్రభాతవార్త**

మోత్కూర్ మున్సిపాలిటీ 650 గృహాల సముదాయాన్ని ప్రభుత్వ నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో వాటిని తొలగించాలని మోత్కూర్ తహసిల్దార్ కార్యాలయం ముందు బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని కొండాపురం, జామ చెట్ల బావి, ఆరెగూడెం, ఇందిరానగర్, గాంధీనగర్, డ్రైవర్స్ కాలనీలోని గతంలో ప్రభుత్వం మంజూరు చేసిన గృహాలను, మరియు ఇతర ప్రైవేట్ వెంచర్లలో నిర్మించిన గృహాలను కొనుగోలు చేయకుండా రిజిస్ట్రేషన్ లను నిలిపివేయడానికి నిరసిస్తూ బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ధర్నాను ఉద్దేశించి పలువురు వక్తలు మాట్లాడుతూ 40 సంవత్సరాల క్రితం ప్రభుత్వం నిర్మించిన ఇండ్లను కొనుగోలు చేయకూడదని బ్లాక్ లిస్టులో పెట్టడం పేదవారిని మోసం చేయడమే అన్నారు. ఇప్పటివరకు చాలామంది అవసరాలు నిమిత్తం బ్యాంకులో రుణాలు, మరియు ఇతర ప్రైవేట్ వ్యక్తులకు కూడా గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన సడలింపులతో అమ్ముకోవడం కొనుక్కోవడం లావాదేలు జరిగేవి కానీ ప్రభుత్వ నిషేధాజ్ఞలు విధించడం పేద ప్రజల పొట్టగొట్టడమేనని విమర్శించారు. బ్లాక్ లిస్టులో పెట్టిన ఇండ్లను వెంటనే తొలగించాలని బి ఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. తొలగించ నీడల బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహిస్తామని హెచ్చరించారు అనంతరం స్థానిక తహసిల్దార్ కు వినతిపత్రం అందజేసి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. మున్సిపాలిటీకి చెందిన పలు గ్రామాలకు చెందిన బాధితులు ధర్నాలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపాలిటీ అధ్యక్షుడు జంగ శ్రీను మండల పార్టీ అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు చిప్పలపల్లి మహేంద్ర నాథ్, మరి అనిల్ కుమార్, దాసరి తిరుమలేశు గజ్జి మల్లేశం బ యని పిచ్చయ్య పురుగుల మల్లయ్య మంచి గోవర్ధన్ మొరిగాల శీను చుక్క వెంకన్న చేతరాశి వెంకన్న అన్నం దాసు విద్యాసాగర్ కోక బిక్షం గుంటి దేవా దాసరి నరేష్ భాష బోయిన బిక్షం మొరిగాల రాజు అన్నదాస్ మచ్చ గిరి బండెల శీను తదితరులు పాల్గొన్నారు.

## భోగి, మకర సంక్రాంతి శుభాకాంక్షలు

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**



: భోగి, మకర సంక్రాంతి పర్వదినాల సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు జిల్లా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. భోగభాగ్యాలతో, సిరిసంపదలతో జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆనందంగా జీవించాలని ఆయన ఆకాంక్షి ంచారు.ఈ భోగి, సంక్రాంతి పండుగలు జిల్లా ప్రజల జీవితాల్లో నూతన కాంతులు నింపాలని, ఆనందోత్సాహాలతో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి పండుగను ఘనంగా జరుపుకోవాలని కలెక్టర్ కోరారు.ఈ సందర్భంగా జిల్లా ప్రజలతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది అందరికీ భోగి, మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీ

**మోత్కూర్ జనవరి 13 ప్రభాతవార్త**

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక ప్రజాభారతి సాహితీ సంస్థ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మోత్కూరు మండల శాఖ సంయుక్త నిర్వహణలో మంగళవారం మండల కేంద్రంలోని మినీ స్టేడియం గ్రౌండ్ లో నిర్వహించిన ముగ్గుల పోటీలు ఘనంగా ముగిశాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ డాక్టర్ జి లక్ష్మీ ్మ నర్సింహారెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి సంస్కృతి సంప్రదాయాల కలబోత అని అన్నారు. మహిళలు ఎంతో ఉత్సాహంగా ముగ్గుల పోటీల్లో పాల్గొని తమ సృజనాత్మకతను ఆవిష్కరించారని ప్రశంసించారు. తమ ముగ్గుల్లో దేశభక్తి రైతు గొప్పదనం నైతిక విలువలు పెంపొందించే రకరకాల ముగ్గులతో తమ భావాలను అద్భుతంగా వెల్లడించారని అన్నారు. మార్కెట్ కమిటీ చైర్పర్సన్ నూనెముంతల విమలావెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో



ముందంజలో ఉండాలని సామాజిక చైతన్యం కలిగి ఉండాలని అన్నారు. ప్రజా భారతి అధ్యక్షులు బోళ్ళ హనుమంతు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బయ్యాని వెంకటేశ్వర్లు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మోత్కూరు మండల శాఖ అధ్యక్షుడు ఓ సత్యానాథ్ స్థానిక సీఐ వెంకటేశ్వర్లు గుండెగోని రామచంద్రు అవిలిమల్లు ప్రజాభారతి సభ్యులు దేవినేని అరవిందరాయుడు గుమిడెల్లి వెంకన్న గాద వెంకటేశ్వర్లు వారాల యాదగిరి ఇ.రాంప్రసాద్ మర్రి జయశ్రీ టీ ఉప్పలయ్య దర్శనం వెంకన్న బయ్యాని రాజు మోత్కూరు సుజాత అన్నెపు పద్మ మాజీ ఎంపీటీసీ సభ్యులు కోల ప్రమీల ముద్దం జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## తాజ్ పూర్ లో ఘనంగా ముగ్గుల పోటీ విజేతలకు నగదు బహుమతులు అందజేసిన సర్పంచ్

**భువనగిరి రూరల్ జనవరి 13 ప్రభాతవార్త**

:భువనగిరి మండల పరిధిలోని తాజ్ పూర్ గ్రామంలో మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు.పోటీలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం విజేతలుగా నిలిచిన మహిళలకు గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ చేతుల మీదుగా మొదటి బహుమతి 2వేల ఐదు వందలు రూపాయలు , ద్వితీయ బహుమతి పదిహేను వందలు తృతీయ బహుమతి ఒక వెయ్యి రూపాయల నగదు బహుమతులు అందజేశారు . ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి మహిళలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు .ఈ సందర్భంగా సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ మాట్లాడుతూ తాజ్ పూర్ గ్రామ ప్రజలకు ,మహిళా సోదరీమణులకు, గ్రామ ప్రజలకు,సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.



## శ్రీసీతారాములకు ఘనంగా పాలాభిషేకములు

**మేళ్ళచెరువు జనవరి 13 ప్రభాతవార్త:**

స్థానిక శ్రీగోదాభూనీల సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీనగర్కాలనీలో గల శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణవేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం ధనుర్మాస ఉత్స వ 29వ రోజు కార్యక్రమాలలో భాగంగా శ్రీసీతారాములకు పాలాభిషేకములు, కుంకుమార్చనలు, హారతులు, దైవనామస్మరన భజనలు, గుడిసేవలు, తిరుప్పావై 29వ పాశురగానం, పఠనం కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్య క్రమాలలో సుధర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నరగిరినాధుని రాఘవాచార్యులు, నరసింహాచార్యులు, రంగభట్టరాచార్యులు, కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, మృత్యుంజయశాస్త్రి, శివవిష్ణువర్ధనశర్మ, శివధనంజయశర్మ, యాతవాకిళ్ళ భానుకిరణ్శర్మ, నల్లాన్చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవా చార్యులు, భట్టర్ శేషు, భారీసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## జాతీయ కబడ్డీ పోటీలలో మేళ్ళచెర్వు విద్యార్థి ప్రతిభ

**మేళ్ళచెరువు జనవరి 13 ప్రభాతవార్త:**

స్థానిక గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థి భగవాన్ ఈనెల 6వ తేదీ నుంచి 9వ తేదీ వరకు చత్తీస్ ఘడ్ రాష్ట్రం, బిలాస్పూర్లో జరిగిన జాతీయస్థాయి అండర్14 కబడ్డీ పోటీలలో తెలంగాణా రాష్ట్ర జట్టు తరపున పాల్గొని మంచి ప్రతిభ కనపరిచినందుకు మంగళవారం మండల విద్యాధికారి కాకుమాను వెంకటరెడ్డి అభినందించారు. పాఠశాలలో భగవాన్ను సత్కరించారు. ఈ కార్యక్రమములో ప్రిన్సిపల్ మధుకర్, శేఖర్ బాబు, కోటేశ్వరరావుతో పాటు విద్యార్థులు పాల్గొని భగవాన్ని అభినందించారు.

## రైతులకు 50శాతం రాయితీలపై వ్యవసాయపరికరములు

**మేళ్ళచెరువు జనవరి 13 ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన మేళ్ళచెర్వులో మంగళవారం జరిగిన సమావేశంలో మండల వ్యవసాయ అధికారి జాకోతు పద్మ మాట్లాడుతూ రైతులకు సంక్రాంతికానుకగా వ్యవసాయ యాంత్రీకరణ పథకములో భాగంగా 50శాతం రాయితీలపై సాగు యంత్రాలు, వ్యవసాయపరికరములు, సరఫరా చేస్తున్నామని రైతులు వెంటనే ధరఖాస్తులు ఇవ్వాలని కోరారు. బ్యాటరీ జమ్యానవల్ పంపులు, 156 పవర్ నాప్సెక్ స్ప్రేయర్ అండ్ పవర్ ఆపరేటేడ్ స్ప్రేయర్లు 24, రోటిపేటర్లు 7, సీడ్కమ్ ఫర్టిలైజర్ డ్రిల్స్ 2, కల్టివేటర్లు ఇతరపరికరములు 11, గట్టువేసే మిషన్ 1, పవర్ నీడర్ 1, బ్రష్కట్టర్లు2, పవర్ టిల్లర్ 1, స్టాబేలర్ 1 మండలానికి వ్యవసాయ పరికరములు మంజూరైయ్యా యని రైతులు సద్వినియోగము చేసుకోవాలని కోరారు. ఇంకా వివరాలకోసం మండల వ్యవసాయ అధికారి సెల్ నెం.8977755707 తో మాట్లాడి తెలుసుకోవచ్చని వివరించారు. ఈ సమావేశంలో వ్యవసాయాశాఖా సిబ్బంది. రైతులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ టీచర్లకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వకపోతే మున్సిపల్ ఎన్నికల్లో నిలిచి నిరసన తెలుపుతాం

### టీపీటీఏ రాష్ట్ర అధ్యక్షులు గొట్టె నాగరాజు యాదవ్



**హుజూర్ నగర్ టౌన్, జనవరి 13, ప్రభాతవార్త :** హుజూర్ నగర్ పట్టణంలో తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ సమావేశం వ ం ం గ ళ వా ం ం నిర్వహించారు. రఈ సమావేశంలో రామస్వామి గుట్ట వద్ద నిర్మించిన 2160 సింగిల్ బెడ్ రూమ్ ఇళ్లను నిరు పేద ప్రైవేట్ టీచర్లకు మంజూరు చేయాలని, లేనిపక్షంలో రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పోటీలో నిలబడి తమ సత్తా చాటుతా మని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ ( టిపిటిఏ ) రాష్ట్ర అధ్యక్షులు గొట్టె నాగరాజు యా దవ్ ప్రభుత్వాన్ని కోరారు. పట్టణంలోని నిరుపేద ప్రైవేట్ టీచర్లు తమ నివాస గృహాల సమస్యను వారి దృష్టికి తీసుకురాగా నియోజకవర్గ అధ్యక్షులు శ్రీనివాస చారి, జిల్లా ప్రచార కార్యదర్శి కవిత, సహాయ కార్యదర్శి విజయ్ కుమార్ లతో కలిసి మాట్లాడారు విద్యావ్యవ స్థకు వెన్నెముకగా ఉన్న ప్రైవేట్ టీచర్లు నేడు సొంత ఇండ్లు లేక ఇంటి అద్దెలు చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ టీచర్ల న్యాయమైన కోర్కెలను మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి అధి కారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ విషయం లో వెంటనే ప్రభుత్వం స్పందించి అర్హులైన ప్రైవేట్ టీచర్లకు ఇళ్ల కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ టీచర్లు రాధిక, కోటేశ్వరి,సైదులు, తుల సి, వెంకటేశ్వ ర్లు, షబానా, ఉమ రేణుక, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వెలిదండలో గృహజ్యోతి పత్రాల పంపిణీ

**గరిడేపల్లి, జనవరి 13, ప్రభాతవార్త :**



గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు గృహజ్యోతి పత్రాలను గ్రామ సర్పంచ్ చనగాని సాంబయ్య మంగళవారం పంపిణీ చేశారు. ప్రభుత్వం అర్హులైన వారందరికీ గృహ జ్యోతి పథకం కింద కరెంటు గంగా సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. పేద మధ్యతరగతి కుటుంబా లపై విద్యుత్ భారం పడకుండా ఉండేందుకు ప్రభుత్వం గృహ జ్యోతి పథకం ద్వారా ఉచిత కరెంట్ అందిస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబా నికి ఈ పథకం ప్రయోజనం ఉండేవిధంగా గ్రామపంచాయతీ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ సాంబయ్య తెలిపారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో వాహనాలు నడపడం ప్రమాదం

**పాలకవీడు జనవరి,13, ప్రభాతవార్త**



రోడ్డు ప్రమాదాల నివారణ ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడం లక్ష్యంగా ఏర్పాటు చేసిన అరైవ్ ఏలైవ్ కార్యక్రమాన్ని పాలక వీడు మండల కేంద్రంలో ఎస్సై కోటేష్, స్థానిక అధికారులు ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీని ద్వారా రోడ్డు భద్రత పట్ల ప్రజలకు విస్తృతంగా, అవగాహన కల్పిస్తామని తద్వారా రోడ్డు ప్రమాదాలను నివారిస్తామని ఎస్సై కొటేషన్ తెలిపారు. వాహనదారులు ప్రయాణ సమయంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని డిఫెన్స్ గా డ్రైవింగ్ చేయాలని సూచించారు.ముందు జాగ్రత్తలు తీసుకోవడం వల్ల రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు. ప్రయాణ సమయంలో వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని సీటు బెల్ట్ పెట్టుకోవాలని, మద్యం మత్తులో వాహనాలు నడపడం ప్రమాదం అన్నారు, వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు అప్రమత్తంగా ఉండాలని తప్పుడు మార్గంలో వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణం కావద్దని సూచించారు.ప్రమాదాల నివారణ కోసం గ్రామస్థాయి రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమం నందు స్థానిక ఎమ్మార్వో కమలాకర్, ఎంపీడీవో లక్ష్మీ, సర్పంచ్ గ్రామ పెద్దలు వార్డు సభ్యులు, యువత పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ముగ్గుల పోటీలలో అలరించిన రంగవల్లులు

**నేరేడుచర్ల జనవరి13 ప్రభాత వార్త** సంక్రాంతి పండుగ సందర్భంగా నేరేడుచర్లలో బుధవారంవాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించినముగ్గుల పోటీలలో రంగవల్లులు అలరించాయి, 60 మంది మహిళలు వేశారు , న్యాయ నిర్ణేతలుగా కట్ట మాధవి జగిని నర్స కుమారి మురారిశెట్టి శ్రీదేవి వ్యవహరించారు,మొదటి బహుమతి గుంటూరు వాసవి రెండవ బహుమతి పాశం నందిని మూడో బహుమతి జగని శ్రీలత నాలుగవబహుమతి మా శెట్టి నర్మద ఆరు కన్సలేషన్ బహుమతులతో పాటు పాల్గొన్న ప్రతి మహిళకు బహుమతిలుఅందజేశారు, ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు నీల రామ్మూర్తి, ప్రధాన కార్యదర్శి చెరుకు రాము, కోశాధికారి చారు గుండ్ల వెంకటేశ్వర్లు, రాచకొండ శ్రీనివాసరావు కందిబండ శ్రీనివాసరావు కొత్త లక్ష్మణ్ పోతుగంటి సత్యనారాయణ పోలిశెట్టి వెంకటేశ్వర్లు ఉప్పల పుల్లయ్య జోలురి అశోక్ గోపాలకృష్ణ గజ్జల కోటేశ్వరరావు వెంపటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు



## యువతను క్రీడల వైపు ప్రోత్సహించేందుకే సీఎం కప్..

**హుజూర్ నగర్ రూరల్ ,జనవరి 13 ,ప్రభాతవార్త:**




యువతను క్రీడల వైపు ప్రోత్సహించేందుకే సీఎం కప్ అని ఎంపీడీవో సుమంత్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యా లయం నుండి తాహసిల్దార్ కార్యాలయం వరకు సీఎం కప్ సంబంధించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక వికాసానికి ఎంతగానో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మోహన్ బాబు, ఎంపీఓ లావణ్య సూపర్డెంట్ జోగు శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, పాఠశాలల పిఈటి లు, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మట్టపల్లి లక్ష్మీనరసింహుని దర్శించుకోనున్న రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

**మఠంపల్లి. జనవరి 13 ప్రభాతవార్త.**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామిని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ త్వరలో దర్శించుకోనున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్ తెలిపారు. మంగళవారం కలెక్టర్ మట్టపల్లి కి చేరుకొని స్వామివారిని దర్శించుకుని అనంతరం వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగ కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో రాష్ట్ర గవర్నర్ మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి దర్శనార్థం మట్టపల్లి పుణ్యక్షేత్రానికి రానున్నందున గవర్నర్ పర్యటనకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులు ఆదేశించారు. మట్టపల్లి గ్రామపంచాయతీ పరిధిలో రోడ్లు, కాలువలు, నది పరివాహక ప్రాంతం పరిశుభ్రంగా ఉంచాలని ప్లాస్టిక్ వ్యర్థాలన తొలగించాలని రోడ్లపై ఎక్కడ గుంతలు లేకుండా వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని అవసరం ఉన్నచోట అప్రోచ్ రోడ్డు నిర్మించాలని తాగునీటి వసతి ఏర్పాటు చేయాలని అగ్నిమాపక సిబ్బంది అందుబాటులో ఉండాలని విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని ప్రత్యేక వైద్యులు అందుబాటులో ఉండటమే కాకుండా అత్యవసర మందులు అంబులెన్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు పోలీస్ శాఖ వారు హెలిప్యాడ్, పార్కింగ్, ట్రాఫిక్, బందోబస్తు చూసుకోవాలని ఆదేశించారు కలెక్టర్ వెంట ఆర్డిఓ శ్రీనివాసులు డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి ప్రొఫెషనరీ డిప్యూటీ కలెక్టర్లు అనూష, రవితేజ, సర్పంచ్ రామిశెట్టి విజయశాంతి అప్పారావు ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరి మట్టపల్లి రావ్ విజయ్ కుమార్ ఆలయ ఈవో జ్యోతి జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## 4వ వార్డులో సంక్రాంతి పండుగ ముగ్గులు, పతంగుల పోటీలు

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 13,ప్రభాత వార్త:**

హుజూర్ నగర్ పట్టణంలో ని 4 వ వార్డులో సంక్రాంతి పండుగ సందర్భంగా దేవి నవ రాత్రుల కమిటీ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల, పిండి వంటలు, చిన్నపిల్లలకు పతంగుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల, పిండి వంటల పోటీలలో పాల్గొన్న వారికీ మొదటి ద్వితీయ తృతీయ బహుమతులతో పాటు రెండు పోటీలలో పాల్గొన్న వారి అందరికీ కన్సోలేషన్ బహుమతి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమా నికి గుండా శ్రీనివాస్. ఏలూరు రాంబాబు పెద్దారపు శంకర్ ఎలక్ట్రికల్ నరసింహ. దొంతిరెడ్డి పద్మ లు ఆర్థికంగా బహుమతు లకు సహకరించారు. న్యాయ నిర్నేతలుగా మాకం సుజాత, బొడ్డు పద్మావతి, నూక పంగు ఝాన్సీ, సుజాతలు వ్యవ హరించారు.ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ ఒరుగంటి నాగేశ్వరరావు, ఆంజనేయ స్వామి గుడి చైర్మన్ పొలిశెట్టి వెంకటేశ్వ ర్లు , పద్మశాలి కళ్యాణ మండపం చైర్మన్ బొడ్డు గోవిందరావు, జుట్టుకొండ సత్యనారాయణ, పులిచిం తల ప్రభాకర్ రెడ్డి, పెండేల నానీ, మంచి కంటి సత్య నారాయణ, జుట్టుకొండ నాగలక్ష్మి,ఒరుగంటి రాజ్యలక్ష్మి, పద్మ, లక్ష్మి సరళ,వాణి, భవాని కవిత, గౌతమి, రమ రజిత కవిత, లక్ష్మి, ఝాన్సీ షహబాని ని,సుజాత, శోభ, శాలిని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# డిఫెన్సివ్ డ్రైవింగ్ తోనే రోడ్డు ప్రమాదాలకు చెక్

**.సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్.**

.సూర్యాపేట, జనవరి13, (ప్రభాతవార్త):రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలను భాగస్వామ్యం చేయడం తద్వారా రోడ్డు ప్రమాద రహిత సమాజాన్ని నిర్మించడం రోడ్డు నియమ నిబంధన పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడం లక్ష్యంగా జిల్లాలో అరైవ్ అలైవ్ అనే కార్యక్రమం ఒక రోడ్డు భద్రతా ఉద్యమంగా తీసుకోవడం జరిగిందని దీనిలో భాగంగానే.మంగళవారం చివ్వెంల పోలీస్ స్టేషన్ పరిధి దురాజ్పల్లి గ్రామంలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ తెలిపారు. దీనిలో భాగంగా స్థానిక ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమ నిబంధనలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఇంటి నుండి బయలుదేరి మరల ఇంటికి సురక్షితంగా చేరుకోవాలని ప్రయాణ సమయంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని మండల పరిధిలో ఉద్యమంలా నిర్వహిస్తామని దీనిలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని ప్రమాద రహిత సమాజ నిర్మాణంలో తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని సిఐ కోరారు. ఈ సందర్భంగా ఎస్సై మహేష్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రత్యేక ప్రణాళికతో పని చేస్తామని చివ్వెంల పరిధిలో జాతీయ రహదారులు ఉన్నాయని వాటిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకున్నామని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రణాళిక ప్రకారం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం నందు ఎస్సై మహేష్ కుమార్, ఎస్ఐ కనకరత్నం, అధికారులు, గ్రామ పెద్దలు, స్థానిక యువత పాల్గొన్నారు.



# 16న జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**సూర్యాపేట టౌన్, జనవరి 13, ప్రభాతవార్త:**

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ జనవరి 16 సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం ) జిల్లా కన్వీనర్ లు మల్లు నాగార్జున రెడ్డి, మండారి డేవిడ్ కుమార్, బూర వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో ఎస్కేయం సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనేక సంవత్సరాల పాటు పోరాటం చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లు గా విభజించిందన్నారు. మోడీ ప్రభుత్వం ఒకపక్క ప్రజా సంక్షేమం అంటూ మరోపక్క కార్పొరేట్ శక్తులకు వేల కోట్ల రూపాయలు కట్టబెడుతున్నారు. 2005 విద్యుత్ సవరణ బిల్లు, విత్తన బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలి డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులు అయిన అంబానీ, అదానీలకు దోచి పెడుతుందన్నారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి వి బి జి రామ్ జి బిల్లు పార్లమెంట్లో ప్రవేశపెట్టి పేదల నోట్లో మట్టి కొట్టిందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ, కార్మిక, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ జనవరి 14న సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో భోగి మంటల్లో బిల్లు పత్రాలను దగ్ధం చేయాలని పిలుపునిచ్చారు. జనవరి 26న జిల్లా కేంద్రంలో మోటారు సైకిల్ ర్యాలీ జరుగుతుందని ఈ కార్యక్రమాలలో రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే యం జిల్లా కన్వీనర్ లు మట్టి పల్లి సైదులు, కునుకుంట్ల సైదులు, ప్రజా సంఘాల జిల్లా నాయకులు వేల్పుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




# రైతులతో అధికారుల ముఖాముఖి చర్చ

**మోతె, జనవరి 14 ప్రభాత వార్త...**

పాలేరు జలాల లిఫ్ట్ ఇరిగేషన్ పైప్ లైన్ నిర్మాణంలో మండలంలోని బోడబండ్లగూడెం, విబలాపురం ,నాగయ్య గూడెం, రాంపురంతండా , గ్రామలలో భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లింపులపై మంగళవారం ఆర్డిఓ వేణుమాధవ్ ఆధ్వర్యంలో విభలాపురం గ్రామపంచాయతీ ఆవరణంలో రైతులతో ముఖాముఖి చర్చ నిర్వహించి రైతుల అభిప్రాయాలు, సమస్యలను తెలుసుకున్నారు. ఈ 4 గ్రామాలలో సుమారు గా 46.33 ఎకరాల భూమిని కోల్పోవడంతో రైతులు ఎకరానికి 40 లక్షల రూపాయల నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. దీంతో అధికారులు జిల్లా కలెక్టర్ కు రైతుల అభిప్రాయ నివేదికను అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ట్రైని డిప్యూటీ కలెక్టర్ లు రవితేజ ,అనుష, ఇరిగేషన్ డీ ఈ సుస్మిత, తహసీల్దార్ వెంకన్న, డిప్యూటీ తహసీల్దార్ పుష్ప, ఆర్ఐ లు కరుణాకర్ రెడ్డి ,రమేష్, జీపీఓ లు వినోద్,వెంకట్, ప్రవీణ్,గ్రామ సర్పంచ్ గుండ్ల చంద్రకళ, పంచాయతీ కార్యదర్శి సురేష్, పాల్గొన్నారు.



## అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందుతాయి



**మిర్యాలగూడ, జనవరి 13. ప్రభాతవార్త:**

ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్ష మేరకు అందిస్తున్న ప్రజా ప్రభుత్వంలోని ప్రజా పాలన అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ) అన్నారు. మంగళవారం స్థానిక ఎస్.వి గార్డెన్ లో నియోజకవర్గంలోని ఆరు మండలాల కు చెందిన సుమారు 600 మంది లబ్దిదారులకు 6 కోట్ల రూపాయల విలువగల కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులతోపాటు ముఖ్యమంత్రి సహాయనిధిచెక్కుల సమిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ న్ అమిత్ మాలెంపాటి తో కల్సి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు పరచడం తో పాటు అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇం డ్లు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల తహశీల్దారులు, అధికారులు

# తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాలి

**మిర్యాలగూడ, జనవరి ప్రభాతవార్త:**



సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాలని గుడిపాటి నవీన్ కోరారు. 47 వార్డు ఇస్లాంపురంలో మంగళవారం ముగ్గులు పోటీలు నిర్వహించారు. గెలుపొందిన మహిళలకు బహుమతులతో పాటు పాల్గొన్నవారికి కన్సోలేషన్ బహుమతులు అందచేసి ఆయన మాట్లాడారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా మహిళలు ముగ్గులు వేశారని కొనియాడారు. మహిళల సంక్షేమ అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. దేశంలోని రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని చెప్పారు. మహిళల్లో ప్రతిభను వెలికితీసేందుకు గత 30 ఏళ్లుగా పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ అబ్దుల్ ఘని, గౌరు విజయకుమార్, రామ్మూర్తిఅఫ్జల్, కర్నాటి సీతారాములు,మోయిజ్ నాగార్జున, ముజీబ్, నరేష్ మునీర్, షఫీ అరుణ్, దేశ నాగేంద్ర, మట్టయ్య, స్వామిఫిరోజ్, అబ్దుల్ రషీద్ పాల్గొన్నారు.

# వెలిశాల గ్రామం లో నూతన విద్యుత్ దీపాలు

**తిరుమలగిరి జనవరి 13 ప్రభాతవార్త.**



వెలిశాల గ్రామ సర్పంచ్ కుంభం మంజుల సతీష్ గౌడ్ గ్రామంలో వీధులని తిరిగి గ్రామాలలో ఏ వీధిలో వీధిలైట్లు వెలగడములేదో ఆ వీధిలో వీధిలైట్లను పరిశీలించి వెంటనే వీధిలైట్లు ఎలిగే విధంగా చూసుకోవాలని ఆమె ఆదేశించారు ఆమె ఆదేశాల ప్రకారం గ్రామంలో అన్ని వార్డులలో వీధిలైట్లను వెలిగేలా చేస్తున్నారు ఈకార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ అలకుంట్ల వెంకటమ్మ లింగయ్య ,గ్రామ సెక్రెటరీ బీమ్ల గ్రామ సిబ్బంది,కాంగ్రెస్ నాయకులు మండల్ రెడ్డి వేణుగోపాల్ రెడ్డి మొగిలి రాజు మొరిగార్ధల వెంకన్న (రవ్వలడ్డు ) జెరుపోతుల భద్రయ్య మొరిగార్ధల కృష్ణ పాషా గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అరైవ్ - అలైవ్ 2026' ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం



**జాజిరెడ్డిగూడెం, జనవరి 13 (ప్రభాత వార్త):**

అర్వపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా"అరైవ్ - అలైవ్ 2026" కార్యక్రమాన్ని గ్రామ సంబంధ కమిటీ, రోడ్ సేఫ్టీ కమిటీ సభ్యుల భాగస్వామ్యంతో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్వపల్లి గ్రామ సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్, ఎమ్మార్వో శ్రీకాంత్, ఎంపీడీవో ఝాన్సీ, ఎస్ఐ ఈట సైదులు, విద్యాధికారి బాలు నాయక్, మెడికల్ ఆఫీసర్ భూక్యా నాయక్, జాజిరెడ్డిగూడెం సర్పంచ్ బింగి కృష్ణమూర్తి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల రమేష్, జడ్పీహెచ్ఎస్ ప్రిన్సిపాల్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం జనవరి 13 నుంచి జనవరి 24 వరకు పదిరోజుల పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించడం, ప్రమాదాల వల్ల మరణాలు సంభవించకుండా చూడడం, ప్రజల సహకారంతో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలు, మీడియా, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, న్యాయ వ్యవస్థ ప్రతినిధులు భాగస్వాములై రోడ్డు నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని పిలుపునిచ్చారు.

# గ్రామీణ క్రీడాకారుల ప్రోత్సాహానికే సీఎం కప్

**మోతె, జనవరి 14 ప్రభాత వార్తగ్రామీణ**



స్థాయిలో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో జనవరి 17 నుండి రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడలను నిర్వహిస్తోందని ఎంపీడీఓ అంజనేయులు తెలిపారు. మంగళవారం మోతె మండల కేంద్రంలో సీఎం కప్ క్రీడలపై అవగాహన కల్పించేందుకు టార్చ్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని యువతలో క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు సీఎం కప్ ఎంతో దోహదపడుతుందన్నారు. ప్రతి గ్రామం నుంచి క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు , వ్యాయామ ఉపాధ్యాయులు, మండల స్థాయి అధికారులు, క్రీడాకారులు, యువకులు, పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



దమ్మపేట రూరల్ జనవరి 13 ప్రభాతవార్త

:పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మండల పరిధిలో నాగుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రధానోపాధ్యాయురాలు సరళ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో 20002001 విద్యార్థిని, విద్యార్థులు ఆనాటి గత స్మృతులను ఆప్యాయంగా పంచుకున్నారు. స్నేహితులందరూ ఒకే కొన్ని సంవత్సరాల తర్వాత ఒకే చోట కలుసుకోవడంతో ఆనందంగా గడిపారు.తమతో చదువుకున్న స్నేహితురాలు చంద్రమ్మ మృతి చెందడంతో ఆమె కుమార్తెకు రూ :65 నగదును అందించారు. చంద్రమ్మ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి, ఆచారి, అజయ్ కుమారులు పాల్గొన్నారు.

# 16న పట్టుకున్న ఇసుక వేలం

తల్లాడ, జనవరి 13, ప్రభాతవార్త

ఈ నెల 16వ తేదీన తల్లాడ తహశీల్దార్ కార్యాలయంలో పట్టుకున్న ఇసుక వేలం నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ టి. కరుణాకర్‌రెడ్డి వెల్లడించారు. ఇటీవల పోలీస్‌లు పట్టుకుని కోర్టుకు తరలించారు. ఈ మేరకు వేలంలో పాల్గొనే వారు రూ. 10 వేలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని ఉదయం 11 గంటలకు జరిగే వేలంలో హాజరు కావాలని కోరారు.

# బహుమతులు అందజేత

తల్లాడ, జనవరి 13, ప్రభాతవార్త



మండల పరిధిలోని బిల్లుపాడు గ్రామంలో దివంగత జక్కంపూడి కృష్ణమూర్తి తనయుడు కిషోర్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముగ్గుల పోటీలు నిర్వహించారు. జక్కంపూడి కృష్ణమూర్తి, నల్లమోతు లక్ష్మణరావు మాలతి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు విజేతలకు బహుమతులందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు పెరిక కృష్ణవేణి, తోట రామారావు, దీవెల వెంకటేశ్వరరావు, నునావత్ వెంకటేశ్వర్లు, రుద్రాక్ష నరసింహాచారి, దీవెల కృష్ణయ్య, సామినేని రామప్పారావు, జక్కంపూడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అనాసాగరంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు



నేలకొండపల్లి, జనవరి 13 ప్రభాతవార్త:

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని అనాసాగరం గ్రామం నందు మంగళవారం సిపిఎం గ్రామ శాఖ, గ్రామ పంచాయతీ పాలకవర్గం, ఐద్వా మండల కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలలో మొదటి బహుమతిని ఎడ్ల వర్షిత, రెండో బహుమతిని రాయపాటి మరియమ్మ, మూడో బహుమతిని ఊటుకూరి విజయలక్ష్మి గెలుచుకున్నారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు గ్రామ సర్పంచ్ బొద్దు రాంబాబు, ఐద్వా జిల్లా నాయకురాలు బెల్లం లక్ష్మి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో గుడవర్తి నాగేశ్వరరావు, మండల నాయకులు ఎడ్ల తిరుపతిరావు, షేక్. మదార్ సాహెబ్, పాలకవర్గ సభ్యులు కోడి నాగమణి, బొద్దు మధు, రాయపాటి సిద్దు, బొద్దు నాగమణి, నోములు సైదమ్మ, వంగూరి మోనిక, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌లను సన్మానించిన మంత్రి, ఎమ్మెల్యే



తల్లాడ, జనవరి 13, ప్రభాతవార్త

తల్లాడ మండలంలో కాంగ్రెస్ నుండి విజయం సాధించిన సర్పంచ్‌లు గుర్రం శ్రీనివాసరావు, కటికి కిరణ్‌కుమార్, తోట రామారావు, దీవెల వెంకటేశ్వరరావు సర్పంచ్‌లను రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి



శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఘనంగా సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ప్రజలు ఏ లక్ష్యం కోసం అయితే వారిని ఎన్నుకున్నారో ఆ లక్ష్యం నెరవేరడం కోసం ప్రజల మధ్యలో ఉండి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాపా సుధాకర్, దగ్గుల రఘుపతిరెడ్డి, జక్కంపూడి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# సిరిపురం మేజర్‌కు గండి



తల్లాడ, జనవరి 13, ప్రభాతవార్త

ఏన్కూరు ప్రధాన కాలువ నుండి సిరిపురం మేజర్ కాలువ కు గండిపడి నీరు వృధాగా పోతున్నాయి. సాగునీటి కోసం రైతులు ఆందోళన చేస్తుండగా మంగళవారం సాయంత్రం ఏన్కూరు, గోపాలపేట మధ్యలో సిరిపురం మేజర్‌కు గండిపడటంతో నీళ్లు వృధాగా పోతున్నాయి. దీంతో రైతులు త్వరితగతిన గండి పూడ్చి దిగువ రైతులకు నీరు అందేలా చొరవ చూపాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# మూడు టిప్పర్లు పట్టివేత...?

తల్లాడ, జనవరి 13, ప్రభాతవార్త



నరసింహారావుపేట సమీపంలో నుండి అక్రమంగా మట్టి తరలిస్తున్న మూడు టిప్పర్లను తల్లాడ పోలీస్‌లు స్వాధీనం చేసుకున్నారు. అనుమతి లేకుండా మట్టిని తరలిస్తున్నారని పోలీస్‌లకు సమాచారం అందినట్లు తెలిసింది. దీంతో వారు టిప్పర్లను స్వాధీనం చేసుకున్నారు. అయితే నర్సింహారావుపేటలో ఉన్న ఒక క్వారి యజమానికి చెందిన మూడు టిప్పర్లుగా భావిస్తున్నారు.

# సిపిఐ బహిరంగ సభ వాల్ పోస్టర్ల ఆవిష్కరణ




నాంపల్లి,జనవరి13,ప్రభాతవార్త:

సిపిఐ వందేళ్ల శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ ఈనెల 18వ తేదీన ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు లక్షలాదిమంది తరలిరావాలని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి సుదనబోయిన రమేష్ పిలుపునిచ్చారు.నాంపల్లి మండల కేంద్రం చౌరస్తానందు మంగళవారం సభ పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ భారత గడ్డపై శతవసంత ఉత్సవాలు దేశవ్యాప్తంగా ఉత్సాహపూరితంగా జరుగుతున్నాయన్నారు. ఈ శతాబ్ద కాలంలో ఎన్నో పోరాటాలు,ఎన్నెన్నో త్యాగాలు,ఎంతోమంది అమరవీరుల రక్త తర్పణతో ఎన్నో విజయాలు సాధించి భారత దేశ రాజకీయ చరిత్రలో సిపిఐ తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్నది.భూమికోసం, భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తికై జరిగిన మహత్తర తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణ త్యాగాలతో మూడు వేల గ్రామాల విముక్తి,10 లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర భారత కమ్యూనిస్ట్ పార్టీది అని అన్నారు. నాంపల్లి మండలంలో అన్ని గ్రామాలలో సిపిఐపార్టీ గ్రామ శాఖలు జరిపి జనవరి 18 తారీఖున ఖమ్మంలో జరిగే సిపిఐ భారీ బహిరంగ సభకు మండలం నుండి వందలాదిమంది పార్టీ శ్రేణులు,పార్టీ సానుభూతి పరులు,మహిళలు రైతులు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి..



నాంపల్లి,జనవరి13,ప్రభాతవార్త:

గ్రామంలో పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు నాంపల్లి మండలం తుమ్మలపల్లి సర్పంచ్ ఆకిటి ప్రమీల మహేష్,ఉప సర్పంచ్ రంగారావు అన్నారు.గ్రామ పంచాయితీ నూతన పాలకవర్గ సమావేశంలో పరిశుభ్రతకు మొదటి ప్రాధాన్య ఇవ్వాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు.ఇందులో భాగంగా వార్డుల పరిధిలో ఏళ్ళ తరబడిగా మురికి కాల్వల్లో పేరుకుపోయిన చెత్త,మురుగును జేసిబి సహాయంతో తొలగింపు పనులను ప్రారంభించారు.తొలగించిన చెత్త,వెంటనే ట్రాక్టర్ల ద్వారా ఊరి బయటకు తరలిస్తున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ ప్రమీల,ఉప సర్పంచ్ రంగారావు మాట్లాడుతూ గ్రామంలోని అన్ని వార్డులలో మురికి కాల్వలు శుభ్రం చేయిస్తానని,పరిసరాల పరిశుభ్రత పాటించాలని ప్రజలను కోరారు.స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దడంలో పాలకవర్గానికి ప్రజలు సహకరించాలని కోరారు.పారిశుద్ధ్యంపై సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ డైరెక్టర్ కందికట్లే వెంకటేష్,సుభద్రమ్మ,చిరంజీవి, సత్యనారాయణ, లింగయ్య,లక్ష్మయ్య, గోవర్ధన్,వెంకటేశ్వరరావు, వెంకటయ్య, మహేష్,మారయ్య,తదితరులు పాల్గొన్నారు.

# 28 న కోదండరామ్ పర్యటన ను విజయవంతం చేయండి

నేలకొండపల్లి, జనవరి 13 ప్రభాతవార్త:

ఈ నెల 28వ తేదీన తెలంగాణ జన సమితి వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ కోదండరామ్ జరుపనున్న జిల్లా పర్యటనను విజయ వంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకరరావు వెల్లడించారు. మంగళవారం విలేకరుల సమావేశంలో గోపగాని శంకరరావు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని చెప్పారు. ఎన్నికల ముందు ఉద్యమకారుల పై చూపిన శ్రద్ధ ప్రస్తుతం చూపకపోవటం దారుణం అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని, క్షేత్ర స్థాయిలో ఉద్యమకారులకు శ్రీకారం చుడుతున్నట్లు చెప్పారు. ఈ నెల 28న నేలకొండపల్లి నందు టీజేఎస్ జిల్లా జనరల్ బాడీ సమావేశంను నిర్వహించనునట్లు చెప్పారు.

## ఆర్థిక సహాయంగా బియ్యం అందజేత



**.నూతనకల్.. జనవరి 13 ప్రభాతవార్త.**

.మండల పరిధిలోని రామలింగాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మూరగుండ్ల సైదులు తండ్రి మూరగుండ్ల పెద్ద చంద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్,మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గాజుల తిరుమలరావు లు చెరొక 50 కేజీల బియ్యాన్ని ఆర్థిక సహాయంగా మంగళవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్,గ్రామ శాఖ అధ్యక్షులు మొగుళ్ల వెంకన్న, వార్డు సభ్యులు ఉప్పుల వీరస్వామి యాదవ్,సంగినేని సురేందర్,గోవర్ధన్,నాయకులు కర్ణాకర్ రెడ్డి,రవీందర్ రెడ్డి,వీరమల్ల యాదగిరి,బండి అనిల్,మురళి,సంజీవరెడ్డి,పిట్టల లింగయ్య,సంపత్ మృతుని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఇచ్చిన మాట ప్రకారం గ్రామస్తుల దాహార్తిని తీర్చిన సర్పంచ్..



**నూతనకల్.. జనవరి 13 ప్రభాతవార్త .**

.మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామ సర్పంచ్ గాడుదుల లింగరాజు యాదవ్,గ్రామ పాలకమండలి ఆధ్వర్యంలో నూతనంగా నాలుగు బోర్లను వేయించడంతో పాటు గ్రామంలోని రెండు ఓవర్ హెడ్ ట్యాంకులకు పైపులైన్లను ఏర్పాటు చేసి గ్రామస్తుల దాహార్తిని తీర్చారు. గత కొన్ని నెలల నుండి గల మంచినీటి కష్టాలను తొలగించి సంక్రాంతి పండుగ జరుపుకుంటున్న శుభ తరుణంలో ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంచినీటి సౌకర్యాన్ని అందించిన సర్పంచ్,పాలక మండలి సభ్యులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ట్రాన్స్ జెండర్స్ ఉపాధి పునరావాస పథకం ధరఖాస్తులు చేసుకోవాలి.

**సూర్యాపేట, జనవరి13, ప్రభాతవార్త:**

జిల్లాలోని ట్రాన్స్ జెండర్స్ కి ఆర్థిక పునరావాస పథకం కింద శ్రీ.75,000/ చొప్పున మొత్తం 5యూనిట్స్ 3,75,000/ రూపాయలు 100 !! సబ్సిడీ మీద జిల్లా కి కేటాయించటం జరిగినది . కావున జిల్లాలోని అర్హులైన ట్రాన్స్ జెండర్స్ నుండి దరఖాస్తులు ,ఆహ్వానించబడనైనది.అర్హులు కింద తెలిపిన ధ్రువపత్రాలతో,తేది:28012026 లోపు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం, మహిళా, శిశు, దివ్యాంగుల , వయోవృద్ధుల శాఖ, కలెక్టరేట్ కాంప్లెక్స్ సూర్యాపేట, రూమ్ నెంబర్ జి 1 నందు ధరఖాస్తులను సమర్పించగలరు అని జిల్లా సంక్షేమ అధికారి కె.నరసింహా రావు గారు ఒక ప్రకటన లో తెలిపారు.ఈ పథకం కింద అర్హులు. సదరు ట్రాన్స్ జెండర్ వ్యక్తికి సంబంధిత కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ గారిచే జారీ చేసిన గుర్తింపు పత్రం ట్రాన్స్ ,జెండర్ గుర్తింపు కార్డు ఉండాలి,అభ్యర్థి వయస్సు నిర్ధారణ పత్రము 18 నుండి 55 సంవత్సరాలు ఉండాలి,వార్షిక ఆదాయ ధ్రువీకరణ పత్రము, గ్రామీణ ప్రాంతం లో 1,50,000 లకు మరియుదు పట్టణ ప్రాంతంలో 2,00,000 లకు మించకూడదు,అభ్యర్థులు గత (5) సంవత్సరాలలో ఈ శాఖ నుండి గానీ ,మరే ఇతర శాఖ నుండి గానీ లేదా ఏదైనా ప్రభుత్వ సంస్థ ,నుండి గానీ సబ్సిడీపొంది,ఉండకూడదు,ఒక కుటుంబానికి (5) సంవత్సరాలలో కేవలం ఒక స్వయం ఉపాధి పథకాని కి మాత్రమే పరిమితం చేయబడుతుంది, ఈ పథకాన్ని పొందిన లబ్దిదారులు తదుపరి (5) సంవత్సరాల వరకు అటువంటి పథకం కింద ఏ ప్రయోజనానికి,అర్హులు కారు, సాంకేతిక అర్హతలు ఉన్న మరియు లేదా సంబంధిత కార్యకలాపం లో గణనియమైన అనుభవం ఉన్న అభ్యర్థులకు, ప్రాధ్యానత,ఇవ్వబడుతుంది,ఏదైనా యూనిట్ కోసం శిక్షణ పొందిన అభ్యర్థికి ప్రాధ్యానత ఇవ్వబడుతుంది.విద్యార్హత పత్రములు ఏవైనా 02పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు. ఉండాలని తెలిపారు.

## పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా విడుదల

**మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్**

**మిర్యాలగూడ, జనవరి 13 ప్రభాతవార్త**

రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జరగబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మిర్యాలగూడ మున్సిపాలిటీలో పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా మంగళవారం మున్సిపల్ కమిషనర్ జె. శ్రీనివాస్ అధికారులతో కలిసి విడుదల చేశారు. మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని 48 వార్డులలో మొత్తం 144 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జ్ఞానేశ్వరి, టీపీఓ అంజయ్య, టీపీబీఓ శ్రీ చరణ్, సాంబయ్య, మనోజ్ కుమార్, సానిటరీ ఎస్సై వెంకటరమణ ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## ముగ్గుల పోటీలు

**మోతె, జనవరి 14 ప్రభాతవార్త..**



సంక్రాంతి పండుగను పురస్కరించుకుని విప్రో సంతూర్ సౌందర్య ఉత్పత్తుల కంపెనీ ఆధ్వర్యంలో మంగళవారం మోతె మండలంలోని కొత్తగూడెం గ్రామంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ కళా ప్రతిభను ప్రదర్శించారు.పోటీల్లో విజయం సాధించిన మహిళలకు గ్రామ సర్పంచి జి. శేషిరెడ్డి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పోటీల్లో పాల్గొన్న మహిళలతో పాటు పోటీలను తిలకించేందుకు వచ్చిన గ్రామస్తులందరికీ విప్రో సంస్థ తమ సంతూర్ సౌందర్య ఉత్పత్తులను పంపిణీ చేసింది.

## నూతన కార్యవర్గాన్ని సన్మానించి అభినందించిన ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి.



**సూర్యాపేట, జనవరి13, ప్రభాతవార్త:**

జిల్లా పురగిరి క్షత్రియ పెరిక కుల సంఘం జిల్లా కార్యవర్గ నూతన అధ్యక్షుడు సముద్రాల రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తిపాక జనార్దన్, జిల్లా యువజన అధ్యక్షుడు బుడిగం కిరణ్ కుమార్ లు జిల్లా కేంద్రంలోని వైట్ హౌస్ లో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. జిల్లా పురగిరి క్షత్రియ పెరుకకుల సంఘం నూతన అధ్యక్షుడు సముద్రాల రాంబాబు తన కార్యవర్గం తో అందరిని కలుపుకొని పోతూ సంఘ పటిష్టతకు పాటుపడాలని సూచించారు. సంఘానికి సహకారాలు ఎప్పుడు ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట పట్టణ సంఘం అధ్యక్షులు పత్తిపాక వేణుధర్, సహ అధ్యక్షులు యర్రం శెట్టి రామలింగయ్య, సంయుక్త కార్యదర్శి నట్టే కిరణ్ కుమార్, ప్రచార కార్యదర్శి దేవరగట్ల సతీష్, మార్కెట్ డైరెక్టర్ ఆర్తి కేశవులు, కుల ప్రముఖులు శ్రీరామ్ వెంకట్, మాజీ మార్కెట్ డైరెక్టర్ దాచేపల్లి భరత్, పిన్నెని శోభన్ బాబు, , పిన్నెని సందీప్, బిట్టు వీరయ్య, యర్రంశెట్టి వెంకటేశ్వర్లు, కొనకంచి శ్రీను, తొగరు రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు

**మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి.**

**సూర్యాపేట, జనవరి13, ప్రభాతవార్త:**



మకరరాశిలోకి సూర్యుడి ప్రవేశంతో ప్రారంభమయ్యే మకర సంక్రాంతి ప్రజల జీవితాల్లో మరిన్ని వెలుగులు నిండి సుఖశాంతులతో జీవించాలని మాజీమంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆకాంక్షి స్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ ఆయన భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య ఈ పండగలను,జరుపుకోవాలన్నారు. ప్రధానంగా ఈ పండగ సందర్భంగా బోగిమంటలు, పతంగులు ఎగురవేసే ప్రతి ఒకరు జాగ్రత్తలు, నిబంధనలు పాటించాలని సూచించారు.

## వాసవి కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు




**సూర్యాపేట టౌన్, జనవరి13, ప్రభాతవార్త:**

వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ వి 104ఏ రీజియన్ 6 రీజియన్ చైర్మన్ జూలకంటి నాగరాజు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు మరియు వంటల పోటలను స్థానిక రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ విజన్ క్లబ్, వాసవికపుల్స్ క్లబ్, వాసవి వనితా క్లబ్ ల సభ్యులు పాల్గొన్నారు. దాదాపుగా వంద మంది మహిళలు ముగ్గుల పోటీలలో పాల్గొని సంక్రాంతి పండుగ ను ప్రతిబింబించే రంగురంగుల ముగ్గులు వేశారు. కొందరు దేవతా మూర్తులు, మహిళా శక్తిని తెలిపే ముగ్గులు వేశారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి వెట్ గ్రైండర్, రెండవ బహుమతి మిక్సీ, మూడో బహుమతి కుక్కర్ లను శ్రేష్ట హాస్పిటల్ వారు అందజేశారు. వంటల పోటీలో పాల్గొన్న వారికి మొదటి బహుమతి రెండో బహుమతి మూడవ బహుమతిగా చీరలను గండూరి షాపింగ్ మాల్ యజమాని గండూరి పావని కృపాకర్ అందజేశారు. ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి మహిళలకు శివ సాయి మార్కెటింగ్ సోలార్ ఎనర్జీ వారు బహుమతులు అందించారు. అలాగే వాసవి వనిత క్లబ్ నుండి కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. బానుపురి సేవా బృందం శ్రీరంగం రాము, సన్ సిటి చపాతి సెంటర్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సుధాకర్ విజన్ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ మీలా వీరమణి వాసుదేవ్ ఐఇసి ఆఫీసర్ సింగిరికొండ రవీందర్, తోట శ్యాం ప్రసాద్, ఐపీసీలు మిట్టపల్లి రమేష్, డిస్టిక్ ఇన్చార్జ(గోసేవ) కలకోట లక్ష్మయ్య, రీజియన్ సెక్రెటరీ కలకోట అనిత, జోన్ చైర్మన్ బుద్ధ భానుతేజ, ఆర్సి చల్లా లక్ష్మయ్య వంగవీటి రమేష్ రీజియన్ ఫస్ట్ లేడీ జూలకంటి సంధ్య, వాసవి కపుల్స్ క్లబ్ అధ్యక్షులు బుద్దా శ్రవణ్ కుమార్ గుప్తా, సుధాకర్ విజన్ అధ్యక్షులు వంగవీటి సుజాత , సెక్రటరీ పైడిమర్రి స్వప్న, కోశాధికారి తోట అనురాధ, వనిత క్లబ్ సెక్రటరి బేలిదే శ్రీలక్ష్మి, వాసవి వనిత క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ గుండా ప్రమిల, మిట్టపల్లి శ్రీదేవి, రాచకొండ జ్యోతి, శ్రీరంగం రాము, బజ్జురి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సామాగ్రిని సరఫరా చేసేందుకు సీల్డ్ టెండర్లు ఆహ్వానం

**.రెవెన్య అదనపు కలెక్టర్ కె.సీతారామరావు.**

సూర్యాపేట, జనవరి13, ప్రభాతవార్త:జిల్లాలోని5,మున్సిపాలిటీలలో నిర్వహించనున్న,2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా అవసరమైన ఎన్నికల సామాగ్రిని సరఫరా చేసేందుకు అర్హులైన అభ్యర్థులు/సంస్థల నుండి సీల్డ్ టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.సీతారామరావు ఒక ప్రకటనలో తెలిపారు. అందువల్ల ఆసక్తి ఉన్న అభ్యర్థులు,సంస్థలు ఈ నెల 17 న ఉదయం 11 గంటలకు, సూర్యాపేట సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయం లోని రెవెన్యూ అదనపు కలెక్టర్ ఛాంబర్ లో హాజరుకావాలని ఆయన కోరారు.వివరాలకు 9885627131 ఫోన్ నంబర్లో సంప్రదించాలని ఆయన కోరారు.

## శ్రీ వాసవి సేవాసమితి ఆధ్వర్యంలో క్యాలండర్ ఆవిష్కరన

**సూర్యాపేట టౌన్, జనవరి 13, ప్రభాతవార్త:**
శ్రీ వాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన ఆంగ్ల సంవత్సర క్యాలెండర్ ను జిల్లా కేంద్రం లోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం లో మంగళ వారం కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి సేవాసమితి జిల్లా గౌరవ సలహాదారులు గోపారపు రాజు అధ్యక్షులు బచ్చు పురుషోత్తం ప్రధాన కార్యదర్శి దేవర శెట్టి నాగరాజు లు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో నూతనముగా స్థాపించిన శ్రీ వాసవి సేవా సమితి ద్వారా సమాజంలోని అట్టడుగు పేద వర్గాలకు సేవలు అందించనున్నట్లు తెలిపారు. మొట్ట మొదటిసారి శ్రీ వాసవి సేవా సమితి ద్వారా సూర్యాపేటలోని పలు దేవాలయాలలో వేంచేసియున్న దేవతామూర్తులతో రూపొందించిన క్యాలెండర్ ను భక్తులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. గతంలో శ్రీ వాసవి సేవా సమితి ద్వారా బతుకమ్మ పాటల పుస్తకం తో పాటు, భక్తి మాల పుస్తకము రూపొందించినట్లు తెలిపారు. త్వరలో నూతన కమిటీ



ప్రమాణ స్వీకారం ఏర్పాటు చేసుకొని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమాజ సేవ లో ఆసక్తి గల వారు సభ్యులుగా చేరవచ్చు అన్నారు. 9 సంవత్సరముల క్రితం పూరి సురేష్ శెట్టి స్థాపించిన శ్రీ వాసవి సేవాసమితి అంచలంచెలుగా ఎదుగుతూ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి సోమ ప్రవీణ్ కుమార్ ఉపాధ్యక్షులు పోతుగంటి వెంకటేశ్వర్లు, కలకోటి నరసయ్య సహాయ కార్యదర్శులు బచ్చు శ్రీనివాస్(టిటిడి) తప్పి అనిల్ కుమార్ వీరవెల్లి విజయ్ శంకర్, మహంకాళి ప్రణీత్, వాసా చంద్రశేఖర్ కమిటీ సభ్యులు పోలా లక్ష్మీ ృనారాయణ,కోట శివ,చల్లా శశిధర్,కొండ అనిల్, బిక్కుమల్ల సంతోష్,మిర్యాల పవన్, బెలిదే అంజయ్య,గుడిపాటి రమేష్,గోళ్ళ శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు..

## రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ మృతి

**చౌటుప్పల్, జనవరి 13 ప్రభాతవార్త.**
హైదరాబాద్ విజయవాడ 65వ నెంబర్ జాతీయ రహదారిపై చౌటుప్పల్ మండలంలో సంక్రాంతి సెలవుల సందర్భంగా ట్రాఫిక్ నిలిచిపోకుండా ఉండడం కోసం ధర్మోజి గూడెం స్టేజి వద్ద పీసీ 4434 భరద్వాజతో కలిసి విధులు నిర్వహిస్తున్న పిసి 184 కోల నరేష్ కుమార్ ను గుర్తుతెలియను వాహనం ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మరణించాడు. సోమవారం రాత్రి క్రైమ్ బీసీ డ్యూటీలో భాగంగా సంక్రాంతి పండుగ సందర్భంగా రోడ్లపై వాహనాలు ఆగితే దొంగతనాలు జరుగుతాయని ముందు జాగ్రత్తగా చౌటుప్పల్ బస్టాండ్ ఏరియా నుండి బోర్రెలగూడెం గ్రామం స్టేజి వరకు ఎన్ హెచ్ 65 రోడ్డు వెంట క్రైమ్ బీసీ వెహికల్ నెంబర్ టీఎస్ 05 పిఏ 6926 పై భరద్వాజ్ పిసి 4434 వెహికల్ నడుపుతూ వెనకాల నరేష్ కుమార్ పిసి184 కూర్చుని గస్తీ నిర్వహిస్తుండగా మంగళవారం తెల్లవారుజామున మూడు గంటల ప్రాంతంలో ధర్మోజిగూడెం స్టేజ్ సమీపంలో తిరుమల వెంచర్ ఆర్చి వద్దకు చేరుకోగా హైదరాబాద్ నుండి విజయవాడ రూట్ లో వాహనాలు ఆగినట్లుగా అనిపించి రోడ్డు పక్కన బైకు ఆపి పీసీ నరేష్ కుమార్,(38) బైక్ దిగి రోడ్డు అవతలకు దాటుచుండగా హైదరాబాద్ నుండి విజయవాడ వైపు వెళ్ళు రోడ్డులో గుర్తుతెలియని వాహనం డ్రైవర్ అతివేగంగా జాగ్రత్తగా వాహనం నడిపి నరేష్ కుమార్ కి టక్కర్ ఇవ్వగా తలకు, ఇంకా ఇతర శరీర భాగాలకు బలమైన రక్త గాయాలు అయ్యి



అక్కడికక్కడే మరణించాడు. చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ జి మన్మధ కుమార్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లుగా ఎస్సై అజయ్ కుమార్ తెలిపారు. మునగాల మండలం ఎస్ఎం పేట గ్రామానికి చెందిన మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు 1. లాస్య, 2. వర్షిణి, ఒక బాబు 3. క్రాంతి మనిత్ ఉన్నారు. విధినిర్వహణలో ఉన్న సహచర కానిస్టేబుల్ రోడ్డు ప్రమాదంలో ఆకస్మికంగా మరణించడంతో మృతుని కుటుంబంతో పాటు పోలీస్ వర్గాలలో విషాదఛాయలు అలముకున్నాయి.

## తులంతా రిజిస్టర్ పూర్తి చేయాలి

**మిర్యాలగూడ, జనవరి 13 ప్రభాతవార్త**
: రైతులంతా మీ సేవా కేంద్రాలలో రైతు రిజిస్టర్(ఫార్మర్ రిజిస్ట్రేషన్) పూర్తి చేయాలని దామరచర్ల మండల వ్యవసాయ అధికారి రుసింద్రమని అన్నారు. మంగళవారం దామరచర్ల రైతు వేదిక నందు ఏర్పాటు చేసిన సమావేశం లో ఆమె మాట్లాడుతూ రైతులందరూ తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం నుండి రైతులకు అందించే అన్ని పథకాలు ఇకపై ఫార్మర్ రిజిస్ట్రీ నెంబర్ ఆధారంగా అమలు చేయబడతాయని, అందువల్ల రైతు సోదరులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా లబ్ధి పొందాలంటే వెంటనే నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ పార్వతి , ప్రియాంక రైతులు బాబు, లావురి రమేష్, లావురి సైదా, అజ్మీరా బసు,బాలు, సైదా, లింగ నాయక్ కోటిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## కొబ్బరికాయలు, పూజా సామాగ్రి హక్కుల వేలం పాటలు

**చౌటుప్పల్, జనవరి 13 ప్రభాతవార్త.**



చౌటుప్పల్ మండలంలోని దండు మల్కాపురం శ్రీ ఆందోళ్ మైసమ్మ దేవస్థానంలో 202627 సంవత్సరములకు కొబ్బరికాయలు, పూజా సామాగ్రి అమ్ముకునే హక్కులకు మంగళవారం వేళం పాట నిర్వహించగా మహబూబ్నగర్ కు చెందిన సి కార్తీక్ రూ. 46.05 లక్షలకు అమ్ముకునే హక్కును దక్కించుకున్నారని కార్యనిర్వాహణాధికారి సల్వాది మోహన్ బాబు తెలిపారు. పర్యవేక్షణ అధికారి బాలకృష్ణ సమక్షంలో వేలం నిర్వహించగా కిరాణా జనరల్ స్టోర్ నిర్వహించు హక్కు వేలం నకు ఇద్దరు మాత్రమే పాల్గొనడం వలన వాయిదావేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ గిర్కటి నిరంజన్ గౌడ్, పలువురు వార్డ్ మెంబర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కాళం రామాంజ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 13:**



అనుముల మండలం శ్రీనాథపురం గ్రామంలో నల్లగొండ జిల్లా పి ఆర్ టి యు కార్యదర్శి నారాయణ రెడ్డి తండ్రి రామాంజ రెడ్డి దశ దిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డిలు మంగళవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామంజి రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. తదనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట మాజీ గ్రంథాలయ చైర్మన్ రేగట్టే మల్లికార్జున రెడ్డి, పి.ఆర్.టి.యు నాయకులు సుంకరి బిక్షం గౌడ్, బి.ఆర్.యస్ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు, బోనగిరి దేవేందర్, పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు పేకాటరాయుళ్ల అరెస్ట్

**గుర్రంపోడు, జనవరి 13, ప్రభాతవార్త:**
గుర్రంపోడు మండల కేంద్రంలోని ఎస్ఎల్బీసీ క్వార్టర్లలో పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను పట్టుకున్నట్లు ఎస్సై రాజు తెలిపారు.



గుర్రంపోడు మండల కేంద్రానికి చెందిన రేపాక నాగరాజు, ఎండి అబ్బాస్, అమరోజు శివరాజు ఎస్ ఎల్ బి సి క్వార్టర్లలో పేకాట ఆడుతుండగా పోలీసులు దాడులు నిర్వహించారు. వారి వద్ద నుండి రూపాయలు 4800, మూడు సెల్ ఫోన్లు, ఒక బైకును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. మండలంలో ఎవరైనా పేకాట ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కాలం రామాంజి రెడ్డి దశ దినకర్మలో పాల్గొన్న బుసిరెడ్డి పాండురంగారెడ్డి

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 13:**
అనుముల మండలం శ్రీనాథపురం గ్రామ వాస్తవ్యులు అయినటువంటి కాలం రామాంజి రెడ్డి దశ దినకర్మ కార్యక్రమంలో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామాంజిరెడ్డి చిత్రపటానికి పూలవ ాలలు వేసి నివాళు లర్పించారు.



తదనంతరం వారి కుమారులు కాలం జనార్ధన్ రెడ్డి, కాలం నారాయణ రెడ్డిలను పరామర్శించారు. 5వీరితో పాటు ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ రేగట్టి మల్లిఖార్జున రెడ్డి, శ్రీరాంపల్లి ఉప సర్పంచ్ గజ్జల శివారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు మల్లిరెడ్డి భానుచందర్ రెడ్డి, తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవెల్లి దిలీప్ కుమార్ రెడ్డి, అనుముల మండలం మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి, కాలం కృష్ణారెడ్డి, కాలం శేఖర్ రెడ్డి, కాలం రామ చంద్రారెడ్డి, కాలం చంద్రారెడ్డి, కాలం చంద్రశేఖర్ రెడ్డి, కాలం యాదగిరి రెడ్డి, కాలం లక్ష్మారెడ్డి, షేక్ అబ్దుల్ కరీం, బుసిరెడ్డి మట్టారెడ్డి, కోడుమూరు వెంకటరెడ్డి, బుసిరెడ్డి మధుసూదన్ రెడ్డి, బిపిఆర్ వైడిఆర్ అధ్యక్షుడు గడ్డం సజ్జన్ మరియు శ్రీనాథపురం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నీటి సమస్య పరిష్కారం

ఆత్మకూరు ( ఎం )జనవరి 13 ప్రభాతవార్త: కామునిగూడెంలో ఫిల్టర్ వాటర్ కేంద్రం వద్ద సమస్య పరిష్కారంకామునిగూడెం గ్రామంలో ప్రజలు నిత్యం వినియోగించే ఫిల్టర్ వాటర్ కేంద్రం సమీపంలో ఇటీవల వరదనీరు చేరి గుంతగా మారడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మురికినీరు నిలిచిపోవడంతో ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఏర్పడింది. ఈ సమస్యను గమనించిన స్థానిక వార్డ్ మెంబర్ లోడి శ్రీనివాస్ (సోములు) వెంటనే స్పందించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సర్పంచ్ బీసుధనలక్షి ృచందర్ గౌడ్ చొరవతో అక్కడ ఏర్పడిన గుంతను పూడ్చివేసి, వరదనీరు నిలవకుండా తగిన చర్యలు చేపట్టారు. దీంతో ఫిల్టర్ వాటర్ కేంద్రం పరిసర ప్రాంతంలో పరిస్థితి సక్రమంగా మారి ప్రజలు ఊరట చెందారు. గ్రామ సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కారం చూపిన వార్డ్ మెంబర్ లోడి శ్రీనివాస్ (సోములు)ను గ్రామస్తులు అభినందించారు.

## పెట్రోల్ బంక్ ఏర్పాటు కోసం స్థల పరిశీలన



**చౌటుప్పల్ జనవరి 13 ప్రభాతవార్త**
మహిళా శక్తి కార్యక్రమాలలో భాగంగా మహిళలను అభివృద్ధి పథంలో నడపడం కోసం పెట్రోల్ బంక్ యాదాద్రి భువనగిరి జిల్లా సమాఖ్య కు మంజూరు కావడం జరిగింది. పెట్రోల్ బంక్ నిర్వహణకు సంబంధించి చౌటుప్పల్ మండలం దండు మల్కాపురంలోని సర్వేనెంబర్ 486 లో గల 20 గుంటల భూమిని మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మరియు రెవిన్యూ అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, డి ఆర్ డి ఓ నాగిరెడ్డి, తాసిల్దార్ వీరా బాయ్ సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ బాణాల రామ్ రెడ్డి, ఏపీఎం యాదయ్య, మండల సమాఖ్య కమిటీ మెంబర్లు పరిశీలించడం జరిగింది.

## ఫోటోగ్రాఫర్ల సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కర

**ఆత్మకూర్( ఎం) జనవరి 13 ప్రభాతవార్త :**
మండల కేంద్రంలో జిల్లా ఫోటో !! వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు యామాల అప్పాల రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు బొమ్మగాని గణేష్, జిల్లా అధ్యక్షులు బోగ చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి చిల్లా హరి రెడ్డి, జిల్లా కోశాధికారి తునికి దశరథ్ ,మండల అధ్యక్షులు యాస సుభాష్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఎలగందుల మహేష్, జిల్లా గౌరవ సలహాదారులు గజరాజు కాశీనాథ్, జిల్లా కార్యవర్గ సభ్యులు రమేష్, మండల సభ్యులు ఉగ్గే నరేష్, రంగ పరుశరాములు, నరేష్, ముస్తఫా, అనిల్, శివాజీ, శ్రీకాంత్, ప్రవీణ్, నవీన్, ఓంకార్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ ఫోటో ,వీడియో గ్రాఫర్ల సంక్షేమం కోసం సంఘం నిరంతరం కృషి చేస్తుందని, సభ్యుల ఐక్యతతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.

## ఎమ్మెల్యే జైవీర్ రెడ్డిని కలిసిన సర్పంచ్ ఐతగోని వెంకటయ్య

పెద్దవూర జనవరి 13 ప్రభాతవార్త



పెద్దవూర మండల కేంద్రంలో సర్పంచ్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో ఐతగొని వెంకటయ్య గౌడ్ గెలిచిన సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే జైవీర్ రెడ్డిని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, వెంకటయ్యలను రమావత్ దినేష్ నాయక్ శుభాకాంక్షలు తెలియజేసి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు గౌని రాజా రమేష్ యాదవ్, పగడాల నాగరాజు, ఐతగోని సతీష్ గౌడ్, బాల గౌడ్, బొడ్డు రమేష్, బాలు నాయక్, కృష్ణా నాయక్, జటావత్ చందు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## గృహ జ్యోతి పథకం పేదలకు వరం

పెద్దవూర జనవరి 13 ప్రభాతవార్త



గృహ జ్యోతి పథకం పేదలకు వరమని, పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని సర్పంచ్ మెండేముత్యాలు అన్నారు మంగళవారం సంక్రాంత్రి కానుకగా తుంగతుర్తి గ్రామలో స్థానిక శాసన సభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి, జెడ్పి మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపెల్లి చంద్రశేఖర్ రెడ్డి, గ్రామ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సిరసనగండ్ల లక్షి ్మ నరసింహ రావు ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ మెండే ముత్యాలు ఆధ్వర్యంలో మన ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీల్లో భాగంగా గృహ జ్యోతి పథకం ద్వారా నెలకు 200 యూనిట్ల వరకు ఒక కుటుంబానికి ఉచిత విద్యుత్ పొందుతున్న ఫారంలు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ లైన్ మెన్, గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, ఇరుమాది వెంకటరెడ్డి ఇరుమాది లచ్చిరెడ్డి, జూపల్లి వెంకన్న, నడ్డి సాంబయ్య, సోమయ్య, కృష్ణుడు, ముత్యాలు, శ్రీను, వెంకటయ్య, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

## నాలుగేళ్ల చిన్నారిపై 60 ఏళ్ల వ్యక్తి అఘాయిత్యం

**పోలీసుల అదుపులో నిందితుడు**

**భువనగిరి రూరల్, జనవరి 13 (ప్రభాతవార్త)**

:యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం పెంచికల్పాడు గ్రామంలో నాలుగేళ్ల చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సిలువేరు ఎల్లయ్య (60) ఎదురింట్లో ఉండే అభం శుభం తెలియని చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడ్డాడని చిన్నారి తల్లిదండ్రులు ఫిర్యాదు చేయడంతో భువనగిరి రూరల్ పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరం చేసినట్లు అంగీకరించినట్టు పోలీసులు తెలిపారు. విచారణ పూర్తయ్యాక నిందితుడిని న్యాయమూర్తి ముందు హాజరుపరచి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపనున్నట్లు భువనగిరి రూరల్ సబ్‌ఇన్‌స్పెక్టర్ అనిల్‌కుమార్ తెలిపారు.

## భోగి, మకర సంక్రాంతి శుభాకాంక్షలు

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

: భోగి, మకర సంక్రాంతి పర్వదినాల సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు జిల్లా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. భోగభాగ్యాలతో, సిరిసంపదలతో జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆనందంగా జీవించాలని ఆయన ఆకాంక్షి ంచారు

## ఘనంగా ముగిసిన క్రికెట్ సంబరాలు

.. క్రీడలు యువతలో మానసిక ఉల్లాసాన్నిఐకమత్యాన్నికి నిదర్శనం.. నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి

..హాలియా (నాగార్జునసాగర్) ప్రభాతవార్త జనవరి 13



నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి పుట్టినరోజు పురస్కరించు కొని, నాగార్జునసాగర్ వడ్డెర రాజుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ మంగళవారం పైలాన్ కాలనీ పాత పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఈ క్రీడా పోటీలు అత్యంత హోరాహోరీగా కొనసాగింది, ఈ క్రీడా వేడుకల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి హాజరయ్యారు, ఈ క్రీడ పోటీలలో ఫైనల్ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన పి.వి.ఆర్ జట్టు ప్రథమ విజేతగా నిలిచింది, ఫ్రెండ్స్ ఫరెవర్ జట్టు ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది, మొదటి విజేత రెండవ విజేత జట్టుకు ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి, హాలియా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, 9వ వార్డు మాజీ కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ, పోచమ్మ గుడి ఆలయ చైర్మన్ దేవర్ల సైదేశ్వర్ రావు, పోచమ్మ గుడి ఉపాధ్యక్షులు ఈర్ల భానుచందర్, బత్తుల వెంకటేశ్వర్లు ల తో కలిసి విజేతలకు బహుమతులను అందజేశారు, మొదటి విజేత పి.వి.ఆర్ జట్టుకు ..1,00,000 నగదు బహుమతి చెక్కు, మెరిసే ట్రోఫీని అందజేశారు, రెండవ విజేత గ నిలిచిన ఫ్రెండ్స్ ఫరెవర్ జట్టుకు ..50,000 నగదు బహుమతి చెక్కు మరియు ట్రోఫీని అందజేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు యువతలో మానసిక ఉల్లాసాన్ని, ఐకమత్యాన్ని పెంచుతాయని, పేర్కొన్నారు, ఎంపీ రఘువీర్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని ఇలాంటిక్రీడా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు, ఈ టోర్నమెంట్ కు పలువురు ప్రముఖులు దాతలుగా నిలిచారు, మొదటి బహుమతి 1,00,000 పోచమ్మ గుడి ఆలయ చైర్మన్ దేవర్ల సైదేశ్వర్ రావు, రెండవ బహుమతి 50,000 పోచమ్మ గుడి ఉపాధ్యక్షులు ఈర్ల భానుచందర్, టోర్నమెంట్ నిర్వహణ కోసం బత్తుల వెంకటేశ్వర్లు 50,000, దాతలుగా అందించారు, ఈ కార్యక్రమాన్ని ఆర్గనైజర్ గ గోపాల్, ఈర్ల శేజర్ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత ప్రసాద్, స్థానిక నాయకులు బత్తుల సతీష్‌ఓబీసీ నాయకులు జంగన్న, నందికొండ మాజీ వైస్ చైర్మన్ ఆదాసు నాగరాణి విక్రమ్, రంగారెడ్డి, ముస్లిం మైనార్టీ నాయకులు ముజీబ్, నాయకులు వడ్డెర రాజుల సంఘం ప్రతినిధులు, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# ప్రజాహితమే ప్రథమ లక్ష్యం కావాలి

**నందికొండ మున్సిపాలిటీ ఎన్నికలపై!ప్రజలకు విజ్ఞప్తి చేసిన సమాచార హక్కు-మానవ హక్కు లా సమితి సభ్యులు....**

**హాలియా (నాగార్జునసాగర్) ప్రభాతవా జనవరి 13**



త్వరలో నందికొండ మున్సిపాలిటీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో, అంతర్జాతీయ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీలో పోటీ చేసే అభ్యర్థులు ప్రజాహితాన్ని తమ ప్రధాన అజెండాగా పెట్టుకోవాలని ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఓటు వేసేమున్సిపాలిటీ ప్రజలకు సమాచార హక్కు-మానవ హక్కు లా సంఘం సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా!!!సంఘం సభ్యులు మాట్లాడుతూ, స్వలాభం కోసం కాకుండా, ప్రజా ప్రయోజనాలు, సంక్షేమాభివృద్ధి, ప్రజా శ్రేయస్సు, సౌలభ్యాలు, ప్రజా రక్ష!!!ఇస్థానిక సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చే అభ్యర్థులకే ఓటు వేయాలని వారు ఓటర్లకు పిలుపునిచ్చారు. ప్రతి అభ్యర్థి రోజువారీ దినచర్యలో భాగంగా కనీసం రోజుకు 12 గంటల పాటు ప్రజలకు అందుబాటులో ఉంటానని, సమస్యలు విని, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ప్రజల ముందే ప్రమాణం చేయాలని కోరారు. అలాగే మున్సిపాలిటీలో తీవ్ర తరంగా మారుతున్న కోతులు, వీధి కుక్కల బెడద నుంచి ప్రజలను రక్షి ంచే దిశగా స్పష్టమైన ప్రణాళికలు, అమలు సామర్థం ఉన్న అభ్యర్థులనే ఎన్నుకోవాలని ప్రజలకు సూచించారు. ప్రజల భద్రత, పరిశుభ్రత, పర్యాటక అభివృద్ధి, మౌలిక వసతుల బలోపేతమే ఎన్నికల అసలైన ప్రమాణాలని తెలిపారు. మాటలకే పరిమితం కాకుండా చేతల్లో చూపగలిగే, బాధ్యతాయుత పాలన అందించే అభ్యర్థులను ప్రజలు గుర్తించి ఆశీర్వదించాలని వారు కోరారు.

## మేలైన యాజమాన్య పద్ధతుల తోటే అధిక దిగుబడి సాధ్యమవుతుంది.

**వలిగొండ జనవరి 13 ప్రభాతవార్త:**

రైతులు మేలైన యాజమాన్న పద్ధతులతోనే అధిక దిగుబడి సాధించవచ్చునని, అదేవిధంగా మామిడి, అయిల్ పామ్ సాగులో కూడా అధిక దిగుబడి సాధ్యమైతుందని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమశాఖ అధికారిని మాధవి అన్నారు. మంగళవారం మండలంలోని రెడ్ల రేపాక గ్రామంలో రైతు గుర్రం లక్మారెడ్డి మామిడి, ఆయిల్ పామ్ తోటలను క్షేత్రస్థాయిలో ఉద్యానవనశాఖ అధికారులతో కలిసి పరిశీలించి రైతులతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ ఆయిల్ పామ్ తోటలకు ప్రభుత్వం నుండి ప్రోత్సహకాలను, రాయితీలను తెలిపి రానున్న రోజులల్లో ఆయిల్ పామ్ సాగులో తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం పొందవచ్చని, మామిడి తోటల్లో పూత, పిందె దశలో తీసుకోవాలసిన జాగ్రత్తలు, చీడపీడల నివారనకు రసాయన ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి, ఫల పరిశోధన శాస్త్రవేత్త హరికాంత్, ఉద్యానవన శాఖ అధికారులు కవిత, స్రవంతి, స్నేహిత, స్వర్ణలత, శ్యామ్, పాషా, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపయోగంగా ఉన్న పలు ప్రభుత్వ కార్యాలయాలను పరిశీలించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు

**రామన్నపేట, జనవరి 13 ప్రభాతవార్త:**

గత కొన్ని ఏండ్ల తరబడి నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను మంగళవారం స్థానిక తహసిల్దార్ లాల్ బహదూర్, ఎంపీడీవో రాములు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. ఎస్సీ బాలికల వసతి గృహం, బీసీ బాలుర వసతి గృహం, పాత ఎంపీడీవో కార్యాలయాలతోపాటు పలు కార్యాలయాలను పరిశీలించారు. పలు ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉంటూ లక్షలాది రూపాయలు అద్దె చెల్లిస్తున్నారని, నిరుపయోగంగా ఉన్న భవనాలను పట్టించుకోవడం లేదని గతంలో పత్రికల్లో వార్తలు ప్రచురితం అయిన గత ప్రభుత్వం నిరక్ష ్యం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం కోట్లాది రూపాయలు అద్దె భవనాలకు చెల్లించడం జరుగుతుందని సీఎం ప్రకట్టించడంతో అధికారులు స్పందించి నిరుపయోగంగా ఉన్న భవనాలకు తాత్కాలిక మరమత్తులు చేయడానికై పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గంగుల రాజిరెడ్డి, ఉపసర్పంచ్ మోటే రమేష్, గుత్త నర్సిరెడ్డి, గోదాసు పృథ్వీరాజ్, ఎండి రెహాన్, బట్టే సంతోష్, ఎండి అక్రమ్, ఎండి నాసర్, కొమ్ము శేఖర్, మోటే మహేష్, నకరేకంటి సుదర్శన్, గొరిగే శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధం, పరిశుభ్రతతోనే గ్రామ ఆరోగ్యం

**నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 13**



గ్రామంలోని ప్రతి ఇంట్లో పరిశుభ్రత తోనే ఆరోగ్యం బాగుంటుందని అన్నారు కొండపాక గూడెం సర్పంచ్ దాసరి మల్లేష్. మంగళవారం గ్రామస్తులకు చెత్త బుట్టల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఇంట్లో కూడా విరివిగా చెత్తబుట్టలను వాడి వీధులలో చెత్త వేయకుండా చూడాలని, దీని ద్వారా వ్యాధులను వ్యాపించే దోమల నివారణ సాధ్య మవుతుందని, అప్పుడే ఆరోగ్యవంతమైన గ్రామ నిర్మాణం పూర్తవుతుందని అన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి,వార్డు సభ్యులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ గోదా రంగనాథ స్వామి వారి కళ్యాణం

**నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 13**

ధనుర్మాసంలో భాగంగా 14/01/2026( భోగి ) బుధవారం గోదారంగనాథస్వామి వార్ల కళ్యాణం ఉదయం 10:30 నిమిషాలకు అంగరంగ వైభవంగా జరుగును కావున భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని,తదుపరి అన్న ప్రసాద వితరణ కలదని ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి రాజేశ్వరి దేవి కార్యనిర్వహణ అధికారి చిట్టెడి వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కొండపైన గల శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో మాస శివరాత్రి పురస్కరించుకొనీ 16/01/2026 శుక్రవారం ఉదయం 10:30 నిమిషాలకు శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి వారి మాసకళ్యాణం అంగరంగ వైభవంగా జరుపబడును కావున భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి కృపకు పాత్రులు కావాలని, తదుపరి అన్నప్రసాద వితరణ జరుపబడునని తెలిపారు. శివాలయంలో ప్రతి నెల ఆరుద్ర నక్షత్రం రోజున శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి వార్లకు మహాన్యాసక పూర్వక ఏకాదశ మహా రుద్రాభిషేకం,మాస శివరాత్రి రోజున శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామివార్ల మాస కళ్యాణం జరుపబడును.

## చెన్నారెడ్డి మృతి పట్ల సంతాపం తెలిపిన నాయకులు

**నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 13**

మండలంలోని చౌడంపల్లి గ్రామానికి చెందిన బొల్లు చెన్నారెడ్డి అకాల మరణం చెందారు. ఆయన మృతి పట్ల సంతాపం తెలుపుతూ మంగళవారం చెన్నారెడ్డి మృతదేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు నార్కెట్పల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులర్పించిన వారిలో మాజీ ఉపసర్పంచ్ దామెర ఉదయ్ కుమార్, మాజీ సర్పంచ్ దామెర మల్లేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు దేశి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,వార్డు సభ్యులు బొల్లు వెంకటరెడ్డి, మర్రి ప్రభాకర్ రెడ్డి,నర్రా సందీప్ రెడ్డి,చెరుకుపల్లి సైదులు, దూడల మల్లేష్, దామెర దశరథ,జీడిమడ్ల మనోజ్ రెడ్డి,కార్తీక్ చరణ్,వంశీ, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్వార్ మందిరం కు ఎస్ ఎస్ గ్రిల్స్

**నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 13**



నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల దాతలు హర్షం వ్యక్తం చేస్తూ మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు తమ వంతు సహాయ సహకారాలను అందిస్తున్నారు. పట్టణ కేంద్రానికి చెందిన అమరవాది రాములు యాదమ్మ దంపతులు ఆలయంలోని ఆల్వార్ స్వాముల ఉపాలయానికి ఎస్ ఎస్ గ్రిల్స్ డోర్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ దోసపాటి ప్రసాద్ కమిటీ సభ్యులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఆలయాన్ని అభివృద్ధి పరచడానికి చేస్తున్న కార్యక్రమాలకు దాతలు ఈ విధంగానే ముందుకు వచ్చి సహకరించాలని కోరారు. దాతలకు ఆలయ అర్చకులు వేద ఆశీస్సులు అందజేశారు.

# ఆలయ పునర్నిర్మాణానికి శ్రీకారం పాలకవర్గం సహకరించాలి

**నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 13**



నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం అత్యంత ప్రాచీన చరిత్ర గలది. ఆలయం ఎంతో ప్రాచీనం కావడంతో స్వామివారి దర్శనార్థం భక్తుల తాకిడి పెరుగుతూ ఉండడంతో వచ్చే భక్తులకు మరిన్ని సదుపాయాలు కల్పించాలని దృఢ సంకల్పంతో ఆలయ పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. మంగళవారం ఆలయ అర్చకులు శ్రీ భక్తాంజనేయ స్వామి సేవా సమితి సభ్యులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆలయ ప్రాంగణంలో నూతనంగా ఎన్నుకోబడిన నార్కెట్పల్లి గ్రామ పాలకవర్గ సర్పంచ్, సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ ఆలయ పునర్నిర్మాణానికి, అభివృద్ధికి పాలకమండలి సభ్యులు పూర్తి సహకారం అందించాలని కోరారు. దేవాలయ ధ్వజస్తంభ ప్రతిష్ట ప్రహరీ గోడ నిర్మాణం పనులు, పూర్తి నిర్మాణానికి కావలసిన వ్యయం మొత్తం గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త యాద వెంకన్న తానే స్వయంగా ఇస్తానని ముందుకు రావడంతో అనుమతులు వంటి అధికారిక పనులను పూర్తి చేయడంలో పాలకవర్గం సహకరించాలని కోరారు. శ్రీ ప్రసన్నఅంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి పంచాయతీ పాలకవర్గం సహకరించాలని ఆలయ అర్చకుడు గుండేపూడి జానకి రామ శర్మ, ఆలయ భక్త మండలి విజ్ఞప్తి చేసింది. నార్కెట్పల్లి కి చెందిన ప్రముఖ వ్యాపార, విద్యా వేత్త యాద వెంకన్న సునీత దంపతులు వారి కుటుంబ సభ్యులు దాత లుగా చేపట్టనున్న ఆలయ పునర్నిర్మాణ పనులపై సమీక్ష సందర్భంగా మంగళవారం ఆలయంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్, ఉపసర్పంచ్ సామ శిరీష ప్రవీణ్ రెడ్డి, అన్ని వార్డులసభ్యులను ఆహ్వానించారు. ఆలయ పునర్నిర్మాణ ఎందుకు చేపట్టవలసి వచ్చిందో, చేపడుతున్న పనులేమిటో పాలకవర్గానికి, పుర ప్రముఖులకు అర్చకులు, హనుమాన్ భక్త మండలి సభ్యులు వివరించారు. ఏంతో పురాతన మైన ఈ ఆలయం గతం నుంచీ భక్తులు, దాతల చేయూత తో దిన దిన అభివృద్ధి చెందుతున్న విషయాన్ని వివరించారు. అదే క్రమంలో ఇప్పుడు ఆలయ పునర్నిర్మాణ లో భాగంగా నూతన ధ్వజస్తంభం, సాలహారం, అర్చకుని గది వంటివి నిర్మాణానికి భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా ఎండోమెంట్ డిపార్ట్మెంట్ ఇంజనీరింగ్ అధికారిచే ప్లాన్ సిద్ధం చెయ్యబడిందని తెలిపారు. ఇంకా ఏమయినా సలహాలు, సూచనలు ఉంటే తెలియజేయాలని కోరారు. అంతకుముందు గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ పాలకవర్గం సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో సర్పంచ్ భరత్, వార్డు సభ్యులు, హనుమాన్ భక్త మండలి సభ్యులు పసునూరి శ్రీనివాస్, దయాకర్, పసునూరి రమేష్, దోసపాటి ప్రసాద్, దోసపాటి విష్ణు, కోటయ్య, బూరుగు జనార్దన్, సామ కొండల్ రెడ్డి, గోదల వెంకట్ రెడ్డి, బిళ్లకంటి శ్రీకాంత్, పసునూరి శ్రీనివాస్, అమరవాది రాములు,దాచేపల్లి రవీందర్,గ్రామస్తులు పాల్గొన్నారు.

## పి హెచ్ సి లో ప్రసవించిన వేద్యాధికారిని పరామర్శించిన కలెక్టర్

**నేరేడుచర్ల జనవరి 13 ప్రభాతవార్త**



తాను పనిచేస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సాధారణ కాన్పు అయిన ఆయుష్ వేద్యాధికారి ఆర్ శృతిని జిల్లా వైద్యాధికారి పెండెం వెంకటరమణతో కలిసి మంగళవారం రాత్రి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ పరామర్శించారు, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయుష్ వైద్యాధికారిగా పనిచేస్తున్న ఆర్ శృశృతిపని మొదటి కాన్పు నొప్పులతో ఉదయం 4:20 గంటలకు ఉమ్మనీరు అంతా కోల్పోయి నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రాగ వెంటనే స్పందించిన వైద్య సిబ్బంది డాక్టర్ పున్న నాగిని బృందం సిబ్బంది సకాలం లో స్పందించి అవసరమైన అన్నీ వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్స చేయగా మధ్యాహ్నం 1: 55 నిమిషాలకు పండంటి 2.8 కేజీల ఆడబిడ్డ ప్రసవించింది. పనిచేస్తున్న ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవం కావటం ఆదర్శమ్ కాగా విషయం తెలిసిన జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పరామర్శించి ప్రభుత్వం అందజేసే మాతా శిశు సంరక్షణ కిట్టును అందజేశారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సిబ్బంది ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసరించడం వలన ప్రభుత్వ ఆసుపత్రి ప్రజలకు నమ్మకం కలుగు తుందన్నారు, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పులు పెంచాలని అన్నారు, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రకటించిన ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్లో జాబితా గురించి స్థానిక విలేకరులను అడిగారు, ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ ఆర్ డీఓ శ్రీనివాసులు, వైద్యాధికారిని పున్న నాగిని, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్రీనివాస్, సూపర్వైజర్ జిఎం నరసయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందిపాల్గొన్నారు

## వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**చింతలపాలెం (ప్రభాతవార్త) జనవరి 13 :**




వాహనదారులు తప్పక రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఎస్ఐ సందీప్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో రోడ్డు భద్రత ప్రాణ రక్షణ అనే కార్యక్రమంపై ప్రభుత్వ పాఠశాల నందు ప్రజలను భాగస్వామ్యం చేస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత నియబంధనలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఇంటి నుండి బయలుదేరి మరల ఇంటికి సురక్షితంగా చేరుకోవాలని ప్రయాణ సమయంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని మండల పరిధిలో పది రోజులపాటు ఉద్యమంలా నిర్వహిస్తామని దీనిలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని ప్రమాద రహిత సమాజ నిర్మాణంలో తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని ఎస్సై కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కందుల రామకోటిరెడ్డి, ఎంపీడీవో రామచంద్ర రావు, ఎంపీఓ భూపాల్ రెడ్డి, నాయకులు మోర్తల వెంకట రెడ్డి, ఉస్తేలా నారాయణ రెడ్డి, ఇంద్రరెడ్డి, బాల చంద్రుడు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు..

## ఐతరాజు కవిత జ్ఞాపకార్థంగా అన్నదానం

**నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 13**



నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలో గల నిరుపేదలు, భిక్షాటకులు, బాటసారులకు ప్రతిరోజు ఉచిత భోజనం లో భాగంగా మనం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 476 రోజున పట్టణానికి చెందిన కీ,శే,ఐతరాజు కవిత జ్ఞాపకార్థంగా వారి భర్త ఐతరాజు రామకృష్ణ 100 మందికి నిరుపేదలకు, నిస్సహాయులకు ,బాటసారులకు, అన్నదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కవిత కుమారులు, కూతురు, కుటుంబ సభ్యులు, పాల్గొని, నిజమైన నిరుపేదల ఆకలి తీర్చటం గొప్ప సంతోషంనీ ఇచ్చిందని ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఇంతటి పెద్ద కార్యక్రమం నడుపుతున్న ఖైద నాగరాజు కీ ధన్యవాదములు తెలిపారు. తమకు అత్యంత ముఖ్యమైన రోజులని ఇక్కడ జరుపటం పుణ్యకార్యంగా భావిస్తాం అని అన్నారు.